

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 29-7-2025 పేజీలు: 27


## కూటమిలో స్టాండింగ్ కమిటీ ఎన్నికల వార్?



- పోటీకి రెడీ అంటున్న టిడిపి- జనసేన
- తగ్గేది లేదు అంటున్న ఇరు పార్టీ నాయకులు
- పార్టీ కేడర్ త్యాగాలు చెయ్యాలి.. తప్పదు అంటున్న జనసేన ఎమ్మెల్సీ నాగబాబు?
- మరోపక్క బలం లేకున్నా బరిలో వైసిపి
- కూటమి పార్టీలలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు వెనక్కి వస్తారని ఆశిస్తున్న వైసీపీ క్యాడర్
- వివాదాలకు నెలవుగా మారుతున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు టిడిపి, జనసేన మధ్య చిచ్చుపెట్టేలా ఉన్నాయి. ఈసారి జరిగే ఎన్నికలలో జనసేన పూర్తిస్థాయిలో ఎన్నికలకు సిద్ధమవుతుంది. అటు టిడిపి కూడా తగ్గేది లేదు అంటూ ముందుకు వెళుతుంది. పార్టీ పరంగా చూస్తే టిడిపి అభ్యర్థులు స్టాండింగ్ కమిటీకి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు కూడా సిద్ధమయ్యారు. ఈ విషయంలో టిడిపి జనసేనకు అనుకూలంగా వ్యవహరించాలని జనసేన పార్టీ నాయకులు చెబుతున్నారు. తాము పోటీ చేస్తామంటే లేదు తామే పోటీ చేస్తామని అటు టిడిపి ఇటు జనసేన నాయకులు మధ్య వాదోప వాదనలు జరుగుతున్నాయి. అయితే విశాఖ వచ్చిన జనసేన ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మాత్రం తన పార్టీ శ్రేణులకు కొంతమేర మనం త్యాగాలు చేయాల్సి తప్పదని సూచించారు. వచ్చే ఎన్నికల తర్వాత పూర్తిస్థాయిలో పార్టీ పరంగా తమకు రావలసిన వాటిని తాము సాధించుకోవచ్చు అని పార్టీ క్యాడర్‌కు తెలియజేశారు. అయినప్పటికీ పార్టీ కేడర్ నాగబాబు వ్యాఖ్యలకు తలొంచకుండా స్టాండింగ్ కమిటీ పోటీకి సిద్ధమవుతున్నట్లు ప్రకటించడంపై టిడిపి, జనసేన పార్టీల మధ్య ఒక ఉద్రిక్తమైన వాతావరణం నెలకొంది. నాగబాబు మాత్రం ఈ విషయంలో తన అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసేసారు. (తరువాయి 2వ పేజీలో)

### 10 లక్షల కోట్ల పెట్టుబడులతో
## రాష్ట్రానికి నూతన వెలుగులు
### మంత్రి కొల్లు రవీంద్ర




### రిజిస్ట్రేషన్ ప్రక్రియలోనే
## ఆస్తి పన్నుల పేరు మార్పు




## బాస్ ఆదేశాలతో బాదుడే.. బాదుడు?




- వాహనదారుల జేబులకు చిల్లు...
- ట్రాఫిక్ చలానాలతో బెంబేలెత్తుతున్న వాహనదారులు
- చలానాల పై తప్ప ఇతర సమస్యలపై దృష్టి పెట్టని పోలీసులు
- పోలీసుల తీరుపై వాహనదారుల ఆగ్రహం
- ఎక్కడికక్కడ వాహనాలు నిలిపేసి ఫోటోలు తీస్తూ భయపెట్టడం
- ఇదేంటనని నిలదీస్తే పోలీస్ విధులకు అడ్డు వస్తున్నారని బెదిరించడం
- ట్రాఫిక్ రూల్స్ ని అడ్డు పెట్టుకుని పోలీసులు ప్రవర్తిస్తున్న తీరుపై అభ్యంతరం
- వరుస రోడ్డు ప్రమాదంలో అనేకమంది మృత్యువాత పై పోలీసులు మౌనం

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఇంటి ఖర్చులతో పాటు ట్రాఫిక్ చలానా ల కోసం కూడా నెల నెల కొంత బడ్జెట్ ను కేటాయించుకునే పరిస్థితి ఎదురైంది నగర ప్రజలకు.గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ అంటూ వాహనదారుల పై ఇష్టానుసారంగా చలానా రాస్తూ వారి నడ్డి విరిస్తున్నారు.వెయ్యి నుంచి సుమారు మూడు వేల రూపాయిలు చలానా రూపంలో చెల్లించి రావడం పై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ వచ్చే కొత్త జీతం తోనే ఇంటిని నెట్టుకొస్తున్న సామాన్యులకు ఇప్పుడు చలానాల పేరిట పోలీసులు వసూలు చేస్తున్న దాని పై మండిపడుతున్నారు. ఏమన్నా అంటే మా డ్యూటీ మేం చేయొద్ద,మాకిచ్చిన టార్గెట్లను పూర్తి చేయొద్ద అని తిరిగి ప్రశ్నిస్తున్నారు. డ్యూటీ అంటే చలానా వసూళ్లు మాత్రమే కాదు. ట్రాఫిక్ సమస్యలు అయితే చాలానే ఉన్నాయి. వాటి పై దృష్టి పెట్టొచ్చు కదా అని పలువురు నిలదీస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో,నాలుగు రోడ్ల కూడలిలో పాదచారులకు రక్షణ లేదు. ఫుట్ పాత్ మీద నడిచి వెళ్లేందుకు వీలు లేదు. ఫుట్ పాత్ ల పై వరుసగా దుకాణాలు పెట్టి కబ్జా లకు పాల్పడిన,అలాగే ఫుట్ పాత్ ల పై వాహనాలను పార్కింగ్ చేసిన.రోడ్డు మీదుగా దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసిన అవేమీ మాత్రం ట్రాఫిక్ పోలీసులకు కనిపించవు.వారికి తెలిసిందల్లా మాత్రం ఒక్కటే.రోడ్డు కు అడ్డంగా నిలబడి వాహనాలు నిలియయడం, వాహనం పై వెళ్తున్న మహిళలను,పిల్లలను నడి రోడ్డు పై నిలబెట్టడం, అన్ని ఉన్నప్పటికీ ఏదో షాకు చూపెడుతో నంబర్ బోర్డు కు ఫోన్ తో ఫోటో తీసేయడం మాత్రం పోలీసులకు బాగా తెలుసని వాహనదారులు ఎద్దేవా చేస్తున్నారు.అందరిని రూల్స్ కోసం అడుగుతున్న పోలీసులే ఆ రూల్స్ పాటించడం లేదని, అలాంటప్పుడు రూల్స్ కోసం మాట్లాడే అర్హత వారికెక్కడదని అంటున్నారు.ఏదైన విశాఖ నగరంలో మాత్రం భారీ ఎత్తున ట్రాఫిక్ చాలనాలు వసూళ్లు చేస్తూ వాహనదారుల నడ్డి విరుస్తూన్నారన్నది నిజమని చెబుతున్నారు.చేతిలో సెల్ ఫోన్ ఉంటే చాలు ఇష్టానుసారంగా వాహనాల నెంబర్ బోర్డుల ఫోటోలు అప్ లోడు చేసి దారుణంగా దోపిడీ చేస్తున్నారనే విమర్శలు ఇప్పుడు వాహనదారులు నుండి ఎదురవుతున్నాయి.

ఎక్కడ చూసినా ట్రాఫిక్ పోలీసులు పని ఇదేనని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యల పై కంటే చలానా బాదుడు మీదే పోలీసులు దృష్టి పెట్టడం పై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

ట్రాఫిక్ పై శ్రద్ధ పెడితే కొంత వరికైనా ట్రాఫిక్ సమస్యలు తగ్గేవని వాహన చోదకులు అంటున్నారు. హెల్మెట్ ఉన్న ఆన్ లైన్ లో ఫొటోలు వస్తూ జరిమానాలు నమోదు అవుతున్నాయి. (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## కూటమిలో స్టాండింగ్ కమిటీ ఎన్నికల వార్?

ఈసారి పార్టీ క్యాడర్ కొంతమేరకు త్యాగాలకు సిద్ధిమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ రెండు పార్టీల మధ్య ఇలా వివాదం కొనసాగుతుండగా వైసిపి మాత్రం నేను కూడా పోటీలో ఉన్నాను అంటూ ముందుకు వచ్చింది.

పోటీలో పాల్గొన్నందుకు నామినేషన్లు వేసినట్లు కూడా తెలుస్తుంది. వాస్తవంగా వైసిపికి గెలిచే అంత బలం లేకపోయినప్పటికీ పోటీకి మాత్రం సిద్ధమైపోయింది. మేయర్ అవిశ్వాస తీర్మాన సమయంలో వైసీపీని వీడి కూటమి పార్టీల్లో చేరిన వైసిపి కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ పోటీ విషయంలో వైసిపికు అనుకూలంగా ఉంటారని భావిస్తున్నారు. ఇదివరకు కొందరు వైసీపీ కార్పొరేటర్లు టిడిపి అలాగే జనసేన పార్టీలో చేరడం జరిగింది.ఆ పార్టీలలో వారికి సరైన గుర్తింపు లభించకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. కూటమి పార్టీలలో చేరిన వైసిపి కార్పొరేటర్లను తిరిగి వెనక్కి రప్పించుకునేందుకు వైసిపి అధిష్టానం తన ప్రయత్నం చేస్తుంది. స్టాండింగ్ కమిటీ పోటీలో తమకు తగినంత బలం ఉంటుందని వైసిపి భావిస్తుంది. ఇదిలా ఉంటే మరో పక్క టిడిపి, జనసేన నాయకులు మాత్రం ఎవ్వరు వెనక్కి తగ్గడం లేదు. తాము పూర్తిగా ఉన్నామంటూ ఆ రెండు పార్టీల నాయకులు ఇప్పటికే సూచాయిగా ప్రకటించడం జరిగింది. ఈ రెండు పార్టీల మధ్య జరుగుతున్న రా చెప్పే ఇప్పటికే జనసేన ఎమ్మెల్సీ నాగబాబు స్పందించి తన అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది. టిడిపి కూడా దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. కలసి పనిచేస్తారా లేదా విడివిడిగా పోటీ చేస్తారా అనేది తేలాల్సి ఉంది.

### వచ్చే నెల 6న ఎన్నికలు..

జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికకు కమిషనర్ కేతన్‌గార్గ్ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నోటిఫికేషన్‌తోపాటు ఓటర్ల జాబితాను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతోపాటు జోనల్ కార్యాలయాల్లో అతికించారు. వచ్చే నెల ఆరున జరిగే ఎన్నిక కోసం సోమవారం నుంచి ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ప్రస్తుత స్టాండింగ్ కమిటీ పదవీ కాలం వచ్చే నెల ఆరో తేదీతో ముగియనున్నది. ఆలోగానే కొత్త కమిటీ ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. స్టాండింగ్ కమిటీలో పది మంది సభ్యులను 97 మంది కార్పొరేటర్లు బ్యాలెట్ విధానంలో ఎన్నుకుంటారు. సోమవారం నుంచి 29వ తేదీ వరకూ జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ (జనరల్) కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందుబాటులో ఉంచుతున్నట్టు కమిషనర్ తెలిపారు. పూర్తిచేసిన నామినేషన్ పత్రాలను 29వ తేదీ వరకూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ అదనపు కమిషనర్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. 30న నామినేషన్ పత్రాలను పరిశీలించి, అర్హులైనవారి జాబితాను ప్రదర్శిస్తామన్నారు. రెండో తేదీన నామినేషన్‌ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. అదేరోజు తుది జాబితాను నోటీసుబోర్డులో ప్రదర్శించి, ఆరో తేదీ ఉదయం పది నుంచి రెండు గంటల వరకు పోలింగ్, అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుందన్నారు.

# బాస్ ఆదేశాలతో బాదుడే.. బాదుడు?

(మొదటి పేజీ తరువాయి)

ఓవర్ స్పీడ్ వెళ్లారో లేదో తెలియదు గాని ఆన్ లైన్ పోలీస్ యాప్ లో మాత్రం ఫోటో లేకుండా జరిమానాలు వస్తున్నాయి. దీనితో వాహనదారులు ప్రభుత్వం తీరుపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటంలో పోలీసులు నిర్ణయాలు బాగునప్పటికీ అన్యాయంగా ఆన్ లైన్ తప్పుడు చలనాలు నమోదు చేస్తున్నారని సామాన్య ప్రజలు అంటున్నారు. రోజుకి రూ.300 వందలు కష్టపడి సంపాదించడమే భారంగా ఉంటే ఈ చలానాల తో నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస చలానాలతో మాత్రం వాహనదారుల జేబులు చిల్లు పడుతున్నాయి. ఈ చలానా బాదుడుతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ట్రాఫిక్ రూల్స్ ని అడ్డు పెట్టుకుని పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పై సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు తీరు మారాలని కోరుతున్నారు.

### మా టార్గెట్ మేము పూర్తి చేయాలి..అధికారులు ఆదేశాలు..!!

ట్రాఫిక్ పోలీసులకు అధికారులు టార్గెట్ విధిస్తున్నారు. దీంతో వారు టార్గెట్ సాధించేందుకు ఫొటోలు తీసి చలనాలు విధిస్తున్నారు. ఈ క్రమంలో అక్షర దోషాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో తప్పు చేయకున్నా కొందరికి చలానాలు చేతికందుతున్నాయి. కొన్ని వందల ఫొటోలు తీయాల్సి రావడంతో అప్పుడప్పుడు ఇలాంటి తప్పులు జరుగుతుండవచ్చునని అధికారులు అంటున్నారు.రోజుకి 100 ఫోటోలు తీయాలని ఖచ్చితమైన అధికారుల ఆదేశం పాటించక పోతే మెమో లు ఇస్తారనే బహిరంగంగా కానిస్టేబుల్స్ ఆరోపిస్తున్నారు.

### నిబంధనల ఉల్లంఘనులకు ఈ-చలానాలు..!!

ప్రస్తుతం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనులకు జరిమానా విధించడం మొత్తం నాన్-కాంటాక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంలో సాగుతునట్లు తెలుస్తోంది!! ఒకప్పుడు ట్రాఫిక్ పోలీసులు ప్రధాన రహదారులపై ఉండి వాహనదారుల నుండి ఉల్లంఘనులకు పాల్పడిన వాళ్ళను పట్టుకునే వారు. వారికి చలాన్ విధించి అప్పటికప్పుడే వారి నుంచి జరిమానా మొత్తాన్ని వసూలు చేసే వారు.ఇప్పుడు స్మార్ట్ యోగం లో వచ్చేసరికి ఈ పద్ధతి మార్చారు. కాంటాక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌గా పిలిచే ఈ విధానంలో వాహనచోదకులతో ఘర్షణలకు,అవినీతికి ఆస్కారం ఉంటోందని ట్రాఫిక్ అధికారులు భావించారు. దీంతో నాన్-కాంటాక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేశారు.ఈ విధానంలో రహదారులపై ఉంటే ట్రాఫిక్ పోలీసులు తమ వద్ద ఉన్న కెమెరాలో ఉల్లంఘనుల ఫొటోలు తీస్తారు. ఇవి పోలీసుస్టేషన్ నుంచి ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌కు చేరతాయి.

సిబ్బంది వాహనం నంబర్ ఆధారంగా ఆర్టీఏ రికార్డుల్లో ఉన్న చిరునామాకు ఈ-చలాన్ పంపుతారు.వాహనాల నెంబర్ ప్లేట్ల తో చెక్ చేస్తే ఒక్కొక్క వాహనాలనలకు 2000 నుండి 5000 వరకు చాలనలు దర్శనమిస్తున్నట్లు తెలుస్తోంది!

### డబ్బులు తీసుకుని వదిలేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది..

అవినీతికి ఎక్కువగా ఆస్కారం ఉండే ట్రాఫిక్ వింగ్ ను పూర్తిగా క్యాష్ లెస్ విధానంలోకి మార్చారు. చలానా చెల్లింపుల దగ్గరి నుంచి డ్రంకెన్ డ్రైవ్ కేసుల వరకు అన్నీ ఆన్ లైన్ లోనే అప్ లోడ్ చేస్తున్నారు. ఇలాంటి క్యాష్ లెస్ విధానంలో కూడా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు ఫైన్ వేయకుండా వాహనదారుల నుంచి డబ్బులు తీసుకుని వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ట్రాఫిక్ ఎన్ ఫోర్స్ మెంట్ లో స్పాట్ చలానాలు విధించడం కాకుండా వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారునికి ఆన్ లైన్ క్యాష్ లెస్ చలానా విధించాలి. కానీ అందుకు విరుద్ధంగా స్పాట్ చలానా పేరుతో వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. నిర్దేశించిన సమయాల్లో కాకుండా ప్రధాన కూడళ్లలో ఇష్టానుసారంగా వెహికల్ చెకింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

### వేలల్లో చలానాలు..

ఒక్కో వాహనానికి వేలల్లో చలానాలు వేస్తూ సామాన్యుని నడ్డి విరుస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు చలానాల పేరిట దోపిడీ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.ట్రాఫిక్ రద్దీ ని నియంత్రించడం మానేసి అదే పనిగా సెల్ పట్టుకుని వాహనాలకు ఫోటోలు తీసున్నారనే ఆరోపణలు ఉన్నాయి.చివరికి సీఐ స్థాయి అధికారి కూడా సెల్ ఫోన్ పట్టుకుని రోడ్డు పైకి వచ్చి ఫోటోలు తీయడం జరుగుతుంది. మరోపక్క ప్రమాదాలు జరుగుతుంటే వాటి కంటే చలనాలే ముఖ్యమనే ధోరణి ప్రదర్శిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి తోడు రోడ్డుకు అడ్డంగా ఎక్కడికక్కడ స్టాఫర్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరిగేందుకు కారణం అవుతున్నారని, అలాగే ఈ స్టాఫర్స్ వలన కొన్ని చోట్ల విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని అంటున్నారు.

## 28వ వార్డులో భూగర్భ డ్రైనేజీ పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, జూలై 28, మేజర్ న్యూస్:** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు . సోమవారం ఆయన జీవీఎంసీ 3వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామ్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ మరమ్మత్తులు, నిర్మాణ పనులకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాభివృద్దే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు జీవీఎంసీ అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. 28వ వార్డులో జీవీఎంసీ నిధులతో రామ్ నగర్ లోని నెహ్రూ నగర్ సచివాలయం, దుర్గా మల్లేశ్వరి గుడి తదితర ప్రాంతాలలో సుమారు రూ. 39.72 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, మ్యాన్ హోల్స్ మరమ్మత్తులు, నూతనంగా నిర్మించేందుకు శాసనసభ్యులతో కలిసి భూమి పూజ చేసామన్నారు.

# భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే..కబ్జాదారుల పై చర్యలు
- రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విశాఖపట్నం, జూలై 28, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టిసారించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ లతో కలసి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సుపరిపాలన ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. విశాఖ లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికంగా గత ప్రభుత్వంలో కబ్జా కాబడిన భూములకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ లో జరిగిన భూ కబ్జాలు పై రెవెన్యూ విభాగం ప్రత్యేక రిపోర్ట్ తయారు చేస్తుందన్నారు. విశాఖలో ఎంతోకాలంగా ఉన్న పంచ గ్రామాల సమస్యకు సంబంధించి త్వరలో పరిష్కారం రాబోతోందని వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో అవకాశాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా విశాఖపట్నం ఐటీ హబ్ గా తయారు కాబోతోందని పేర్కొన్నారు. సాత్వ వంటి సంస్థలు విశాఖ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని వెల్లడించారు.రానున్న రోజులలో విశాఖ అత్యున్నత స్థానంలో ఉండబోతుందని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. ప్రేవేటు భూములు 22ఏ లో పెట్టకూడదని సీఎం చంద్రబాబు ఇప్పటికే చెప్పారని గుర్తు చేశారు. భూ సమస్యకు కోసం ప్రత్యేక పాలసి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆలోచన చేస్తున్నామన్నారు.



త్వరలో విశాఖ లో మెట్రో పనులు ప్రారంభం కానున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్య లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం పై ఉన్న నమ్మకం తో పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూస్తున్నారని అన్నారు. గడచిన సంవత్సర కాలంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు.




## క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే అర్జీలను పరిష్కరించాలి

### కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 28, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 297 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అధికారి ఈ.సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గెడ్డ వాగులో అక్రమ నిర్మాణం !

### చోద్యం చూస్తున్న రెవెన్యూ మరియు పట్టణ ప్రణాళిక విభాగం





పరవాడ, జూలై 28, మేజర్ న్యూస్ :

గెడ్డ వాగులో అక్రమ నిర్మాణం చేపట్టి నిర్మాణం కొనసాగిస్తున్న తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు .పట్టణ ప్రణాళిక విభాగం మరియు రెవెన్యూ అధికారులు ,సిబ్బంది. జీవీఎంసీ పరిధిలో గల లంకెలపాలెం సర్వే నెంబర్ 139 లో గెడ్డ వాగు లో అక్రమ నిర్మాణం చేపడుతూ ఉంటే ఈ నిర్మాణంపై ఫిర్యాదులు వెళ్లిన తమకు పట్టనట్లు ప్రణాళిక విభాగం అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు కోటి రూపాయల విలువైన గెడ్డ వాగు ఆక్రమణకు గురైన సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గెడ్డ వాగులో ఆక్రమణలు చేయరాదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా గెడ్డ వాగులు ఆక్రమణకు గురవుతున్నాయి. లంకెల పాలెంలో ఇప్పటికే సర్వే నెంబర్ 139 లో చాలా ప్రాంతం గెడ్డ వాగు ఆక్రమణ గురైంది. వీటిపై గతంలో రెవెన్యూ అధికారులు గెడ్డ వాగులో నిర్మాణాలు చేసిన ఆక్రమణదారులకు నోటీసులు కూడా ఇచ్చారు. అయినప్పటికీ గెడ్డ వాగులో ఆక్రమణలు తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరింత ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. గెడ్డ వాగు పూర్తి నిర్మాణాలు చేస్తూ ఉంటే అక్కడ సమీపంలోనే ఉన్న వార్డు సచివాలయ సిబ్బంది ,ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోవడం లేదు సరి కదా రెవెన్యూ శాఖ నుండి వీఆర్వో సర్వేయర్ వీఆర్ఏలు కూడా తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో వీరి తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా చేసిన వారు కూడా పట్టించుకోలేదని విషయం స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారు. భవిష్యత్తులో గెడ్డవాగులు కనుమరుగై వర్షం నీరు పోయే పరిస్థితి కూడా లేకుండా పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గెడ్డ వాగులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులను కోరుతున్నారు.

## వరసత్తి వినాయక స్వామి ఉత్సవపంచలోహ విగ్రహాలు ప్రతిష్ట



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 28,మేజర్‌న్యూస్:** గౌరీ పంచాయతీ దేవాలయంలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ద వినాయక స్వామి వారి పంచలోహ ఉత్సవమూర్తుల ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆధ్వర్యంలో సోమవారం ఆలయ మండపంలో సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో విగ్రహ దాతల కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు) జయలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా కల్యాణంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ, వేద పండితులు పరివేక్షణలో జరిగాయి.ఈ కార్యక్రమంలో. ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఉపాధ్యక్షులు ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, సహాయ కార్యదర్శి మల్ల సూర్యప్రకాశరావు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రైతులకు న్యాయం చేయాలని దండోరా వంటావార్పు



**నర్సీపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి కోడూరు రైతు భూముల్లో నల్ల క్వారీని ఆపమని ఆరు రోజులుగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన దీక్ష కొనసాగుతూనే ఉంది. నిరసనగా కార్యక్రమంలో భాగంగా వంటావార్పు చేశారు దండోరా మోగించారు. దళిత భూములకు ఆనుకొని ఉన్న 332 సర్వే నెంబర్ క్వారీని వెంటనే నిలుపుదల చేయాలని ఆరు రోజుల నుండి నిరాహార దీక్ష, నిరసన వంటావార్పు మోకాలువైన ఇలా పలు రీతిలో దళితులు నిరసన తెలియజేసినప్పటికీ దళిత రైతుల్ని పట్టించుకోలేదని డప్పులుతో నిరసన తెలియజేశారు. ఈ నిరసనకి సిపిఎం పార్టీ జిల్లా సెక్రెటరీ జి కోటేశ్వరరావు హాజరై డప్పు మోగించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ దళిత రైతులు క్వారీని వెంటనే రద్దు చేయాలని ఇన్ని రోజుల నుంచి బడుగు బలహీన వర్గాలైన దళితులు నిరసన దీక్ష చేపడుతున్నప్పటికీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆక్రోసించారు. సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నియోజకవర్గం లో దళిత రైతులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా దళితులను ఆదుకొని న్యాయం చేయకపోతే సిపిఎం పార్టీగా పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. దళిత రైతుల భూములకు, ప్రాణాలకు, పంటలకు రక్షణగా ఉండాలని కోరారు.. ఈ సందర్భంగా బహుజన నాయకులు బొట్టా నాగరాజు మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ, కెవిపిఎస్ నాయకులు చిరంజీవి, బహుజన్ నాయకులు మట్ల చంటిబాబు,బాధిత రైతులు అప్పారావు, పెంటయ్య, గణేశు,సత్తిబాబు, సతీషు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వ సహాయ నిధి చెక్‌ను

# అందజేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 28, మేజర్‌న్యూస్:** రావికమతం మండలం గుమ్మలపాడు గ్రామానికి చెందిన మామిడి అర్జున విశాఖపట్నం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తూ సెప్టెంబర్ 12 2023 న మరణించారు. వారి కుటుంబం జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్ హెచ్ ఆర్ సి ) నికి ఆర్థిక సహాయ కోసం అర్జీ సమర్పించిన సందర్బంగా ఎన్ హెచ్ ఆర్ సి వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిరాదరణకు గురైన లబ్దిదారులు భార్య మామిడి రమణమ్మ, కుమార్తె మామిడి మౌనిక దేవి లకు రాష్ట్ర ప్రభుత్వ ఆకస్మిక సహాయ నిధి క్రింద 5 లక్షల చెక్కును సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, కలెక్టరేట్ మేజిస్ట్రియల్ విభాగ పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి

### రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయనగరం, జులై 28, మేజర్ న్యూస్:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఇందుకు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. డెంకాడ మండలం పెద తాడివాడ వద్ద రూ.2.8కోట్లతో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే పెద్ద ఎత్తున మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఐదు ఏళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచడమే కాకుండా, విద్యుత్ రంగ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే సుమారు 78,000 విద్యుత్ కనక్షన్లను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ ఏడాదిలోనే జిల్లాలో ఇప్పటికే 6 సబ్ స్టేషన్లను ప్రారంభించామని, మరో 3 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గానికి కనీసం పదివేలకు తక్కువ కాకుండా కనెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికోసం బ్యాంకర్లు, వ్యాపారులు, లబ్దిదారులతో సంయుక్త సమావేశాలను నిర్వహించి, అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ, నియోజకవర్గానికి కొత్తగా 5, తీరప్రాంతానికొక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరామని చెప్పారు. పెదతాడివాడ వద్ద సబ్ స్టేషన్‌ను మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ సిఎండి పృధ్వీతేజ్ మాట్లాడుతూ, దాసన్నపేట, డెంకాడ సబ్‌స్టేషన్లపై వత్తిడి తగ్గించి, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని చెప్పారు. లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడమే కాకుండా, అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు, భవిష్యత్ అవసరాలను తీర్చడానికి ఇది దోహదం చేస్తుందని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్లకు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, ఏపిఈపిడిసిఎల్ ఎస్‌ఈ ఎం.లక్ష్మణరావు, ఆర్డీవో డి.కీర్తి, ఎంపిపి బి.వాసుదేవరావు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చందలూరు పొలిమేరల్లో గుర్తుతెలియని శవం



**లక్కవరపుకోట, జూలై 28, మేజర్ న్యూస్:** మండలంలోని చందు లూరు గ్రామం పొలిమేర గ్రామం లోకి వెళ్లే ప్రధాన రహదారిదేవి గుడికి దగ్గర లో దారి ప్రక్కన సోమ వారం గుర్తు తెలియని శవం గ్రామస్తులకు కనిపించడం తో ఈ సమాచారం చందులూరు ఎంపీటీసీ గ్రామ సర్పంచ్ కుమారుడు అయినా యడ్ల కిషోర్ పోలీసులకు తెలియజేయడం తో ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బందితో ముందుగా వచ్చి బాడీని ఐడెంటిఫై చేసే ప్రయత్నం చేశారు అనంతరం సి ఐ అప్పలనాయుడు అక్కడికి చేరుకొని సాక్ష్య దారాలు సేకరణ ఫై ద్రుష్టి సారించారు మృతుడి ఒంటిపై గాయాలు ఉండడంతో ఇది హత్యగా పోలీసులు భావిస్తున్నారు అనుమానస్పద మృతి గా కేసు నమోదు చేసి బాడీ ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు చుట్టూ ప్రక్కల గ్రామం వారు ఎవరైనా మిస్ అయి ఉంటే ఎల్ కోట పోలీసులను సంప్రదించండి అని మృతుడు పూర్తి నలుపు రంగు నీలం టి షర్ట్ లుంగీ తో వున్నాడని వయసు 50 ఏళ్ళు లోపు ఉంటుంది అని సి ఐ అప్పలనాయుడు తెలిపారు




## విద్యార్థులు ర్యాగింగ్‌కి పాల్పడితే భవిష్యత్తు నాశనం

### రిజిస్ట్రార్ డాక్టర్ పెదిరెడ్ల పల్లవి



**నెల్లిమర్ల, జూలై 28, మేజర్ న్యూస్:** నూతన విద్యా సంవత్సరంలో అడిగిడుతున్న తరుణంలో సీనియర్లు నూతన విద్యార్థులకు స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలని రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి పిలుపునిచ్చారు. ఒకవేళ ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే వారి కెరీర్ ముగుస్తుందని హెచ్చరించారు. సోమవారం సాయంత్రం సెంచూరి యన్ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల సంభవించే అనర్థాల గురించి వివరించారు. ర్యాగింగ్ దాని వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థులు తెలియకుండానే దాని వల్ల చాలా ఇబ్బందికరమైనా పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మీ దృష్టిలో ర్యాగింగ్ చాలా చిన్నది అనిపించవచ్చు లేదా కేవలం ఇంటరాక్ట్ కావడం ర్యాగింగ్ ఎలా అవుతుంది అనుకోవచ్చు. కాగా, ర్యాగింగ్ చట్టంలో మీరు చేసిన దానిని బట్టి కనీసం ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష వుంటుందన్నారు. అంతే కాకుండా ర్యాగింగ్ నేరంలో శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తరువాత మీరు ఎక్కడా చదువు కోవడానికి వీలు లేని పరిస్థితులు ఏర్పడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ అండ్ డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం కూడా ర్యాగింగ్ చట్టాలను కఠినతరం చేసిందన్నారు. విద్యార్థులు చట్టాలను దృష్టిలో పెట్టుకొని మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 165 వినతులు

### అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం, జూలై 28, మేజర్ న్యూస్:** కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదికకు 165 అందాయి. వివిధ సమస్యలపై తమ అవేదన వినతల రూపంలో తెలియజేశారు. అర్జీదారుల వినతులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ సేతు మాధవన్ అధికారులకు తెలిపారు. పిజిఅర్ఎస్ లో జిల్లా. ఇంచార్జ్ కలెక్టర్ కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్ మురళీ, వెంకటేశ్వర రావు, ప్రమీలా గాంధీ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూకు సంబంధించిన వినతలు అధికంగా వచ్చాయని, వాటిపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు.

## తెర్లాం సుందరాడ ఎరువుల దుకాణాల్లో 18.8 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్



**తెర్లాం, జూలై 28, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తెర్లాం సుందరాడ తదితర గ్రామాల్లో ఏర్పాటు అయిన ఎ రువులు దుకాణాల్లో స్టాక్ నిల్వలుపై జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెర్లాం ఎరువుల దుకాణాల్లో రికార్డులు పరిశీలించి ఎరువులు కొనుగోలు అమ్మకాలు సంబంధించి లావాదేవీలు సరిగ్గా లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సందర్భంగా తెర్లాం జైశ్రీరామ్ ట్రేడర్స్ యూరియా ఎరువులు దుకాణంలో 10.3 ఎరువులు అదేవిధంగా సుందరాడ సూర్య చంద్ర ట్రేడర్స్ లో 8.5 టన్నులు ఎరువులు అమ్మకాల్లో తేడాలు ఉండడం వల్ల మొత్తం 18.8 మెట్రిక్ టన్నుల యూరియాను సీజ్ చేసినట్టు జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులను సక్రమంగా అందజేయడం లేదని రైతులకు సరైన అమ్మకాలు జరపడం లేదని తద్వారా రికార్డులు సక్రమంగా లేవని ఆయన అసహనాన్ని వెల్లబుచ్చారు. ఇకమీదట ఇలాంటి లావాదేవిలు రైతులకు ఎరువులు ఇవ్వడంలో గాని ఎలాంటి నిర్లక్ష్యం వహించినట్టు తన దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఎరువులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి: ఎమ్మెల్యే బేబీనాయన



**రామభద్రపురం, జూలై 28, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాతే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. మండల పరిధిలోని ఇట్లా మామిడిపల్లి గ్రామంలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత = వైసీపీ ప్రభుత్వం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అటువంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడమే ఈ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ల పోస్టులు ఇచ్చిన ఘనత కూటమికే దక క్కుతుందన్నారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో 2 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతీ వ ఎహిళ ఖాతాలో డబ్బులు జమచేశారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. పేదరికం నిర్మూలించాలన్న ఉద్దేశ్యంతో పీ4 కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత పరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంటా సాయికుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు విజయభాస్కరరావు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు.




# ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు

## పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, జూలై 28, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,ఆక్రమణలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా శాఖా పరమైన చర్యలు తీసుకోవడం తప్పదని మునిసిపల్ కమిషనర్ నడిపేన రామారావు హెచ్చరించారు.ప్రజల నుంచి వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు సోమవారం పురపాలక సంఘంలో పలు ఆక్రమణలను,అక్రమ కట్టడాలను జంటపట్టణాలాలో తిరుగుతూ ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. పురపాలక సంఘం పరిధి 3వ వార్డు శివాజీ నగర్ కాలనీలో నిర్మాణమవుతున్న సిమెంట్ రోడ్డుపై పలు ఫిర్యాదులు రావడంతో నిర్మాణ పనులను తనిఖీ చేసారు.అలాగే పాత జాతీయ రహదారికి ఆనుకొని అనుమతులు లేని భవన నిర్మాణాన్ని తనిఖీ చేశారు.మొగిలిపాడు పంట కాలువ స్థలంలో ఇండ్ల నిర్మాణం చేపడుతున్న యజమానిని పిలిపించి సదరు స్థలము యొక్క డాక్యుమెంట్లు ఇతర అనుమతి పత్రాలు తీసుకురమ్మని ఆదేశించారు. 27వ వార్డు రామ లక్ష్మణ కాలనీ ఉల్లాసపేట వీధి చివర గల భద్రమ్మ కోనేరు కు ఆనుకొని రానాబందలో అక్రమ నిర్మాణం అవుతున్న ఇంటి యొక్క ఆక్రమణ స్థలంలో ఉన్న కట్టడాలను తొలగించారు.వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందితో సమావేశమై పరిస్థితిని సమీక్షించి సిబ్బందికి తగు సూచనలు మరియు ఆదేశాలను ఇవ్వడం జరిగిందని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.

# ప్రజా శ్రేయస్సు కొరకే "కూటమి అడుగులు"

## - శాసనసభ్యులు గొండు. శంకర్




**శ్రీకాకుళం, జూలై 28, మేజర్‌న్యూస్:** ప్రజా శ్రేయస్సు కొరకే "కూటమిప్రభుత్వం అడుగులు వేస్తుందని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగులో భాగముగా నియోజకవర్గ రూరల్ మండలం బైరి, కరజాడ గ్రామాలలో సోమవారం పర్యటించించారు. ఇంటింటికి వెళ్లి, కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిని వివరించి, పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కొరకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరితపిస్తారని, అందుకు అనుగుణంగానే సుపరిపాలన చేస్తున్నారన్నారు. కూటమి అంటేనే పేద ప్రజల ప్రభుత్వమని, ప్రజలకు ఏం కావాలో అదే సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారన్నారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించి ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకొని, గ్రామ సమస్యలను విని, సంబంధిత అధికారులకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష బృందం, గ్రామ టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోండి

## కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి నేర్చుకోండి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోవిందరాజులు



**కోటబొమ్మాళి, జూలై 28, మేజర్‌న్యూస్:** గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కళింగకోమట సంఘం రాష్ట్ర అద్యక్షుడు బోయిన గోవిందరాజులు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ విశాఖపట్నంలోని విలువైన భూములను కూటిమి ప్రభుత్వం తన అనుచర రియల్ఎస్టేట్‌కు దారాదత్వం చేస్తున్నారని ఆరోపణలు చేయటం హాస్యాస్పదమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, అనేక రంగాలు అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసన్నారు. గత ప్రభుత్వం విలువైన భూములను దోచుకుందని పలితంగా కంపెనీలు విశాఖ రాకుండా వెనుతిరిగాయన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమర్ధవంతమైన నాయకులు కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు, రాష్ట్ర వ్యవసాయాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు కట్టబెట్టడం సంతోషకరమన్నారు. వ్యవసాయ మంత్రిగా అచ్చం నాయుడు తోతాపూరి మామిడి, పొగాకు వంటి వాటికి గిట్టుబాటు ధర తీసుకొచ్చారని అన్నారు. అలాగే వివాద రహితుడ్కెన, నిజాయితీపరుడైన అశోక్‌గజపతిని గోవా గవర్నర్‌గా నియమించటం సుభదాయకమన్నారు. అలాగే పోలవరం, అమరావతి, మూలపేటపోర్టు, విశాఖరైల్వే జోన్, ఆఫ్సోర్స్ రిజర్వయర్, విశాఖస్టీల్‌ప్లాంట్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంతో పరుగులుపెడుతున్నాయని ఆయన అన్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో పట్టణ ప్రాంతాల్లోగాని, గ్రామీణ ప్రాంతాల్లోగానీ రహదారుల సౌకర్యాలకు నోచుకోలేదన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో బిటీ రోడ్లు, సీసీరోడ్లు అన్ని ప్రాంతాలకు నిర్మించి అభివృద్ది చేశారన్నారు. చంద్రబాబునాయులు, పవన్‌కళ్యాన్, లోకేష్ బాబులు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని, వారిపైన కూడా వైసీపీ విమర్శలు మానుకోవాలని ఆయన అన్నారు.

# టెక్కలి డిఎస్పీను కలిసిన బిజెపి నాయకులు



**టెక్కలి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఇటీవల టెక్కలి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.లక్ష్మణరావు ను సోమవారం మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి దుస్సాలువతో సత్కరించి పుష్పాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ టెక్కలి సబ్ డివిజన్ పరిధిలోని ప్రజా ఫిర్యాదులు పరిష్కారం, మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, శాంతిని భద్రత పరిరక్షణ, గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరి నరేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ శంకర్‌ను పరామర్శించిన

# ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట, జూలై 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ అన్నయ్య బూరల్లి ప్రసాద్ నిన్న స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్,జడ్పిటిసి చింతు రామారావు , మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వర రావు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బాది ఈశ్వరరావు , సర్పంచ్ కనపల శేఖర్ రావు, అల్లు అసిరినాయుడు, ఎంపిటిసి నాగవంశపు డేవిడ్, మాజీ ఎంపీటీసీ మార్పు విజయ్ కుమార్, మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్,వార్డు సభ్యులు అందవరపు పాపారావు , పంగ చిన్ని కృష్ణ , కనపల అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు పరిష్కారం వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 28, మేజర్‌న్యూస్:** అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యాశాఖ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, వ్యవసాయం, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల సమస్యల పై 98 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే "సుపరిపాలనలో తొలి అడుగు"



**సారవకోట, జూలై 28, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం వడ్డీనవలస, మాకివలస,వెంకటాపురం, చీడిపూడి తదితర గ్రామాల్లో జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ 6 ఇంచార్జి & మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు.ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిక్కు జనార్దన్, కింజరాపు రాము, బలగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో ట్రాఫిక్ గందరగోళం..

- విచ్చలవిడిగా ఫుట్ పాత్ ఆక్రమణలు
- భారీగా రహదారులపై ట్రాఫిక్ రద్దీ
- ట్రాఫిక్ జామ్ తో వాహనదారుల అవస్థలు
- డి మార్ట్ వద్ద ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు
- మధురవాడ పోలీసుల విచిత్రమైన ట్రాఫిక్ రూల్స్
- ట్రాఫిక్ సమస్య పై సీపీ దృష్టి సారించాలని ప్రజలు వినతి

పిఎం పాలెం, జులై 28, మేజర్‌న్యూస్: మధురవాడలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో వాహనదారులతో పాటు పాద చారులు కూడా పలు అవస్థలు పడుతున్నారు. క్రికెట్ స్టేడియం, కార్ షెడ్, డీ మార్ట్ ప్రాంతాలలో ఎక్కువగా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తుంది. కార్ షెడ్ సిగ్నల్ పాయింట్ నుంచి ఒక్కసారి కిలోమీటర్ల పొడవునా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీనికి తోడు ఫుట్ పాత్, రోడ్ల ఆక్రమణ కారణంగా కూడా ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది. అంతేకాకుండా పలువురు వాహనదారులు ఇష్టానుసారం రోడ్లపైన వాహనాలను పార్కింగ్ చేయడం కూడా ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతుంది. మధురవాడ లో ఎప్పుడు ట్రాఫిక్ గండం ఏర్పడుతూనే ఉంది.డి మార్ట్ షాపింగ్ వద్ద అయితే పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇక్కడ ట్రాఫిక్ అవస్థలు అన్ని ఇన్ని కావు. చాలామంది డిమార్ట్ కి వచ్చే వాహనదారులు తమ వాహనాలను రోడ్డు మీదగా పార్కింగ్ చేయడంతోనే సమస్యలు వస్తున్నాయి. అసలే ట్రాఫిక్ జామ్ తో పలువురు అవస్థలు పడుతుంటే మధ్యలో ఆటో లు కూడా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. సరైన ట్రాఫిక్ ప్రణాళిక లేకపోవడంతోనే ఈ ఇబ్బందులు వస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. కార్ షెడ్, స్టేడియం ప్రాంతాల్లో మాత్రం ప్రతిరోజు కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూనే ఉంది.విచ్చలవిడిగా ఫుట్ పాత్ ఆక్రమణలతో ఈ సమస్య మరింత జటిలమైంది. ఈ ప్రాంతంలో పార్కింగ్ లేని ఎన్నో కమర్షియల్ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇటువంటి నిర్మాణాలకు సంబంధించిన వ్యక్తులు కూడా తమ వాహనాలను రోడ్లను ఆక్రమించి అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన జరుగుతూనే ఉంది.ఇంజనీరింగ్ వ్యవస్థ, మేధావులు ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరి చేసినప్పటికీ ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.సర్వీస్ రోడ్ల పై మాత్రం ఆక్రమణలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రోడ్లపై ఉన్న ఫుట్ పాత్ లను పూర్తిగా కబ్జా చేసి అక్కడ కొందరు వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా రోడ్లను కూడా ఆక్రమించి తమ వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఇక జాతీయ రహదారిపై ఆటోల ప్రయాణంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మితిమీరిన వేగంతో వాహనదారులు వెళ్తూ ఉండటం కూడా ప్రమాదాలకు కారణం అవుతుంది.ఇక్కడ ఎక్కువగా




ద్విచక్ర వాహనాలే ప్రమాదాలకు గురి కావడం లేదా రోడ్డు దాటుతున్న పాదచారులు ప్రమాదాలకు గురవడం జరుగుతుంది. ఈ ప్రమాదాలలో ఎక్కువగా యువకులే మృతి చెందుతూ ఉండటం గమనార్హం. కొందరు మద్యం మత్తులో వాహనాలను వేగంగా పోనిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఈ ప్రమాదాలలో మృతి చెందుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. స్టేడియం దగ్గరికి వచ్చేసరికి ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు ప్రధాన రహదారి మీదుగా వెళ్లే వాహనదారులు మాత్రం 100 కిలోమీటర్ల వేగం తక్కువ కాకుండా చాలా స్పీడ్ గా వెళ్తూ ఉండటం ప్రమాదాలకు కారణం అవుతుంది. కార్ షెడ్ వద్ద సిగ్నల్ వ్యవస్థ పనిచేసినప్పుడు వాహనాలు కిలోమీటర పొడవునా వేచి ఉండాల్సి వస్తుంది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. . సిగ్నల్స్ వద్ద ఎప్పుడు పరిమిత వేగంతో వెళ్లే వాహనాలు సిగ్నల్స్ పనిచేయని సమయంలో మాత్రం చాలా స్పీడ్ గా ఎదుటి ఉన్న వాహనాలు పట్టించుకోకుండా వాటిని ఓవర్టేక్ చేసుకుంటూ వెళ్ళిపోతుంటాయి. ఈ కారణంగా కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు ట్రాఫిక్ పోలీసులు చాలావరకు ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఎండలో నిలబడి నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తూ ఉంటారు. అయినా సరే ట్రాఫిక్ సమస్య మొదటికి వస్తూనే ఉంటుంది. వాహనదారుల అవగాహన లేని తోపాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం దీనికి తోడు కొందరు వ్యాపారులు ఫుట్ పాత్, రోడ్లను ఆక్రమించడంతో సమస్యలు మొదలవుతున్నాయి. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించినప్పటికీ కొందరు వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరించడం పలు సమస్యలకు కారణం అవుతుంది. ఇక్కడ ఫ్లై ఓవర్లు వస్తే నే తప్ప ట్రాఫిక్ సమస్య తీరేటట్టు కనిపించడం లేదు.

## వేములవలస రెవెన్యూ పరిధిలో
# ప్రభుత్వ భూమి ఆక్రమణ

సర్వే నెంబర్ 127/2లో

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు





ఆనందపురం, జులై 28, మేజర్‌న్యూస్:ఆనందపురం మండలం వేములవలస రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. సర్వే నెంబర్ 127/2లో జాతీయ రహదారి ఆనుకొని కొందరు వ్యక్తులు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదివరకు నిర్వహించిన రీ-సర్వేలో ఏర్పాటు చేసిన సరిహద్దు రాళ్లను తొలగించి నూతనంగా రోడ్డు నిర్మిస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్లు 127 మరియు 128 మధ్య భాగంలో బోనీ నుండి విశాఖ జీవీఎంసీ కి వెళ్లే వాటర్ లైన్ ఉండటంతో దాని ఇరువైపులా 20 అడుగుల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని రెవెన్యూ నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. విషయం తెలిసిన కొందరు స్థానికులు నిర్మాణాలపై ప్రశ్నించగా, పైప్‌లైన్ తవ్వన గోతులను మట్టి వేసి కప్పి మరోవైపు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ చేపడుతున్న ఈ ఆక్రమణలపై అధికారుల దృష్టి చేరాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు పరిశీలించి ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవలి.

# బాబు సూరటి– మోసం గ్యారంటీ

ఆరిలోవ, జులై 28, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా అధ్యక్షులు కె. కె రాజు సూచనల మేరకు జీవీఎంసీ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఆరిలోవ ఏ ఎస్ ఆర్ నగరలో బాబు సూరిటీ– మోసం గ్యారంటీ కార్య క్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు. అనంతరం గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంచి, కూటమి ప్రభుత్వం చేసిన మోసం, ప్రజలకు ఇచ్చిన హామీలను,మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారు. సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు ఏ విధంగా మోసం చేశారని ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో బాబు సూరటి– మోసం గ్యారంటీ కార్యక్రమానికి 13వ వార్డు ఇన్చార్జి శ్రీనివాస్ , విశాఖ తూర్పు మహిళా అధ్యక్షురాలు కె. శిరీష,సత్యాల సాగరిక, వానపల్లి ఈశ్వరరావు,బేతా దుర్గారావు,ప్రసంగి వాసు, కాకర గోవిందు, పాండ్రంగి శ్రీను, సురేష్, పాండ్రంకి బంగార్రాజు,బెవర జగదీష్, వంకర బాబురావు, మారిక భాస్కరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడువు లోగా బృహత్ ప్రణాళిక రహదారులు పూర్తి చేయాలి

- ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులు పరిష్కరించేందుకు చొరవ చూపాలి

- వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్

బృహత్ ప్రణాళిక ప్రకారం భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం వీఎంఆర్‌డీఏ కార్యాలయం సమావేశమందిరంలో రహదారుల నిర్మాణ పనులపై సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు మాస్టర్ ప్లాన్ అనుగుణంగా ఇప్పటి కొన్ని పనులు చేపట్టగా మిగిలిన రహదార్ల పనులను త్వరలోనే ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణ నాణ్యత లో ఎలాంటి రాజీ వద్దని ఆదేశించారు. అనంతరం సమావేశమందిరంలో జరిగిన ప్రజా దర్బార్ కి పలువురు బాధితులు మాస్టర్ ప్లాన్ పై పలు వినతులు సమర్పించారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ స్వయంగా బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు



తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులను, వినతులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలకిలే అవుట్లను నిర్మించాలని, సబ్బవరం కోడూరులను అనుసంధానించే బృహత్ ప్రణాళిక రహదార్లను నిర్మించాలని పలువురు తమ వినతులు సమర్పించారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ వివరాలను వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ప్రజా దర్బార్ కి మొత్తం 10 వినతులు రాగా వాటిలో ప్లానింగ్–6, పరిపాలన–2, ఇంజనీరింగ్–2 విభాగాలకు సంబంధించిన వినతులు వచ్చాయి. జాయింట్ కమిషనర్ కె రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, సి పి ఓ శిల్ప, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల కోట్ల పెట్టుబడులతో

# రాష్ట్రానికి నూతన వెలుగులు: మంత్రి కొల్లు రవీంద్ర

**పలాస, జూలై 28, మేజర్ న్యూస్:** 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులతో రాష్ట్రానికి నూతన వెలుగులు సంతరించుకుంటాయని రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గతంలో వెనుకకు వెళ్లిపోయిన విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో 10 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.పలాస టిడిపి కార్యాలయంలో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో విదేశీ పెట్టుబడి సంస్థలు గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విధ్వంసర పాలన చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టటానికి ఇష్టపడక వెనుకకు వెళ్లిపోయాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ ప్రయత్నాలు ఫలితంగా నేడు విదేశీ పెట్టుబడి సంస్థలు పరిశ్రమలు పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ వస్తున్నాయన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం గల ఈ ప్రాంతంలో తొందరలోనే పోర్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో ఈ ప్రాంతానికి కార్గో ఎయిర్ పోర్టు రానుందన్నారు. దీనిపై కొంత మంది రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని,ఎయిర్ పోర్టు ఈ ప్రాంతానికి రావడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలుతో పాటు ఎంతో అభివృద్ధి చెందనుందన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ వైకాపా పాలనలో అమ్మ కానికి ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి స్టీల్ ప్లాంట్ ను లాభాలు బాటలో పెట్టడం జరిగిందన్నారు.అదే విధంగా గతంలో వెళ్లిపోయిన విశాఖ రైల్వేజోన్ కు శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వమే అన్నారు.పలు ఇరిగేషన్ ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలకు సమానంగా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసే ప్రయత్నం చేస్తుందన్నారు.20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా యువ నాయకులు నారా లోకేష్ వివిధ కంపెనీలతో చర్చించి పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు.వైకాపా పాలనలో అనేక స్కాం లు నేడు బయటపడుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.వైకాపా ఐదేళ్ల పాలనలో జిల్లాలకు,రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటో దమ్ము ధైర్యం ఉంటే చెప్పగలరా అని ప్రశ్నించారు.కేంద్రం నుంచి పోలవరం,అమరావతికి నిధులు తెచ్చుకోవడం జరిగిందని,భోగాపురం వద్ద ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడుతూ అభివృద్ధి దశగా ముందుకు పోతున్నామన్నారు.పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా కేంద్రం నుంచి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు తీసుకువచ్చి గ్రామస్వరాజ్యానికి కృషి చేస్తున్నారన్నారు.కేంద్రం మద్దతుతో ముందుకు సాగుతున్నామన్నారు. పి.4తో రాష్ట్రంలో పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.మహిళా ఎమ్మెల్యే అయిన శిరీషపై ఈ ప్రాంత వైకాపా నాయకులు ఎంతో ఇబ్బంది పెట్టారని,ఇక్కడ నల్లబొడ్లురు బోడికొండ వంటి అవనీతిపై ఎక్వయిరీ చేయిస్తున్నామని బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆగష్టు 15 నుంచి ఉచిత ఆర్టీసీ బస్సు పథకం ప్రవేశపెడుతున్నామని,అన్నదాత సుఖీభవ నిధులు కేంద్రం నుంచి వచ్చిన వెంటనే రాష్ట్రం నుంచి మొదటి విడతగా ఏడు వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.తల్లికి వందనం ఎంత మంది పిల్లలు ఉంటే వారికి వేయడం జరిగిందని,ఆటో డ్రైవర్లుకు పది వేలు అందించడం జరుగుతుందన్నారు. 30 వేల పల్లెపండగ పేరుతో పనులు చేపట్టి గ్రామాలలో సిమ్మెంట్ రోడ్లు వేసుకోవడం జరుగుతుందన్నారు.సుపరిపాలన తొలి అడుగులో భాగంగా 80 లక్షల ఇళ్లకు ఇంత వరకు వెళ్లడం జరిగిందని,ప్రజలంతా సంతోషంగా ఉన్నారని,కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, చౌదరి బాబ్జి,ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, పీరికట్ల విఠల్ రావు, గాలి కృష్ణారావు,గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు, చంద్రశేఖర్ త్యాడి,సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## రిజిస్ట్రేషన్ ప్రక్రియలోనే

# ఆస్తి పన్నుల పేరు మార్పు



- ఆగస్టు 1 నుంచి ప్రక్రియ ప్రారంభం
- ఆస్తి పన్ను పేరు మార్పుకై జీవీఎంసీకి దరఖాస్తులు అవసరం లేదు
- జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగే ప్రక్రియలోనే ఆస్తి పన్నుల పేరు మార్పు జరిపే విధానాన్ని ప్రజల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే ఇకపై ఆస్తి పన్నులు పేరు మార్పు జరిగే విధి విధానాలపై రిజిస్ట్రేషన్ %డ% స్టాంప్స్ డిఐజి జి. బాలకృష్ణ, జీవీఎంసీ డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు, లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో భూములు, భవనములు , అపార్ట్మెంట్లు కొనుగోలు ప్రక్రియలో భాగంగా ఇకపై సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోని జీవీఎంసీ అసెస్మెంట్ కలిగిన ఆస్తులకు ఆస్తి పన్నుల పేరు మార్పు ఆటోమేటిక్ గా జరిపే అవకాశాన్ని ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కల్పించిందని ఆయన అన్నారు. సంబంధిత ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగిన అనంతరం ఇకపై జీవీఎంసీ కార్యాలయానికి రాకుండానే ఎటువంటి దరఖాస్తు, దస్తావేజులు ఇవ్వకుండానే ఇంటి పన్నుల పేరు మార్పు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఆగస్టు 1, 2025 నుండి జీవీఎంసీ పరిధిలో అమలవుతుందన్నారు. ఆస్తులు కొనుగోలు సమయంలో కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ సమయంలోనే సంబంధిత సబ్ - రిజిస్టర్ కార్యాలయంలో ఆస్తి పన్ను పేరు మార్పుకు సంబంధించి జీవీఎంసీ కి చెల్లించవలసిన మ్యుటేషన్ చార్జీలు చెల్లించవలసి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే జీవీఎంసీ రికార్డులలో ఆటోమేటిక్ గా ఆస్తి యజమాని పేరున ఆస్తి పన్ను పేరు మార్పు జరుగుతుందన్నారు. అసెస్మెంట్ నెంబర్ కలిగి రిజిస్ట్రేషన్ జరిగిన ఆస్తులకు, ప్లాట్లకు ఈ విధానం వర్తిస్తుందన్నారు. ఈ విధానం ద్వారా నగర ప్రజలు అత్యంత విలువైన సమయం ఆదాతో పాటు జీవీఎంసీ లేదా జోనల్ కార్యాలయాల వద్దకు వెళ్లవలసిన అవసరం ఉండదని, కావున నగర ప్రజలు ఈ అద్భుత సౌలభ్యం గమనించేలా జీవీఎంసీ రెవెన్యూ విభాగం ,రిజిస్ట్రేషన్ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు అందరికీ అవగాహన కల్పించాలని అదనపు కమిషనర్ తెలిపారు. అనంతరం రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ డిఐజి జి. బాలకృష్ణ ,డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస రావు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరగబోయే రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఆస్తిపన్నుల పేర్లు మార్పు జరిగే ప్రక్రియపై రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చిన వారికి, అలాగే జీవీఎంసీ పరిధిలో గల ఆస్తి పన్నుదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించాలని సబ్ రిజిస్ట్రర్లకు ,జీవీఎంసీ రెవెన్యూ అధికారులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు జివిఎంసి రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీవీఎంసీ పరిధిలోని సబ్ - రిజిస్ట్రర్లు తదితరులు పాల్గొన్నారు

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో

# 174 వినతులు: మేయర్



**విశాఖపట్నం, జూలై 28, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 174 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జీవీఎంసీ కమిషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 174 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 28, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 30, 6వ జోనుకు 45, 8వ జోన్ కు 15, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్స్ విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారోగ్య విభాగమునకు 12, పట్టణ ప్రణాళిక విభాగమునకు 84, ఇంజినీరింగు విభాగమునకు 47, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 174 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్దిష్ట సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు.

## 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం: గంటా



**విశాఖపట్నం, జూలై 28, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 25 లక్షల మంది విద్యార్థులకు అదనంగా తల్లికి వందనం పథకం అందించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఇంటికి ఒక్కరు చొప్పున వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికి అమ్మ ఒడి ఇవ్వగా.. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వాలనే సత్సంకల్పంతో 67 లక్షల మందికి అందించడం జరిగిందని ఆయన వివరించారు. పద్మనాభం మండలం తునివలస గ్రామంలో సోమవారం ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కంటే ధనిక రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ రూ.700 నుంచి రూ.2 వేల పెన్షన్ మాత్రమే ఇస్తుండగా.. పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.4 వేల నుంచి రూ.15 వేల చొప్పున చొప్పున పెన్షన్లు అందిస్తుండడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఆగస్టు 15 నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 2014 - 19 లో ఎమ్మెల్యేగా.. మంత్రిగా.. రూ. 4,700 కోట్లతో భీమిలిలో చేసిన అభివృద్ధి మళ్లీ కావాలని కోరుకుని ప్రజలు 93 వేల భారీ మెజారిటీ ఇచ్చారని.. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఏడాదిలో 80 శాతం హామీలను నెరవేర్చిన ధైర్యంతో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఇంటింటికి వెళ్లగలుగుతున్నామని చెప్పారు.

## నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ హితవు



**పార్వతీపురం, జూలై 28,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలపై నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్య పరిష్కారంతో అర్జీదారులకు మేలు జరిగి సంతృప్తి చెందాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డీ.ఆర్.డి. ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి భాగస్వామ్యమై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 122 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో 48 గం.ల్లోగా పరిష్కరించాలని అన్నారు. అర్జీల పరిష్కారం నాణ్యత కలిగి ఉండాలని ఉద్బోదించారు. ప్రతి కార్యాలయంలో నోడల్ అధికారి ఉండేలా ఆదేశించామని, ఆ దిశగా అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలని తేల్చిచెప్పారు. పీజీఆర్ఎస్ కు అందిన అర్జీల వివరాలు.గరుగుబిల్లిలో తూర్పు వైపు నివసిస్తున్న ప్రజలు మంచినీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని, చెరువు నీటిపై ఆధారపడి అనేక వ్యాధులకు గురవుతున్నామని,కావున మినీ వాటర్ ట్యాంకును గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ జి.పద్మావతి, తదితరులు అర్జీని అందించారు.కురుపాం మండలం సాకి గ్రామానికి వాటర్ ట్యాంక్, వరద రక్షిత గోడ, సీసీ రోడ్లు లేకపోవడం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున ఈ సమస్యలను పరిష్కరించాలని ఎం.సోమేశ్వరరావు కోరారు.సాలూరు మండలం అంటివలస, రెమ్మవానివలసలో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వం వారు సర్వే జరిపించి, పట్టాలు ఇప్పించాలని కోరుతూ సిహెచ్.సుశీల వినతిపత్రం ఇచ్చారు.సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి చెందిన గడసాపు లక్ష్మి తన కుమార్తెకు ప్రభుత్వం వారు మంజూరు చేసిన తల్లికి వందనం పడలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 28, మేజర్ న్యూస్:** ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని టీ ఆర్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణ కోరారు. సోమవారం నీలకంఠాపురం సచివాలయంలో పలు గిరిజన సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆగస్టు 9 ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించి, గిరిజన హక్కుల కోసం, చట్టాల కోసం జీవో నెంబర్ 3 బదులుగా కొత్త చట్టం చేసి పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. 1/70 యాక్టు చట్ట ప్రతిష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా అడ్డాకుల మన్మధు రావు, వైస్ ఎంపీపీ అన్నాజీరావు, మాజీ ఎంపీపీ హిమరీక నీలకంఠేశ్వర రావు, ఎంపీటీసీ రాజేశ్వరి, సర్పంచ్ బిడ్డిక రామారావు, అడ్డాకుల అయోధ్య, విజయ్ తదితరులు హాజరయ్యారు.




## ప్రతి ఒక్క ఫిర్యాదుకీ న్యాయం జరిగేలా చూస్తాం

### జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, జూలై 28,మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ““ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 08 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ ఎస్సై ఫ్రక్రుద్దిన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 24 వినతులు



**సీతంపేట, జూలై 28, మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. మొత్తం 24 మంది వినతి పత్రాలను సమర్పించారు.సీతంపేట మండలం తుంబలి గ్రామానికి చెందిన కొండలరావు తుంబలి కాలనీకు 9 కరెంటు స్తంభాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.కుంబిడి ఇచ్ఛాపురం గ్రామానికి చెందిన మండంగి బాలకృష్ణ ఫారెస్ట్ ల్యాండ్ ను రీ సర్వే చేయాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం సింగిడి గ్రామానికి చెందిన కె.సూర్యవర్మ తనకు శాశ్వత ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.పాతపట్నం మండలం కోదూరు గ్రామానికి చెందిన మాలువ సోమేశ్వరరావు పవర్ టిల్లర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. వీరఘట్టం మండలం ఎలిసిపురం గ్రామానికి చెందిన బిడ్డిక గౌతమి సిహెచ్ డబ్ల్యు గా నియమించాలని వినతిపత్రం సమర్పించారు. కోదుల వీరఘట్టం గ్రామానికి చెందిన త్రినాధరావు తన ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.పెద్ద పల్లకి గ్రామానికి చెందిన గేదెల జనార్ధనరావు తమ గ్రామానికి మినీ అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.కుసుమూరు గ్రామానికి చెందిన గేదెల రవి తనకు కుట్టుమిషన్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.చీడిమానుగూడ గ్రామానికి చెందిన నరేష్ గ్రామానికి వరద గోడ మంజూరు చేయాలని ప్రతిపత్రం సమర్పించారు. మణిగ గ్రామానికి చెందిన గజపతి పీఎం జన్ మాన్ ద్వారా కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పెద్ద సంకిలి గ్రామానికి చెందిన నేతాజీ అటవీ పట్టా మంజూరు చేయాలని మృతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ కుమార్, డిప్యూటీ డీఈవో రామ్మోహన్రావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, వెలుగు ఏపిడి సన్యాసిరావు, పీహెచ్ఓ గణేష్, ఏఎంవో కోటిబాబు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మేమున్నాం అనే భరోసా కల్పించడమే శక్తి టీం ఉద్దేశం



**సీతానగరం, జులై 28, మేజర్ న్యూస్:** ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు, సీతానగరంలో శక్తి టీమ్స్ పోలీస్ అధికారులు . సిబ్బంది సోమవారం నాడు సీతానగరం. మరిపువలస జిల్లా పరిషత్ పాఠశాలలో . ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎస్సై ఎం రాజేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్. బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ మేరకు పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ లంక శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతీ మహిళ తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేయాలన్నారు. మొబైల్ ఫోన్లులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే మీకు రక్షణగా ఒక కుటుంబ సభ్యుడు మీతో ఉన్నట్లేనన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే, వారున్న ప్రాంతం వివరాలను, దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతుందని, తద్వారా పోలీసులు అప్రమత్తమై, వారున్న ప్రాంతానికి క్షణాల్లో చేరుకొని, మహిళలకు రక్షణగా నిలుస్తారన్నారు. కావున, ప్రతీ ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లులో శక్తి యాప్ ను డౌన్లోడు, రిజిస్ట్రేషను చేసుకోవాలని అవగాహన కల్పించారు.అదేవిధంగా విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఫేక్ ఎస్ ఎం ఎస్ లు, ఓటిపి మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కె వై సి మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని. ఆకతాయిల భరతం పట్టేందుకు, మహిళా రక్షణ కొరకు శక్తి టీమ్స్ ఉందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది హెచ్ సి యు.గురుమూర్తి, డబ్ల్యు పిసి లు పద్మ , రామలక్ష్మి, శోభ తో పాటు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



కావలెను
ప్రముఖ తెలుగు దినపత్రిక
సూర్య లో రిపోర్టర్లుగా
ఈ క్రింది సెంటర్‌లలో
పనిచేయుటకు కావలెను.
1. గజపతినగరం 2. రాజాం
3. డెంకాడ 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సాలూరు
అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది
ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు
9110383594

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో, ఈవోపీఆర్డీ



**సీతానగరం, జూలై 28, మేజర్ న్యూస్:** మండలంలో మరిపి వలస గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పి మురళి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను సోమవారం నాడు ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్. ఈవోపీఆర్డి కుమార్ వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి పారిశుధ్య ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని అలాగే పంచాయతీ వాటర్ ట్యాంకుల శుభ్రం చేసే పనుల్లో భాగంగా క్లోరిషన్ పనులను పూర్తి చేసామని. కాలువలో మురికి నీరు కూడా తొలగించడం జరుగుతుందని అలాగే చెత్తాచెదారం. డొంకలో తుప్పలు తొలగించడం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం.. ప్రజల ప్రభుత్వం

### ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**పార్వతీపురం,జూలై 28, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనీ, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో దిగువమండ, మల్లుగూడ, ఎగువమండ గ్రామాల్లో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ముందుగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ. 4000 వేలకు పెంచారన్నారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామన్నారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తామని, మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచరు పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదనీ, చంద్రబాబు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చితే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్ లను రద్దు చేసి పేదల కడుపు కొట్టారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ హైమావతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, బిజెపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నాయకులు కిల్లక శాంతకుమార్, కడ్రక అప్పలస్వామి, తాడంగి రామారావు, బిజెపి జనరల్ సెక్రెటరీ నిమ్మక భాస్కర్ రావు, యూనిట్ ఇన్చార్జ్ చిన్న, బూత్ కన్వీనర్ లింగరాజు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మండంగి రామకృష్ణ, శరత్ కుమార్, సుజిత్, యువరాజ్, అజయ్, రమేష్, బాలు, అనీష్, కాంచన, సుగుణ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం,జూలై 28, మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా తాగునీటి కోసం మన పార్వతీపురం మున్సిపాలిటీలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని, ఈ ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి సరఫరా అందించడమే మా ప్రభుత్వం లక్ష్యమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గరుగుబిల్లి మండలం తోటపల్లి నాగావళి పరివాహక ప్రాంత నుంచి పార్వతీపురం మున్సిపాలిటీకి సరఫరా జరగబోయే ఇన్ఫిల్ట్రేషన్ బావులను ఈ మేరకు సోమవారం సాయంత్రం మున్సిపల్ అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఈ తాగునీటి విషయంపై ఎవరు పట్టించుకోలేదని, ఈ కారణం వల్లే ప్రజలు తాగునీటి ఇబ్బందులు అనేకంగా ఎదుర్కొన్నారన్నారు. 40 ఏళ్ల క్రితం స్థాపించిన తోటపల్లి ప్రాజెక్టు పరిస్థితి ఒకటైతే ఇప్పుడున్న పరిస్థితి ఒక ఎత్తు అని, గత వైసిపి పాలకులు ఈ ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించారని, ఈ కూటమి ప్రభుత్వం హయాంలో పార్వతిపురం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత వహిస్తున్నామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో పాపానికి కూడా ఎవరు చూడడానికి రాలేదని, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో నేను మూడుసార్లు వచ్చి చూశానని, ఇక్కడ పరిస్థితులపై అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే పార్వతీపురం పట్టణ తాగునీటి సమస్య పరిష్కారం జరుగుతుందని అన్నారు. ప్రజలకు తాగునీటి విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీనికి సంబంధించి నిధులు కూడా మంజూరయ్యే విధంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే తాగునీటి సమస్య పరిష్కారం జరుగుతుందని, ప్రజలు దిగులు చందొద్దని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్, డిఈ, ఏఈ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం ప్రకాష్ నారాయణ(జయబాబు ), టిడిపి పట్న అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, మంతిన రవికుమార్, మజ్జి చంటి, చిన్నం నాయుడు టిడిపినాయకులు కోలా మధుసూధన రావు, మజ్జి వెంకటేష్,వలి రెడ్డి జగదీష్, రామరావు, సూర్యనారాయణ పలువురు కౌన్సిల్ సభ్యులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనీయంగా పెరిగిన అడ్మిషన్లు



**పాలకొండ, జూలై 28, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో అడ్మిషన్లు గణనీయంగా పెరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేమూరి హరగోపాల్ తెలియజేశారు గత సంవత్సరం ఇదే ప్రథమ సంవత్సరంలో 243 మంది జాయిన్ అవ్వగా ఈ సంవత్సరం 2 75 మంది జాయిన్ అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు అడ్మిషన్లు పెరగడంలో కృషిచేసిన సిబ్బందిని ఆయన అభినందించారు అడ్మిషన్లు పెరగడానికి గల కారణాలను ఆయన తెలియజేస్తూ పబ్లిక్ పరీక్షల్లో 80% పైగా ఉత్తీర్ణత సాధించడం ప్రభుత్వం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందజేయడం కళాశాల వాతావరణం కళాశాల ప్రతి విద్యార్థి పట్ల మెరుగైన శ్రద్ధ తీసుకోవడం తదితర కారణాలతో అడ్మిషన్ సంఖ్య పెరిగినట్లు ఆయన తెలియజేశారు అంతేకాకుండా ఈ సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్ల ఆసక్తి చూపడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్



**పార్వతీపురం,జూలై 28, మేజర్ న్యూస్ :** ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ మేరకు పార్వతీపురం నియోజకవర్గం లోని సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాలతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజలు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, తాగునీరు కొళాయిలు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర సమస్యలపై వినతులు అందించారు. అలాగే సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో సామాగ్రి పోతుందని, ఈ సామాగ్రికి భద్రత కల్పించాలని ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటానని, మీరు ఇచ్చే ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏంటి లార్వా ద్వారా దోమలు నివారించండి



**సీతంపేట జూలై 28 మేజర్ న్యూస్:** హడ్డు బంగి పంచాయతీ మర్రిపాడు పిహెచ్ సి పరిధిలోని పనస గూడ గ్రామంలో ఏంటి లార్వా ఆపరేషన్ (దోమలు చంపే) కార్యక్రమాన్ని సోమవారం ఐటి డి ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం గురించి పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఐటీడీ ఏ ద్వారా ఇచ్చిన రెండు బ్యాటరీ స్ప్రేయర్లతో ఏ ఎల్ ఓ చేయించడం జరిగింది ఈ ఏంటి రోల్ ఆపరేషన్ లో డ్రైఫ్రూ బెంజిరాన్ అనే రసాయనాన్ని వాడా రు. ఈ కార్యక్రమంలో టీవీ సత్యనారాయణ డిఎంఓ శ్రీకాంత్ మలేరియా కన్సల్టెంట్ మోహన్ రావు ఆఫీసర్ సీతంపేట ఝాన్సీ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ పంచాయతీ సెక్రటేరియట్ మరియు ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సాగుచేసిన భూములకు పట్టాలు ఇవ్వాలి



**రామభద్రపురం, జూలై 28 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోటశిర్లాం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సాగుచేస్తున్న డిపట్టా భూములకు పట్టాలు ఇవ్వాలని లబ్దిదారులు సోవ ఎవారం తహసీల్దార్ అజా రఫీ జాన్ కోరారు. సోమవారం సర్పంచ్ ప్రతినిది తాడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినిపత్రం అందించారు. సర్వే నెంబరు 254లో సుమారు 85 ఎకరాల డీపట్టా భూమి ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్నారని, ఇప్పటివరకు పట్టాలు లేకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని, దీనివల్ల ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి వీరిక చేరడం లేదని తెలిపారు. ఈ మేరకు స్పందించి సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు మల్లారపు నాగమణి, పట్నాన ఆనంద్, దవ ఎరసింగి రాము పాల్గొన్నారు.

## అన్ని గదుల్లో స్ప్రేయింగ్ జరిగినప్పుడే పూర్తి రక్షణ



**గుమ్మలక్ష్మి పురం, జూలై 28, మేజర్ న్యూస్:** ఇంటిలో ఉన్న అన్ని గదుల్లోను దోమలమందు పిచికారీ జరిగినప్పుడే మలేరియా నుండి పూర్తి రక్షణ లభిస్తుందని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కన్సల్టెంట్ రామచంద్రతో రేగిడి పి హెచ్ సీ పరిధిలో గల కానసింగి గ్రామంలో జరుగుతున్న మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. స్ప్రేయింగ్ విషయంలో ప్రజల సంపూర్ణ సహకారం అవసరమని అన్నారు. ఆ గ్రామంలో జరిగిన స్ప్రేయింగ్ లో చొరవ చూపిన ఎమ్ ఎల్ హెచ్ పి చింతల్లిని అభినందించారు. అనంతరం రేగిడి పి హెచ్ సీ ని సందర్శించి మలేరియా పాజిటివ్ కేసుల స్థితి గతులను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. మలేరియా మందుల నిల్వలను గురించి ఎల్ టీ రాముని అడిగి ఆరా తీశారు. మలేరియా వచ్చిన ప్రతీ కేసుకు పూర్తి చికిత్స జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమణ, సబ్ యూనిట్ ఆఫీసర్ రాధా కృష్ణ, స్థానిక ఏ ఎన్ ఎమ్, ఆశాలు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు అమ్మితే చర్యలు

### మండల స్పెషలాఫీసర్ ప్రశాంత్ కుమార్



**రామభద్రపురం, జూలై 28, మేజర్ న్యూస్:** మండలంలోని పురుగు మందుల దుఖాణంలో నకిలి మందులు అమ్మితే చర్యలు తీసుకుంటామని మండల స్పెషలాఫీసర్ జి. ప్రశాంత్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం పురుగు మందుల షాపులను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేస్తున్న విత్తనాలు, పురుగు మందులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని సూచించారు. అలాగే కాలం చెల్లిన మందులు అమ్మితే షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. నఖిలీ పత్తి విత నాలు అమ్మిన వారిపై కూడా చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం షాపుల్లో ఉన్న స్టాకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమరా శివ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**లక్కవరపుకోట, జూలై 28, మేజర్ న్యూస్:** వైసీపీ పార్టీ అధినేత వై ఎస్ జగన్ ఆదేశానుసారం బాబు స్యూరిటీ మోసం గ్యారంటీకార్యక్రమం లో భాగంగా సోమవారం మండలం లోని నరసన్నపేట, లచ్చంపేట, పోతంపేట గ్రామాలలో ఎంపీపీ శ్రీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకి తిరిగి జగన్ పాలనలో ఏ విధంగా ప్రజలకు మంచి చేశారు బాబు పాలనలో ఏ విధంగా వంచన చేస్తున్నారో వివరించి చెప్పారు వై ఎస్ జగన్ ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని కానీ టీడీపీ కూట మి ప్రభుత్వం మాట తప్పి డ్రామాలు ఆడుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందని ఇది ప్రజలు గమంచాలి అని ఎంపీపీ అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొకం అప్పారావు , ఎంపీటీసీ భూమిరెడ్డి స్వామినాయుడు గ, భూమిరెడ్డి రామారావు గారు, కొట్యాడ మహేష్ , ఎంపీటీసీ బొడ్డు గణపతి ఎడ్ల కిషోర్ కుమార్ ,తూర్పటి అప్పలరాజు గారు,సిరా తాత బాబు , తదితరులు పాల్గున్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం,జూలై 28,మెజర్ న్యూస్ :** గ్రీవెన్స్ కు ప్రజలు వివిధ రకాల సమస్యలపై వినతులు అందిస్తారని, అటువంటి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా మున్సిపల్ అధికారులు పనిచేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మున్సిపాలిటీలోని కొన్ని సమస్యలపై వినతులు అందాయి. ఈ విషయంపై స్పందించిన ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో సంబంధిత అధికారులను వచ్చిన వినతలపై ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే మీరు తక్షణమే పరిష్కరించాలి తప్ప ఆ సమస్యను నా వరకు వచ్చే విధంగా చేయకూడదని మున్సిపల్ సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. ఇకపై మున్సిపాలిటీలోని చిన్న చిన్న సమస్యలు నా వరకు వస్తే మీపై శాఖా పరమైన చర్యలు తప్పవని మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్‌తో నిరుపేదలకు ఊరట: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూలై 28, మేజర్ న్యూస్:** రాష్ట్రములో ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి వ్యాఖ్యానించారు. లక్కవరపుకోటలోని తన నివాసంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కును ఆమె బాధితులకు అందించారు...ఎల్.కోట మండలం నర్సంపేట గ్రామానికి చెందిన షేక్ సాజీదా గకి రూ.2,56,000/- విలువ గల చెక్కును ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ గోగాడ జగన్నాధం నాయుడు (చిన్నబ్బి) మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానందకు సంతాపం



**వెంటాడ:- జులై 28,మేజర్ న్యూస్:-** మండల కేంద్ర మైన సంత తోట వద్ద సోమవారం కౌలు రైతుల సంఘం ఆధ్వ ర్యంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుతానందన్ ఇటీవల మృతిచెందిన సంగతి విధితమే. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలియ జేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ అచ్యుతానందన్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కర్షక శ్రామిక కార్మిక సంఘాల కోసం ఎంతగానో కృషి చేసిన ఆయనకు సంతాపం, నివాళులు అర్పించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత రెడ్డి రాజ అప్పలనాయుడు, గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి తామరపల్లి స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 28, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు పాఠశాలల విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు అన్నారు. సోమవారం ఆయన "చింతలగూడ వీధిలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బేతా కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు విద్యార్థినులు కలిపి సుమారు 50 మంది పిల్లలతో కలిసి భోజనం చేస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు పిల్లలకు గుణాత్మక విద్య అందించడమే మన లక్ష్యమని, పాఠశాల దశలో పిల్లల అభివృద్ధికి భోజనం, ఆరోగ్యం, మరియు బోధన అనేవి సమాంతరంగా సాగాలన్నారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విలువలు నేర్పే యాత్రగా ఉండాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకొని మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈయన వెంట పాఠశాల వాలంటీర్లు సునీత, ప్రశాంతి, మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులు పి.కొండమ్మ తదితరులు ఉన్నారు.

## వ్యాధులకు మూల కారణాలపై దృష్టి సారించి సమష్టిగా నియంత్రణ చర్యలు చేపట్టాలి

### డాక్టర్ జగన్మోహన్



**సీతానగరం, జూలై 28, మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా అందుకు కారణమైన వాటిపై సమష్టి కృషితో నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. గత కొద్దిరోజులుగా గ్రామంలో పలువురికి అనారోగ్య లక్షణాలు చోటు చేసుకున్నాయన్న నేపథ్యంలో ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులు,అందుతున్న వైద్య సేవలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.అక్కడ వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు.రోజువారీ ఓపి వివరాలు పరిశీలించగా కీళ్లు,కండరాల నొప్పులతో కొద్దిగా జ్వర లక్షణాలు నమోదు అయ్యాయన్నారు.ఇప్పటికే గ్రామంలో డిఎంహెచ్ఓ సందర్శించి వైద్యాధికారి,వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారన్నారు.ప్రస్తుతం చాలావరకు తగ్గుముఖం పడ్డాయన్నారు.నిర్ధారణ పరీక్షలు నివేదికల్లో గ్రామంలో ఎక్కడా మలేరియా,డెంగ్యూ జ్వరాలు నమోదు కాలేదన్నారు.త్రాగునీటి స్వచత పరీక్షల వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. కలెక్టర్ గారు ఆదేశాలు మేరకు ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య పక్షోత్సవాలు జరుగుతున్న తరుణంలో గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు.వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే అందుకు ప్రధాన కారణమైన పారిశుధ్యం,నీటి నిల్వలు,అపరిశుభ్ర పరిసరాలపై దృష్టి కేంద్రీకరించాలని,సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికపుడు గ్రామంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేపడుతూ లక్షణాలు గుర్తించిన వారికి తగు చికిత్స అందజేసి పర్యవేక్షణ చేయాలన్నారు.అనంతరం గ్రామంలో దీర్ఘకాలిక రోగుల చికిత్స,పర్యవేక్షణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హరిప్రియ, లక్ష్మీ ఉన్నారు.

# ఇది... పీహెచ్‌సీనా.....

- శిథిలావస్థలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.
- బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు నిర్వహణ.
- రెండు సంవత్సరాలుగా డెలివరీలు చేయలేని పరిస్థితిలో చేతులెత్తేసిన వైద్య సిబ్బంది
- పిహెచ్‌సిలోకి విష సర్పాలు రావడంతో భయభ్రాంతులకు గురవుతున్న సిబ్బంది




**సీతానగరం, జూలై 28, మేజర్ న్యూస్:** మండలంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంటే గతంలో ఎంతో పేరు ప్రఖ్యాతలతో ఘనకీర్తిగా ఉండేది నేరు ఈ పీహెచ్ కి వెళ్తే ఇదేమీ పీహెచ్సి అంటూ నోరెళ్లబెడుతున్నారు. చుట్టుపక్కల 20 పంచాయతీలకు చెందిన ప్రజలకు వైద్య సేవలు అందించే హాస్పిటల్ భవనమిలా శిథిలావస్థలకు చేరిన ఒక అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం విచారకరం. ఈ పీహెచ్సీ కి వివిధ వైద్య సేవలకు వెళ్లిన రోగిలే ఆందోళన వ్యక్తపరిస్తుండటం గమనార్ధం. ఇంకా విధులు నిర్వహించే వైద్యులు సిబ్బంది పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోండి. వర్షం కురిసేటప్పుడే కాకుండా సాధారణ రోజుల్లో కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా పీహెచ్దీలో డెలివరీలు నిలిపివేశారు సిబ్బంది దానికి కారణం ఆపరేషన్ థియేటర్ నుండి వ్యర్థాలు బయటికి వెళ్లే కాలువలు మరమ్మతులు గురైన మరమ్మతులు చేసే నాదుడు లేక సిబ్బంది చేతులు ఎత్తేసే పరిస్థితి తలెత్తింది అండంలో అతి శక్తి లేదు. అత్యవసర వైద్యం అందించడంలో కూడా వైద్య సిబ్బంది చేతులు వెత్తేసే పరిస్థితి ఎందుకంటే ఎవరినైనా పీహెచ్దీలో జాయిన్ చేసుకొని ట్రీట్మెంట్ ఇద్దామన్న అనుకున్న ఆ గది కూడా పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురై ఉంది ఎవరు నెత్తిమీద ఈ క్షణంలో పెచ్చులురాలుతాయి అని భయం. అత్యవసర వైద్యం పక్కన పెడితే కనీసం రోగులకు ఆ గదిలో ఉంచి తాత్కాలిక వైద్యం అందించడంలో కూడా సిబ్బంది భయపడవలసిన పరిస్థితి. రోగులకి సిలిండర్ బాటిల్స్ ఎక్కించని పరిస్థితి ఈ పీహెచ్సీలో నెలకొంది. గోడలకి ఏర్పడిన పగుళ్ళ నుండి విష సర్పాలు నేరుగా హాస్పిటల్ లోకి వచ్చేస్తుండడంతో మరింత భయపడవలసిన పరిస్థితి. కనీస పీహెచ్సీలో వైద్యులకు కేటాయించిన సీట్ల కూర్చొని వైద్యం అందించలేని పరిస్థితి. కోవిడ్ రోగుల కొరకు తాత్కాలిక గా నిర్మించిన భవనం నుండి వైద్యులు సేవలు అందించవలసిన పరిస్థితి. మరింత బాధాకర విషయం ఏమిటంటే ఒకే ఒక్క మరుగుదొడ్డి తప్ప మిగతా మరుగు దొడ్లు కూడా వినియోగం లేని పరిస్థితి. దీంతో పీహెచ్సీలో పనిచేసే మహిళా సిబ్బంది వైద్యులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షం పడే సమయంలో గోడల్లో పగుళ్లు వల్ల వర్షపు నీరు చేరడంతో విద్యుత్ ఘాతకానికి ఎక్కడ గురువు అవుతామని తీవ్ర భ్రాంతులతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో వైద్య పరికరాలు తడవకుండా ఉండేందుకు ప్లాస్టిక్ టార్బన్లు. పేక్సీలు అడ్డం పెట్టుకొని సిబ్బంది కాలం వెలదీస్తున్నారు. రోగులకు ఏర్పాటుచేసిన మంచాలపై స్లాబులు పెచ్చులూటి వారి మీద పదే పరిస్థితి ఏర్పడుతుంది దీంతో రోగులు బిక్కుబిక్కుమంటున్నారు. దీనికి తోడు కనీసం పీహెచ్ సి ఆవరణలో రాత్రి వేళలో విద్యుత్తు లైట్లు సదుపాయం కలిపించడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారు. రాత్రి వేళలో ఎటువైపు నుంచి ఎటి వస్తాదో అని తెలియని పరిస్థితిలో భయంతో రాత్రివేళలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆందోళన చెందవలసిన పరిస్థితి. ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యులు స్థానికంగా ఉండి సేవలు అందించేందుకు గతంలో పీహెచ్సి లో కోటర్స్ ఉండేది అయితే ఆ కోటర్స్ మరమ్మతులకు గురి అవ్వడంతో మరమ్మతులు చేసే వాళ్ళు లేక ఆ క్వార్టర్స్ లో పూర్తిస్థాయిలో కనుమరుగు అయిపోయిన పరిస్థితి దీంతో విధులు నిర్వహిస్తున్న వైద్యులు అవకాశం మేరకు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు . ఈ పీహెచ్సీకి తాత్కాలిక మరమ్మతులు వైద్య సిబ్బంది చేపట్టిన బూడిదలు పోసిన పని లాగా అవుతుంది. ఈ శిథిలావస్థకు చేరడంతో నూతన పిహెచ్సి భవనాన్ని ఏర్పాటు చేసేందుకు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో పనులు ప్రారంభయ్యాయి దానికి సంబంధించిన అధికారులు కాంట్రాక్టులు కూడా పనులు ప్రారంభించి దాదాపు 60% మేరకు నూతన భవనాన్ని నిర్మించారు చివరగా 40% ఉన్న నిర్మాణం పనులు నిలిపివేయడంతో నూతనంగా నిర్మించిన భవనం దిష్టి బొమ్మల తయారీ అయింది ప్రస్తుత ఆ భవనం మందుబాబులకు అడ్డాగా మారింది ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నూతనంగా నిర్మించిన పి.హెచ్ భవనాన్ని పూర్తిచేసి పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని వైద్య సిబ్బందితోపాటు రోగులు పలు గ్రామాల గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వాణిజ్య బ్యాంకులతో సమానంగా సేవలు:డిసిసిబి చైర్మన్



**చీపురుపల్లి జూలై 28 మేజర్ న్యూస్:** కో ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు వాణిజ్య బ్యాంకులతో సమానంగా సేవలు అందించాలని డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున చీపురుపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులకు సూచించారు. స్థానిక బ్యాంకును ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీలో భాగంగా బ్యాంక్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ బ్యాంకు వ్యాపారం రూ.150 కోట్లకు పెంచాలని, డిపాజిట్లను అధికం చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలకు సంబంధించి బ్యాంక్ ఖాతాలను కో ఆపరేటివ్ బ్యాంకులో తెరిచి వ్యాపారాన్ని పెంచాలన్నారు. బ్యాంక్ అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు పరిసరాలను శుభ్రం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కె కల్పన, సిబ్బంది సంతోష్, ఝాన్సీ, మహంతి వేణు గోపాల నాయుడు, పి ఏ సి ఎస్ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## వైభవంగా ఆండాళ్ తిరు నక్షత్ర మహోత్సవం



**విజయనగరం టౌన్, జూలై 28, మేజర్ న్యూస్:** శ్రావణ శుద్ధ దశమి సోమవారం గోదాదేవి (జన్మదినం) తిరునక్షత్రం సందర్భంగా విశేష కుంకుమ పూజలు జరిగాయి. శ్రీమన్నార్ రాజగోపాలస్వామి దేవాలయం వద్ద ఉదయం 9 గంటలనుండి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంనకు అవసరమైన పూజాద్రవ్యములు మంచుకొండ ఆళ్వార్ కుటుంబ సభ్యులు ఉచితంగా అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం మణిబాబు ఆధ్వర్యంలో గోదాదేవికి విశేష కుంకుమ పూజలు జరిగాయి. నిర్వాహకుడు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (పండు) పర్యవేక్షణ లో వేదంపండితుల సమక్షంలో మేలతాళాలతో అంగరంగ వైభవంగా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు నారాయణం లక్ష్మణరావు, గోపాల్, మంగరాజు, కోటి, జగదీశ్, కుమార్ బాబు పాల్గొని అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## పీ-4 విధానంతో ఉద్యోగులకు భారం పెట్టొద్దు




**గుమ్మలక్ష్మీపురం, జూలై 28, మేజర్ న్యూస్:** పి 4 విధానంతో ఉద్యోగలకు భారం పెట్టవద్దని ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి మండంగి సన్యాసిరావు అన్నారు. మండలంలోని లుంబేసు గ్రామ సచివాలయంలో పి 4 గ్రామసభను సోమవారం నిర్వహించారు. ఈ మేరకు సన్యాసిరావు మాట్లాడుతూ.. పి 4 విధానం పేరుతో ఉద్యోగస్తులకు భారం పెట్టొద్దని అన్నారు.గిరిజన గ్రామాలకు ఉద్యోగస్తులు దత్తత తీసుకోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వమే బాధ్యత తీసుకోని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో మొబైల్ నెట్వర్క్ సమస్య ఎక్కువగా ఉందన్నారు.యాప్ ల భారం లేకుండా చూడాలన్నారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో త్రివిక్రమరావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ



**సీతానగరం, జూలై 28, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది విద్యార్థులతో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కోశాధికారి కె. డేవిడ్ మాట్లాడుతూ 28 నుంచి 29 వరకు మండలాల్లో ధర్నాలు, ఆగస్టు 1నుంచి 4 తేదీ వరకు కలెక్టరేట్ వద్ద దీక్షలు ఆగస్టు 5 న చలో కలెక్టరేట్ పిలుపునివ్వడం జరిగింది, అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఏదైతే పెండింగ్ లో ఉన్న 6400 కోట్లు ఫీజు రిఎంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి అలాగే డిగ్రీలో మేజర్ మైనర్ ఆన్సర్ విధానాన్ని రద్దు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు రిజల్ట్ వచ్చి నాలుగు నెలలు అవుతున్న ఇప్పటివరకు కూడా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం అన్యాయమని వెంటనే డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్స్, ఎఎన్ఎం ల పోస్టులను భర్తీ చేయాలని ఖాళీగా ఉన్న సంక్షేమ హాస్టల్లో వార్డెన్లను మరియు వర్కర్లను వెంటనే నియమించాలి, ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు 3000 కి పెంచాలి. బకాయిలను వెంటనే విడుదల చేయాలి అలాగే తల్లికి వందనం ఎటువంటి షరతులు లేకుండా అందరు విద్యార్థులకు ఇవ్వాలి, విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దిలీప్ మరియు కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఆగస్టు 3న జిల్లాస్థాయి చదరంగం పోటీలకు ఎంపికలు

**విజయనగరం టౌన్, జూలై 28, మేజర్ న్యూస్:** ఆదివారం నాడు స్థానిక గుంటూరు సుజాత కాలేజీ కొత్త అగ్రహారంలో విజయనగరం జిల్లా యు19 బాల బాలికల చదరంగం సెలెక్షన్స్ జరుగుతాయని విజయనగరం జిల్లా చదరంగం సంఘం శ్రీచెస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు బి అంకారావు తెలియజేసారు. యు19 బాలురు మరియు బాలికల నుంచి నలుగురు చొప్పున మొత్తం 8 మంది ఆంధ్ర రాష్ట్ర యు19 బాల బాలికల విభాగాలలో విజయనగరం నుంచి ప్రతినిధ్యం వహిస్తారనీ తమ పేర్లు నమోదు చేయుటకు నెంబర్ 85208 86564 సంప్రదించాలని అంకారావు తెలిపారు. ఈ పోటీలకు అర్ వి తిరుపతి రావు టోర్నమెంట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోని యెడల పోటీలలో పాల్గొనడం జరగదని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఖరు తేదీ 02.08.2025 అని తెలిపారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషయిన్ కొరకు %షషష.ఖజూఎష్ట్రవం.శీతీస్త్ర% లో చూడమని తెలియజేసారు

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



**గరుగుబిల్లి , జూలై 28, మేజర్ న్యూస్:** సిఐటియు అఖిలభారత, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో జరిగిన సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ఈసమస్యల ను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కార్పొరేట్లకు మేలు చేసేందుకు కార్మిక వర్గం యొక్క హక్కులను హరించేందుకు కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూను కుంటున్నాయని, ఈవిధానాలకు వ్యతి రేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సిఐటియు అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. దేశం లో వివిధ రంగాల కార్మికులను, సంఘాలను ఐక్యం చేసి బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించేం దుకు డిసెంబర్ 31, జనవరి 1 నుండి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభ లు దోహదపడతాయని తెలిపారు. ఈమహాసభలకు ముందుగా రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించను న్నామని అందులో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా మహాసభలు సెప్టెంబరు 13, 14 వతేదీన పాల కొండలో జరుగుతాయని ఈమహా సభలను జిల్లాలోని కార్మిక వర్గం జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో సిఐటియు అను బంధ సంఘాల నాయకులు సిహెచ్ గౌరమ్మ, సావిత్రి ,మరడాన గంగా భవాని, లావణ్య, నీలిమ,మరడాన కల్పన, జాలమ్మ, తదితరులు పాల్గొ న్నారు.

## పోలిపల్లి సుపరి పాలన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రుల ప్రచారం



**పూసపాటిరేగ/భోగాపురం, జూలై 28, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందిస్తూనే అభివృద్ధిలో ముందడుగు వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. నీలిమారులు నియోజకవర్గంలోనే పెదతాడివాడలో విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించిన మంత్రులు పోలిపల్లి గ్రామంలో మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ బంగారు రాజుతో కలిసి తన స్వగ్రామమైన పోల్పల్లిలో సుపరుపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు అదే సమయంలో గ్రామానికి చెందిన మహిళలు తమకు హుధూతపాల్లో గృహ నిర్మాణాలు చేపట్టినప్పటికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా విద్యుత్ సరఫరా కూడా లేకపోవడంతో చీకటిలోనే మగ్గిపోతున్నామంటూ మహిళలు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. హుదూద్ గృహాల్లో చీకటిలో మగ్గిపోతున్న తమ కుటుంబాలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని, పూర్తిగా విద్యుత్ సౌకర్యం అందించే విధంగా సంబంధిత మంత్రి గొడ్డుపాటి రవికుమార్ చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా బాధితు కుటుంబాలు మంత్రికి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్రోతు సత్యనారాయణ, నియోజకవర్గానికి చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా... అభివృద్ధి ఆగలేదు

### సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి





**పాచిపెంట, జూలై 28, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం చేసిన అరాచకాలు,అక్రమాలు కారణంగా రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి ఆగలేదని అపర చాణిక్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పదములో నడిపిస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యమంత్రి ని కొనియాడారు. సోమవారం మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన మంత్రి సంధ్యారాణికి ప్రజలు బ్రహ్మ రధం పట్టారు. పాచిపెంట మెయిన్ రోడ్డు గుండా టాప్ లెస్ జీప్ లో ఊరేగిస్తూ అడుగడుగునా పువ్వుల వాన కురిపిస్తూ హారతులు,సన్మాన, సత్కారాలు గావిస్తూ మంత్రికి మహిళలు నీరాజనాలు పలికారు. వారి ఆదరణ అభిమానానికి సంధ్యారాణి మంత్రముగ్ధులయ్యారు. ఊహించని విధంగా ఆమెకు దారి పొడుగునా హారతులు పట్టడం చూసి ఇంతవరకు తాను పాచిపెంట మండలంలో భారీ ఎత్తున మహిళలు హాజరు కావడం ఇదే మొదటి సారి అనిఅన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమంతా కృతజ్ఞతలు తెలపాలని కోరారు. ఈరోజు ఈ కార్యక్రమంకు భారీ ఎత్తున తరలివచ్చిన జన సమూహానికి తాను రుణపడి ఉంటాను అని అన్నారు. పార్టీ సీనియర్లు కూడా సభలో కొనియాడడం ప్రశంసనీయం. గత ఎన్నికలలో తాను గెలవడానికి పురుషుల కంటేఎక్కువ మహిళలే నాకు ఓటు వేసి గెలిపించారని వారి రుణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలియడం లేదని ఆనందం వ్యక్తం చేశారు. పాచిపెంట మండలానికి 15కోట్ల రూపాయలు తో 186 గోశాలలు, మంజూరు చేసామని తెలిపారు. ఆగస్టు 15 కి ఎకరాలు పోడు భూములకు డి పట్టాలు రెడీ చేసి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. మన రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తున్న చంద్రబాబు నాయుడు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కారని అందులో భాగంగా ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమం గుర్తించిన ప్రజలు మమ్మల్ని ఎన్నుకొన్నారని తెలియజేశారు. తల్లికి వందనం అంత మంది విద్యార్థులకు అందజేస్తున్నామని పల్లె పండగలో రహదారులు నిర్మించామని, ఆగస్టు నెలలో రెండు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఆగస్టు 15 తేదీ నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మరో వారం రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు డబ్బులు వారి అకౌంట్లో వేస్తామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందని ఆమె డంకాపదంగా సభలో ప్రసంగించారు. మూడు ఫ్రీ గ్యాస్ సిలిండర్లు అందించామని గుర్తు చేశారు. అలాగే పూడి నుంచి వణుకు వలస గిరిజన గ్రామం వరకు రహదారి నిర్మాణం కోసం 4.75 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని, సరాయివలస ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కోసం నాలుగు కోట్లు రూపాయలకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గతంలో తనకు పిల్లలు సమస్యలు చెప్పినప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించుకొచ్చానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని కొంతమంది మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సభకు విచ్చేసిన ప్రజలకు ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధి చేశామని, పెన్షన్ ఒకేసారి 1000 రూపాయలు పెంచి ముసలి, వికలాంగులు, విడోలుకు వెన్ను దన్నుగా నిలిచామన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని ఎద్దేవ చేశారు. సైకో జగన్ శవాలపై రాజకీయం చేయడం, శవాలు దగ్గర నవ్వడం పలకరించడం, గంజాయి స్మగ్లర్లు విగ్రహాలు ప్రారంభించడం, తల్లి చెల్లెలను గెంటి వేయడం వలన ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లు ఇచ్చారని అయినప్పటికీ బుద్ధి రాలేదని మంత్రి ఆగ్రహం చెందారు. ముఖ్యమంత్రిగా ఎన్నో తప్పులు చేసిన జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడో అరెస్టుచేసి జైల్లో పెట్టాలని కానీ మా నాయకుడు అలా చేయలేదని అదే ఆయన గొప్పతనం అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో తప్పు చేసిన అధికారులు మాకు అక్కర్లేదని నిజాయితీపరులు ఉండాలన్నారు. పాచిపెంట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ సమక్షంలో మోదుగ గిరిజన పంచాయతీలో కొంతమంది గిరిజన కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికీ మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలుగురించి ప్రజలు కు వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్,స్థానిక నాయకులు ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, సాలూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కనక బాబు,పార్టీ సీనియర్ నాయకులు మతల బలరాం, పోలినాయుడు, మెహర్ బాబా, మజ్జరావు లను మంత్రి సంధ్యారాణి కొనియాడారు. పాచిపెంట ఎంపీడీవో బీజే పాత్రో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సభ ముగిసేంతవరకు వచ్చిన ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. చివరిగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి ఒక్క మాట చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారంతా తన వీధిలో తన గ్రామంలో ఉన్నవారికి ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన విషయం ఏమిటంటే ప్రతి ఇంట్లో మీ పిల్లలను చక్కగా చదివించాలని చదువుకుంటే ప్రయోజకులై మీ ఇల్లు అభివృద్ధి చెందుతుందని ఇది నా మాటగా చెబుతున్న దయచేసి అర్థం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రజలు అందించిన వినతులు అందుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు స్వీకరణ

**గరుగుబిల్లి, జూలై 28, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని మండల తహసిల్దార్ పి బాల అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ వినతులను అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూములకు సంబంధించిన సమ స్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాలకు చెందిన పలువురు విన తులను అందించారు. అనంతరం తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన సమస్యలను సకాలంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.



## నెల్లిమర్లలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు




**నెల్లిమర్ల, జూలై 28, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో మండల ప్రత్యేక అధికారి మురళీ మోహన్, ఎడి కోటేశ్వరరావు, ఎఒ శ్రీలక్ష్మి సోమవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని మణికంఠ యాగ్రో కెమికల్స్, శ్రీ శ్రీనువాస ట్రేడర్స్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఎరువుల భౌతిక నిల్వలు, కంపెనీ ఇన్‌వాయిస్‌లు, గోడౌన్లను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎఇఓ నాగరాజు పాల్గొన్నారు.

## ఏ మొహం పెట్టుకొని మంత్రులు గ్రామాల్లో తిరుగుతున్నారు

### విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బడ్డు కొండ




**పూసపాటిరేగ/భోగాపురం, జూలై 28, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వ పథకాన్ని అమలు చేయని కూటమి ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేశామనే భ్రమలో నీలిమారుని నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో సుపరి పాలన పేరుతో మంత్రులు గొడ్డుపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్ ఏ మొహం పెట్టుకొని తిరుగుతున్నారంటూ మాజీ ఎమ్మెల్యే, వైకాపా నీలిమరులు నియోజకవర్గ ఇన్చార్జ్ బడ్డుకొండ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. మంత్రుల తీరును తప్పు పడుతూ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ భోగాపురం మండలంలోని అమటం రావి వలస గ్రామంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బడ్డు కొండ మాట్లాడుతూ మంత్రులు కొండపల్లి తో పాటు గుడ్డు పార్టీ రవికుమార్ సుపరి పాలన పేరుతో గ్రామాలకు రావడం సిగ్గుచేటు అన్నారు. ఏ ఒక్క ప్ర ప్రభుత్వ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో ఇవ్వని కూటమి ప్రభుత్వం అన్ని ఇచ్చినట్లే చెప్పుకొని గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు అంటూ మంత్రులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా పేరు మార్చిన కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. వైకాపా కలెక్టరేట్లలో ధర్నాలు చేస్తే గాని తల్లికి వందనం పథకం ఇవ్వలేదని ఇచ్చిన ఆ పథకం కూడా 67 లక్షల మందికి 17 లక్షల మంది లబ్ధిదారులకే అరకొర నిధులు అందించడం కూటమి ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఏ పథకాలు కూడా అమలు కాకుండానే అన్ని పథకాలను ఇచ్చేశామంటూ చంద్రబాబు నాయుడు మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మండిపడ్డారు. పూర్తిస్థాయిలో పథకాలు అందలేదని ఎవరైనా అంటే వారి నాలుకలు మందమని చంద్రబాబు నాయుడు చెబుతున్న మాటల్లో పొంతన లేదన్నారు. రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు కూడా అన్ని పథకాలు అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని తీరుతో మాట్లాడుతున్నారని మరోపక్క చంద్రబాబునాయుడు అన్ని పథకాలను అమలు చేసేస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్న మాటల్లో ఆంతర్యం ఏమిటంటే బడ్డుకొండ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హుదూద్ గృహ నిర్మాణాల్లో కూడా ఎన్నో అవకతవకలు జరిగాయని, మత్స్యార్లకు నిర్మించాల్సిన హుధూదీ ఇల్లులు వారి కాకుండా వేరే ప్రాంతాలకు తరలిపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటండి బడ్డుకొండ కోటమ నాయకులను ప్రశ్నించారు. అదేవిధంగా సాక్షాత్తు విద్యుత్ శాఖ మంత్రి గొడ్డుపాటి రవికుమార్ భోగాపురం మండలంలో పర్యటించినప్పటికీ మండలంలో ఉన్న గ్రామాలలో ఎక్కడ కూడా విద్యుత్ సరఫరా లేని పరిస్థితి ఏర్పడిందంటూ సాక్షాత్తు సంబంధిత మంత్రి వచ్చినప్పుడే విద్యుత్ సరఫరా లేకపోతే మిగతా కాలంలో ఎలా ఉంటుందని బడ్డుకొండ మంత్రి పనితీరు ఎలా ఉందో ప్రజల అర్థం చేసుకుంటారని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బడ్డుకొండ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైకాపా మండల సమన్వయకర్త ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మాజీ శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రావాడ బాబు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు అబద్ధపు మోసాలు

# ప్రజలకు శాపాలు

### బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో బొడ్డు కొండ





**పూసపాటిరేగ/భోగాపురం, జూలై 28, మేజర్ న్యూస్:** బూటకపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలకు శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డు కొండ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. భోగాపురం మండలంలోని చాకివలస, భోగాపురం, ముంజేరు, రామచంద్ర పేట, చేపల కంచేరు, ముక్కాం, చెరుకుపల్లి, రాజప్పలోవ పంచాయితీలలో బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ ప్రచార కార్యక్రమం బడ్డుకొండ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ ప్రజలను నయవంచన చేసి బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయుడుకు పరిపాలించే అధికారం లేదని ఈ సందర్భంగా బడ్డుకొండ కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో శత శాతం ప్రభుత్వ పథకాలు అమలు చేసే సంక్షేమ రారాజుగా గుర్తింపు పొందారని, అదే కూటమి ప్రభుత్వ పాలనలో 14 నెలలు కావస్తున్న ఒక్క పథకం అయినా పూర్తిగా అమలయిందా ప్రజలే గ్రహించాలని ఈ సందర్భంగా బడ్డు కొండ ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. అమ్మ ఒడి పథకం కూడా తల్లికి వందనం పేరుగా మార్చి 67 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా 17 లక్షల మందికే పథకాన్ని అమలు చేసి మిగిలిన వారికి మొండి చేయి చూపారంటూ ప్రభుత్వ తీరును తూర్పార పట్టారు. మిగిలిన పథకాలు కూడా అమలు చేయకుండానే అన్ని పథకాలు ఇచ్చేశానంటూ ప్రజలను మోసం చేసే కార్యక్రమం చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారంటూ కూటమి ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. వైకాపా అధికారంలో లేనప్పటికీ ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో తిరగాలంటూ తమకు ఆదేశాలు ఇవ్వడంతోనే ప్రజలు కష్టసుఖాలను తెలుసుకునేందుకు గ్రామాలకు వస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిందేనని, లేకుంటే వైకాపా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ఈ సందర్భంగా బొడ్డుకొండ ప్రజలకు భరోసా ఇచ్చారు. అమీర్ ఖాన్ నుంచి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన లోకం మాధవి నియోజకవర్గానికి ఏమి చేసిందంటూ ప్రజలు ఆమెను నిలదీయాలన్నారు. నియోజకవర్గంలో తాను వేసిన రహదారులే తప్పకుండా ప్రభుత్వ పాలనలో ఒక్క కొత్త రోడ్డు అయిన మంజూరు అయిందా అని బడ్డు కొండ ప్రశ్నించారు. తాను వేసిన రహదారులనే వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే మాధవి తిరిగి ఏమైనా ప్రశ్నిస్తే తనపై కేసులు పెడుతుంది అంటూ ఈ విషయాలన్నింటినీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు అన్నారు. తాము అధికారంలో లేకపోయినప్పటికీ గ్రామాల్లో ప్రజల యోగక్షేమాలను తెలుసుకునేందుకు సందర్శిస్తూనే ఉన్నామని, అధికార పగ్గాలు చేపట్టిన ఎమ్మెల్యే మాధవి మాత్రం గ్రామాల్లో తిరగకుండా ముఖం చాటేస్తున్నారు అంటూ బడ్డు కొండ విమర్శించారు. నియోజకవర్గాన్ని 100 రోజుల్లో 100 కంపెనీలు తెస్తానంటూ హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మాధవి ఎన్ని పరిశ్రమలు వచ్చాయో ఈ ప్రాంత యువకులకే తెలియాల్సి ఉంటుందంటూ ఎమ్మెల్యే బూటకపు హామీలపై బడ్డుకొండ చురకలనిటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా మండల సమన్వయకర్త ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రావాడ బాబు, జడ్పిటిసి ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు ఊసే లేదు:శంభంగి



**బొబ్బిలి, జూలై 28: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు ఊసే లేదని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆరోపించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ వార్డు లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 9వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఆరు గ్యారంటీల బాండ్ ను ప్రజలకు చూపించి పథకాలు చదువుతూ అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ కొమోజి హరిబాబు,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**లక్కవరపుకోట, జూలై 28: మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్ కోట లో గల ఓం పేరుతొ గల ఎరువుల దుకాణం ని ఎల్ కోట మండల ప్రత్యేక అధికారి యూ ఎం నాయుడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు రైతులకు అమ్మే ఎరువుల స్టాక్ రేజిస్టర్ ని తనిఖీ చేసి షాప్ యజమానికి పలు సూచనలు చేశారు ప్రభుత్వ నిబంధనలు మేరకు ఎరువులు క్రిమి సంహారక మందులు అమ్మాలని నిబంధనలు ఉల్లంగిస్తే షాప్ రేజిస్ట్రేషన్ రద్దు చేస్తాను అని హెచ్చరించారు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ఈ తనికీలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు ఈ తనిఖీ లలో మండల వ్యవసాయ అధికారి డాక్టర్ వి హరి కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

## ఎత్తుకు తగ్గ బరువులను గుర్తించాలి



**దత్తిరాజేరు, జూలై 28: మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులను ఎత్తుకు తగ్గ బరువును సకాలంలో గుర్తించాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి, మరియు మండల ప్రత్యేక అధికారి టి విమలారాణి ఆదేశించారు. మండలంలో పర్యటనలో భాగంగా సోమవారం పెదమానాపురం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించడంతో పాటు చిన్నారుల ఎత్తు బరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి ఎన్ ఆర్ సి కి పంపించాలని చిన్నారుల తల్లులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ క్రమంలో సిడిపిఓ ఎం రాజేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీని గాడిలో పెట్టేందుకు చర్యలు



**విజయనగరం టౌన్, జూలై 28, మేజర్ న్యూస్:** విజయనగరం మార్కెట్ కమిటీని గాడిలో పెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎం ఎం సి చైర్మన్ కర్రోతు నర్సింగరావు వెల్లడించారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30న బుధవారం ఉదయం మార్కెట్ కమిటీ పాలకవర్గం అందరి ఆశీస్సులు తో ప్రమాణ స్వీకారం చేయనున్నామని తెలిపారు. కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈకార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈసందర్భంగా అభిమానులు అభినందనలు తెలిపేందుకు బొకేలు, పూల దండలకు బదులు పుస్తకాలు, పెన్ను లు ఇవ్వాలని సూచించారు. ఎటువంటి ఆర్భాటం లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించ దలచామని ఆయన స్పష్టం చేశారు. విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఏ చర్యలు తీసుకోవాలనే విషయం పై అధికారులు తో కమిటీ పాలకవర్గం సమావేశం నిర్వహించి అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామన్నారు. టిడిపి హయాంలో కార్యక్రమాలు రైతులు, వారి ఉత్పత్తులు, రైతు బజార్లు, ఇతర అంశాలపై దృష్టి సారించామని అయితే గత పాలనలో అవి పట్టించుకోలేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మార్కెట్ కమిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. 30 న జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమం లో ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, జనసేన నాయకులు పాలవలస యశస్వి, బిజెపి నాయకులు ఇమంది సుధీర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ బొబ్బాది చంద్ర నాయుడు, సభ్యులు రామోలు అప్పలనాయుడు, వర్రి సంతోషి, సుంకరి సన్యాసప్పుడు, చింతపల్లి రమణ, లకిడాపు గౌరీ, వెలిచేటి మణి కుమారి, షేక్ హుస్సేన్, వెంకట అప్పారావు, సాగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మక్కువ పరిధిలో నిందితుడికి జైలు శిక్ష ఖరారు

### జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**మక్కువ, జూలై 28, మేజర్ న్యూస్ :-**మక్కువ పోలీస్ స్టేషనులో పరిధిలో 2018 వ సంవత్సరంలో నమోదైన జంట హత్యల నేరం కేసులో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్ష . వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి ఎస్.దామోదర రావు శిక్ష ఖరారు చేసినట్లు జిల్లా ఎస్పీఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మక్కువ మండలం, పాలికివలస గ్రామం నకు చెందిన పిర్యాది ఒమ్మి పైడిరాజు పై 2018 ఆరోనెల 18వ తేదీన మక్కువ పోలీస్ స్టేషన్ లో అదే గ్రామానికి చెందిన గిన్నిపల్లి సింహాద్రి గ్రామస్తులతో భూ వివాదంలో చిక్కుకున్నాడని, దీనిని ఫిర్యాదుదారుడి తండ్రి . గ్రామ పెద్దలు సామరస్యంగా పరిష్కరించుకున్నారని ఫిర్యాదుదారుడు ఒమ్మి పైడిరాజు ఒప్పందంతో అసంతృప్తి చెందిన నిందితుడు వారిని చంపేస్తానని బెదిరించాడని, ఫిర్యాదుదారుడి తల్లిదండ్రులు ఒమ్మి సోములు (55) . ఒమ్మి నారాయణమ్మ (50) తమ పొలంలో మేకలను మేపుతుండగా, నిందితుడు వారిపై దాడి చేసి, వారి తలలను కొట్టి, గొంతు కోసి చంపినట్లు మక్కువ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేయగా, అతని పిర్యాదు మేరకు మక్కువ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై కే.కృష్ణ ప్రసాద్ కేసు నమోదు చేశారని. అనంతరం అప్పటి సాలూరు రూరల్ సర్కిల్ సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ఈ కేసును దర్యాప్తు చేసి, నిందితుడు ని 20 తేదీ ఆరోనెల2018న అరెస్టు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్ష . వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ పార్వతీపురం రెండవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి ఎస్.దామోదర రావు సోమవారం నాడు ఈ తీర్పును వెల్లడించడం జరిగినట్లు తెలియజేశారు.

## సచివాలయం సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం



**బొబ్బిలి, జూలై 28 మేజర్ న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం లో గౌరవ కమిషనర్ ఎల్. రామలక్ష్మి టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు సంబంధించి వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ సెక్రటరీలు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమీక్ష సమావేశంలో గౌరవ కమిషనర్ మాట్లాడుతూ ప్లానింగ్ సెక్రటరీ అందరు ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు సచివాల పరిధిలో మీ యొక్క జాబ్ చార్ట్ ప్రకారం ఫీల్డ్ విజిట్ చేయవలసిందిగా ఆదేశించారు. సచివాలయ పరిధిలో రోడ్లు మరియు డ్రైన్లు ఎంకరోజ్మెంట్ చేసిన వారికి నోటీసులు జారీ చేసి వాటిని తొలగించవలసిందిగా ఆదేశించారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న అనాథరైజ్డ్ కన్స్ట్రక్షన్స్ నిలుపుదల చేసి వాటికి బిల్డింగ్ ప్లాన్స్ పెట్టుకునే విధంగా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లపై డెబ్రీస్ మరియు బిల్డింగ్ మెటీరియల్ ఉన్న ఎడల వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. రోడ్లు మధ్య స్తంభాలకు మరియు రోడ్లకు ఇరువైపులా ఉన్న హోర్డింగ్స్ కు పర్మిషన్ లేనట్లయితే వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు.

## ఆగస్టు 15 లోపల పట్టాలు ఇప్పించాలి

**మెంటాడ:- జులై 28, మేజర్ న్యూస్:-** గిరిజన హరిజన నిరుపేద కుటుంబాలకు చెందిన సాగు, పోడు, ఫారె స్టు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఆగస్టు 15 లోపు ఇప్పించాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్నప్పటికీ పలుమార్లు పట్టాలివ్వాలని అధికారులకు వినతులు సమర్పించిన ఫలితం శూన్యమే అయింది. అలాగే ఆంద్ర రిజర్వాయర్ భూ నిర్వాసితులకు చేపల సొసైటీ ఏర్పాటు చేసి ఆయన పేర్కొన్నారు. గత 25 ఏళ్లుగా ఫారెస్ట్, ఇనాం భూములు,కొండ పోరంబోకు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు పట్టాదారు పాస్ పుస్తకాలుఇవ్వాలని పలుమార్లు అధికారులకు వినతలు అందజేశారు. గుర్ల మినీ రిజర్వాయర్ కు నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం డిప్యూటీ తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి తామరపల్లి సోములు, ఇ సీతయ్య,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్ లేక అవస్థలు




**మెంటాడ, జూలై 28, మేజర్ న్యూస్ :-** ఇటీవల సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో భాగంగాఇతర సచివాలయాలలో విధులు నిర్వహించేందుకు వెళ్లిపోయారు. అందులో భాగంగానే మండల కేంద్రమైన మెంటాడలో డిజిటల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ బదిలీపై కైలాం సచివాలయంనకు వెళ్లారు. మెంటాడ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉంది. ఇక్కడకు సాలూరు మండలంనకు సంబంధించి బదిలీపై రావలసి ఉంది. ఇప్పటివరకు డిజిటల్ అసిస్టెంట్ జాయిన్ కాకపోవడంతో మండల కేంద్ర ప్రజలు నానా అవస్థలు, తిప్పలు పడుతున్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, చంద్రన్న పెళ్లి కానుక, మ్యూటేషన్లు, వివిధ రకాల పథకాల కొరకు సచివాలయంలో ఆన్ లైన్ చేసుకోవాల్సి ఉంది. ఇటువంటి పనులు చేసుకోవాలంటే డిజిటల్ అసిస్టెంట్ లేక గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధించినఉన్నత అధికారులు చొరవ తీసుకుని డిజిటల్ అసిస్టెంట్ నియామకం చేపట్టాలని మెంటాడ ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేటు ఫెర్టిలైజర్ డీలర్లపై
# స్పెషలాఫీసరు విచారణ.!



- **ముందే లీకైన ఎరువులు షాపుల తనిఖీ ప్రోగ్రాం.!**
- **సీజన్ లో నో స్టాక్ బోర్డుపై అనుమానాలు.!**
- **నిజాలు నిగ్గు తేల్చాలని రైతులు డిమాండ్.!**

**మెరకముడిదాం జూలై 28 మేజర్ న్యూస్:** జిల్లా పంచాయతీ అధికారి మరియు మెరక ముడిదాం మండల స్పెషలాఫీసరు అయిన డి వి మల్లిఖార్జున రావు మండలంలో గల ప్రైవేటు ఫెర్టిలైజర్ డీలర్లు షాపులను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. సోమవారం మండలం లో ప్రైవేటు పెర్టిలైజర్ డీలర్స్ షాపుల్లో డిపిఓ ఆకస్మిక తనిఖీకి వస్తున్నట్లు ముందుగానే ఉదయం ఆరు గంటలకే సమాచారం లీకైనట్లు తెలుస్తోంది. దీంతో సమయం ఇచ్చాం, సర్దుకుపోండి అన్నట్లుగా అధికారుల తీరు ఉండడంతో, పెద్ద, పెద్ద ఫెర్టిలైజర్స్ డీలర్స్ తనిఖీకి ముందుగానే జాగ్రత్త పడ్డారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ కారణంగానే తమ షాపుల్లో నో స్టాక్ బోర్డు పెట్టేసి అంతా సవ్యంగానే ఉన్నట్లు తనిఖీ అధికారికి లెక్కలు చూపించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. సీజన్ మధ్యలో నో స్టాక్ చూపించడంపైనా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తనిఖీకి డిపిఓ వస్తున్నట్లు సోమవారం ఉదయానికే పెర్టిలైజర్స్ డీలర్లు కు తెలిసిపోవడంతో డీలర్లు సరుకులు సరి చేసుకున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఆకస్మిక తనిఖీ ఎందుకు జరిగిందో, ఇతి మిద్దంగా తెలియకపోయినా, జిల్లా అధికారి ఆదేశాలు తోనే ఈ ఆకస్మిక తనిఖీ జరిగినట్లు తెలుస్తోంది. డి పి ఓ మండలంలో గర్భాం, చినబంటుపల్లి, బుదరాయవలస , మెరకముడిదాం గ్రామాల్లో గల నరసింహా ఫెర్టిలైజర్స్, శ్రీ లలితాదేవి ఫెర్టిలైజర్స్, గణేష్ ట్రేడర్స్, శ్రీరామ ట్రేడర్స్ లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వచ్చీ రాగానే ఉదయం 11 గంటల ప్రాంతంలో గర్భాం లో గల వెంకట నరసింహ ఫర్టిలైజర్ షాపుతో పాటు చినబంటుపల్లి , బుదరాయవలస ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయగా ఆ మూడింటిలో నో స్టాక్ బోర్డు కనిపించింది. ఎరువులు స్టాక్ లేనందున స్టాక్ బోర్డును పరిశీలించి ధరలు పట్టిక ఉందని డిపిఒ ఈ మూడు షాపుల పై సంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. అనంతరం మెరకముడిదాం మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న పెర్టిలైజర్ షాపును తనిఖీ చేసి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలియ వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు "మేజర్ న్యూస్" కు అందిన విషయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మండల స్పెషల్ ఆఫీసర్ డి వి మల్లికార్జునరావు గర్భాం, చినబంటుపల్లి బుదరాయవలస షాపుల తనిఖీలలో అంతా సుభిక్షంగా ఉందని కితాబు ఇవ్వగా, మెరకముడిదాం హెడ్ క్వార్టర్ లో ఉన్న చిన్నపాటి ఫెర్టిలైజర్ షాపుపై మాత్రం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ సరికి ఊరుకుంటున్నా! ఇకపై ఇలా జరిగితే ఊరుకునేది లేదని డిపిఓ డి వి మల్లికార్జునరావు అన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మెరకముడిదాం లో గల ఫెర్టిలైజర్ షాపును పక్కాగా లైసెన్స్ ఉండే డీలరు నడుపుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి ఎరువులను రైతులకు ఈ షాపు అందిస్తుందని మెజార్టీ రైతుల నుంచి వినిపించే మాటలు. అయినా ఈ చిన్నపాటి ఎరువుల షాపే స్పెషలాఫీసరు ఆగ్రహానికి గురవ్వడం అంతు పట్టని విషయం. ఈ షాపు కనుక లేకపోతే 1/2 కేజీ, కేజీ ఎరువు కావాలంటే ఈ చిన్న షాపుల్లో తప్ప వేరొక దగ్గర దొరికే అవకాశం లేదని రైతులు తమ మనసులో మాటను వెల్లబుచ్చుతున్నారు. ఈ చిన్న షాపుపైనే సదరు విచారణ అధికారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంపై ఆ షాపు యజమాని తీవ్ర "మనస్థాపన" చెందినట్లు సమాచారం. దీంతో తమ "లైసెన్స్ ను రద్దు" పరచుకునేందుకు సిద్ధపడినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలియ వచ్చింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రావణి తేజ పాల్గొన్నారు.

## కూటమిది హంసల పాలన.... వైసీపీది కాకుల గోల:కళా



**చీపురుపల్లి జులై 28 మేజర్ న్యూస్:** తమ ప్రభుత్వానిది హంసల మాదిరిగా పాలన సాగుతుందని వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక గ్రామాల్లో పర్యటిస్తూ కాకులు మాదిరిగా గోల చేస్తున్నారని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైసీపీ నిర్వహిస్తున్న కార్యక్రమంపై ఆయన పై విధంగా స్పందించారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సంక్షోభంలోకి నెట్టి విధ్వంసకర పాలన సాగించిన విషయాన్ని గుర్తు చేసారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి పై దృష్టి సారిస్తుందన్నారు. 1982లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అధికారం చేపట్టిన తర్వాత కూడు, గూడు, బట్ట ప్రతి పేదవానికి అందజేసి అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పాలనలో గ్రామాల వారీగా ప్రజల కళ్ళలో అదే ఆనందం కనిపిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు . అనకాపల్లి వద్ద గ్రీన్ ఎనర్జీ ఏర్పాటుతోపాటు పారిశ్రామికంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. ఉత్తరాంధ్రలో విశాఖపట్నంను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాజకీయంగా కూడా ఎంతోమందికి ఉన్నత పదవులను అందజేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఉత్తరాంధ్ర నాయకులుగా గుర్తింపు పొందిన అశోక్ గజపతిరాజు లాంటి నాయకులకు గోవా రాష్ట్ర గవర్నర్ పదవిని కట్టబెట్టి ఉత్తరాంధ్ర ప్రాంతానికి తగిన గుర్తింపునిచ్చారన్నారు. కూటమి హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అన్నింటిలో ఒక్క పథకం మాత్రమే మిగిలిందని మిగిలినవన్నీ అమలు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. చీపురుపల్లి ఆర్ఇసిఎస్ కు సంబంధించి సుప్రీంకోర్టులో వాజ్యం ఉన్నందున కొంత ఆటంకం ఏర్పడిందన్నారు. చంద్రబాబు నాయుడు సారాధ్యంలో ఆర్ఈసిఎస్ హామీ త్వరలోనే పూర్తికానున్నదన్నారు. ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ పదవి భర్తీ అయిన వెంటనే ఆర్ ఈ సి ఎస్ పై నిర్ణయం ఉంటుందని స్పష్టం చేసారు. తనకు మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నలకు నో కామెంట్ అంటూ సమాధానం ఇచ్చారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రౌతు కాము నాయుడు, ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలి



**చీపురుపల్లి జులై 28 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమ పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, శ్రీ కనక మహాలక్ష్మి ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు కోరారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామాంజనేయ కాలనీ, సంత మార్కెట్ ప్రాంతాల్లో సోమవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్బంగా సంక్షేమ పథకాలు అందినది లేనిది తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణ రావు, ఆర్ కె ఎమ్, గడే సన్యాసప్పల నాయుడు, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బూర్జలో బాబు ష్యూరిటీ మోసం పక్కా గ్యారెంటీ



**సీతానగరం జులై 28 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో సీతానగరం మండలం, బూర్జ గ్రామంలో ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం 14నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడగగా ఏమీ అందలేదు అని, ఏపదకమూ రాక తామంతా చాలా ఇబ్బందుల్లో ఉన్నామని వాపోయారు, మన ప్రజల పక్షాన నిలిచి, మీ తరుపున పోరాడి మీకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని మీ వద్దకు పంపించి మీ తరఫున పోరాడి మీకు ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మీకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగినది అని అందుకే ఈరోజు నేను మా నాయకులు అంతా మీ ఇల్లవద్దకు రావడం జరిగినది అని ఇకనైనా చంద్రబాబు మోసాలను గుర్తిరిగి భవిష్యత్తులో మళ్లీ చంద్రబాబు చేతిలో మోసపోకుండా ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రజల సమీక్షలో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ఇంటింటికి వంచన చేసింది అని, మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, ఎంపీపీ బలగ రవనమ్మ, కురమాన శ్రీనివాసరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బుడితి గౌరీ నాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శులు బుడితి ముకుంద, బంకూరి శంకరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు అధికారి నారాయణరావు, బొన్నాడ తిరుపతిరావు, అల్లు తిరుపతిరావు, బల్ల జగన్నాధం, ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు , మండల పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంధాలయం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ గా రౌతు నియమకం



**బొబ్బిలి, జూలై 28: మేజర్ న్యూస్:** రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ గా బొబ్బిలి పట్టణానికి చెందిన ప్రముఖ కాపు నాయకుడు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు రౌతు రామ్మూర్తి నాయుడు రాష్ట్ర గ్రంథాలయ శాఖ సభ్యుడిగా నియమితులయ్యారు ఈయన గతంలో ఎన్జీవో నాయకుడిగా పని చేశారు. ఏపి ఎన్జీవో నాయకుడిగా రాష్ట్రంలోని అనేక మంది ముఖ్యమంత్రి తోనూ, ఆర్థిక శాఖ శాఖ ఇతర మంత్రులతో చర్చించి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను, వారికి రావలసిన ఆర్థిక సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలోనే ఉత్తమ నాయకుడిగా ప్రభుత్వ ఉద్యోగులతో సత్సంబంధాలు కలిగి ఉంది. ఆయనను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు ( బేబీ నాయనా) రాష్ట్ర గ్రంథాలయ సభ్యుడిగా రౌతు రామ్మూర్తి నాయుడుని నియమించడంతో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు, రామ్మూర్తి నాయుడు సొంత గ్రామ జగన్నాధపురం గ్రామ ప్రజలు ఆనంద ఉత్సవాల్లో మునిగిపోయారు. ఆయనకు ఈ పదవ రావడం పట్ల బొబ్బిలి నియోజకవర్గం లోని కాపు సంఘాలు సంబరాలు చేసుకుంటున్నాయి. రామ్మూర్తి నాయుడు కు ఈ పదవి రావడానికి కారణమైన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనా కి అన్ని వర్గాలు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు



**రామభద్రపురం, జూలై 28 (. మేజర్. న్యూస్:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నారాయణరావు సూచించారు. మండల పరిధిలోని ఇట్లామామిడిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజలు ఎక్కువగా సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే గంజాయి తదితర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోరారు. మహిళలపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యంతాగి వాహనాలు నడిపిన వారిపై పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని, ఈ కేసులో ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## పిడిఎస్ బియ్యం వేలం

**బొబ్బిలి, జూలై 28: మేజర్ న్యూస్:** అక్రమంగా పట్టుబడిన పిడిఎస్ బియ్యం తహాసీల్దార్ ఎం శ్రీను ఆదేశాల మేరకు వేలం వేయడం జరుగుతుందని డిటి రెడ్డి సాయి కృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న ఉదయం 11 గంటలకు వేలం వేయడం జరుగుతుంది. వేలం పాట లో పాల్గొన్నవారు ముందు గా 2 వేల రూపాయలు ధారావత్తు చెల్లించి వేలం పాట లో పాల్గొనాలని చెప్పారు. సుమారు 120.45 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం బొబ్బిలి, తెర్లాం మండలం పాయింట్ వద్ద ఉన్నాయని తెలిపారు.

## నిరుద్యోగులను నిలువునా ముంచిన కూటమి



**చీపురుపల్లి జులై 28 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నిలువునా ముంచిందని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ విమర్శించారు. మండలంలోని పత్తికాయవలస గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తోపాటు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంత్, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలు నాయుడు, నియోజకవర్గం యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసపూరిత హామీలను వివరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు అవుతున్న విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ రాలేదని, అలాగే నిరుద్యోగులకు సవత్సరానికి 4 లక్షల ఉద్యోగాలు లేదా రూ.3 వేలు నిరుద్యోగ భృతి 12 నెలలు గడిచినా ఇవ్వకపోవడంతో ఒక్కొక్కరికి రూ.36 వేలు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం బాకీ పడిందన్నారు. రైతాంగానికి ఎరువులు, విత్తనాలు సరిగా అందడం లేదని, రాష్ట్రంలో జరుగుతున్న మోసాలను తెలియజేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రైతుల తరపున వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పోరాటాలను వివరించి రైతులకు వైసీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సూపర్‌సిక్స్ హామీలు మాటల్లోనే గానీ చేతల్లో అమలు కాలేదన్నారు. చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోయామంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కొంచాడ శ్రీనివాస కుమార్, రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దన్నా న జనార్ధన్, నియోజకవర్గం వాలంటీర్ విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, నియోజకవర్గం మేధావి విభాగం అధ్యక్షులు ఎమ్ వి ఎస్ ఎన్ రాజు, మాజీ సర్పంచ్ ధన్నాన పద్మావతి, కర్రోతు ప్రసాద్, సుంకరి శేఖర్ గుప్తా, వెంకీ, గణేష్, రమణ, రామారావు పాల్గొన్నారు.

## జన సైనికులు ప్రజలతో మమేకం కావాలి

### జనసేన ఎమ్మెల్సీ నాగేంద్రబాబు



**విశాఖపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు, పార్టీ పటిష్టతకు జనసేన నాయకులు అవిరల కృషి చేయాలని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె. నాగేంద్రబాబు కోరారు. విశాఖలో పార్టీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఆరుగురు నవ వధువులకు బంగారు తాళి బొట్లు, పుష్పవతి అయిన ఒక అమ్మాయికి వెండి పట్టీలు, పట్టు వస్త్రాలను నాగేంద్రబాబు చేతుల మీదుగా అందజేశారు. కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కందుల నాగరాజు నేతృత్వంలో 30వ వార్డుకు చెందిన సిహెచ్ జయ చంద్రిక, 35వ వార్డుకు చెందిన కే. మేఘన, 34వ వార్డుకు చెందిన డి. శ్రీవల్లి, 32వ వార్డుకు చెందిన బి. లక్ష్మి, కే జోన్నా, 39 వ వార్డుకు చెందిన ఆర్.లతకు బంగారు తాళిబొట్లు, పట్టు వస్త్రాలు, వెండి పట్టిలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ భవిష్యత్తు జనసేన పార్టీ డే అని అభివర్ణించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. డాక్టర్ కందుల నాగరాజు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. జనసేన పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ కూడా ప్రజలను నేరుగా కలవాలని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. పార్టీ కోసం జస్టించి పనిచేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జనసేన పార్టీ నాయకులు కూన తాతారావు, విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, అలాగే ఇతర వార్డుల కార్పొరేటర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాన్ లేదు యాక్షన్ ఏది..

### జోన్8లో విచ్చలవిడిగా అనాధికారిక నిర్మాణాలు

### ప్లానింగ్ అధికారులకు తెలిసే జరుగుతున్నాయి అంటున్న ప్రజలు



**పెందుర్తి, జూలై 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్8,97వార్డ్ పెందుర్తి సచివాలయం సంఖ్య 507లో నిబంధనలకు విరుద్ధంగా అణాధికారిక నిర్మాణం జరిగింది ఈ నిర్మాణానికి ఎటువంటి ప్లాన్ లేనప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు ఈ నిర్మాణానికి ఏసిపి టిపిఓ ప్లానింగ్ సెక్రటరీ సహకరిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు జోనైట్ లోనే అధిక సంఖ్యలో జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జీవీఎంసీ కమిషనర్ జోనెట్లో జరుగుతున్న అవినీతి నిర్మాణాలపై దర్యాప్తు జరిపి సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కమిషనర్ను కోరుతున్నారు

## వృద్ధుల ఆరోగ్య బీమాలో కొరత

### – ఎల్ వి ప్రసాద్ వైద్య నిపుణులు బ్రిజేష్ టక్కర్



**ఆరిలోవ, జూలై 28, మేజర్‌న్యూస్ :** లాన్సెట్ అనేది ప్రపంచ ప్రఖ్యాత వైద్య పత్రిక. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులు పరిశోధకులు క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) శస్త్ర చికిత్స చేయించుకున్న ప్రతి 20 మంది వృద్ధులలో కేవలం ముగ్గురు మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నట్లు వెల్లడించినది. ఆరోగ్య బీమా తగినంత కవరేజ్ ఉన్నప్పుడు మాత్రమే మెరుగైన చికిత్సలు ద్వారా మంచి దృష్టి ఫలితాలను అందించుటకు వీలవుతుందని ఈ పత్రిక తమ అధ్యయనంలో తెలిపింది. ఇటీవల ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం కవరేజ్ ఉన్నప్పటికీ 80 ఏళ్ళు పైబడిన వారు బీమా తీసుకోవటంలో అశ్రద్ధ కనపరుస్తున్నట్లు ఈ అధ్యయనం వెల్లడించినది ఆయుష్మాన్ వంటి , ప్రభుత్వ బీమా పథకాలు సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆరోగ్య సమానత్వం సాధించుటలో కీలకమని" ఈ అధ్యయన రచయితలలో ఒకరైన డాక్టర్ రాజ్ నారాయణ్ పేర్కొన్నారు. తగినంత బీమా కవరేజ్ ఉంటే సకాలంలో ఆరోగ్య సంరక్ష పొందే అవకాశం ఉంటుందని అన్నారు. జాతీయ ఆరోగ్య విధానం ఆర్థిక అభద్రతకు గురయ్యే చాల మందికి బీమా కల్పించాలి. ఇది వారి ఆరోగ్య ఖర్చుల భారాన్ని తగ్గించే అవకాశం కల్పిస్తుంది" అని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల కన్సల్టెంట్ నేత్ర వైద్యులు డాక్టర్ బ్రిజేష్ టక్కర్ పేర్కొన్నారు. సమాచారం కొరకు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ను సంప్రదించాలన్నారు.

## లయన్స్ క్లబ్ భీమిలి సెంటీనియల్ పరంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తాం

### క్లబ్ ప్రెసిడెంట్ లయన్ టీ.వి.ఎస్ నాయుడు





**భీమునిపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ భీమిలి సెంటీనియల్ పరంగా విస్తృతంగా ప్రజలకు అవసరమైన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రెసిడెంట్ లయన్ టీ. వి ఎస్ నాయుడు చెప్పారు. ముఖ్యంగా చక్కెర వ్యాధి విషయములో ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపడతామని ఆయన వివరించారు. ఆదివారం రాత్రి నేషనల్ హైవే ఫంక్షన్ హాలులో జరిగిన క్లబ్ సమావేశంలో క్లబ్ ప్రెసిడెంట్ గా టి.వి.ఎస్.నాయుడుని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ క్లబ్ పరంగా ప్రజలుకు ఉపయోగపడే పనులు చేపట్టి జిల్లాలో ఆదర్శవంతంగా నిలుపుతామని చెప్పారు. క్లబ్ కారదర్శిగా జి.శ్రీనివాసరావు .కోశాధికారిగా కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి (శ్రీరామ్) ఎంపికచేశారు .క్లబ్ లో నూతన సభ్యులుగా థామస్ , బోండా కిరణ్ కుమార్, గుగ్గిళ్ళ పార్వతీశం లను ఆహ్వానించారు. నూతన కమిటీ సభ్యులుచే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోట మల్లికార్జును ఆధ్వర్యంలో జిల్లా నుంచి వచ్చిన డి.రాఘవేంద్రరావు, పడాల ఆనందకుమార్, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి( బాబ్జి) నిర్వహించిచారు . ఈ సందర్భంగా భీమిలి జి .వి .ఎం .సి పాఠశాల గ్రంథాలయానికి రు. 10,000/–లు విలువైన పుస్తకాలు లయన్స్ క్లబ్ పరంగా అందించారు. నూతనంగా ఎంపికైన నాయుడు కార్యవర్గం ను అబిమానులు సత్కరించారు. ఈ %శ్రీ%కార్యక్రమంలో అక్రమాని రామునాయుడు, కోట పద్మ రాణి, మల్లికార్జునరావు , మాజీ ప్రెసిడెంట్ సత్యనారాయణ,అసరుద్దీన్, అక్రమాని కొండబాబు, చాగంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని సాగనంపాలి



**అక్కయ్యపాలెం, జూలై 28, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు స్థాయి 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం 14 వ వార్డులో కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని సాగనంపడానికి రోజులు దగ్గరపడ్డాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిసారీ మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నాడని, ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకే బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం ప్రతి వార్డు లో నిర్వహిస్తున్నామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినవన్నీ నెరవేర్చారని ప్రజల గడపకే సంక్షేమ పథకాలు చేరవేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. పథకాలు మళ్లీ అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో వివరించి , కూటమి ప్రభుత్వము అమలకాని హామీలు ఇచ్చిన బాబు షూరిటీ – మోసం గ్యారంటీ పేరుతో ఉన్న కరపత్రాన్ని పార్టీ నాయకులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బళ్ల శ్రీనివాస్ రావు,అధికార ప్రతినిధి శ్రీమతి మంచ మల్లీశ్వరి, మాజీ కార్పొరేటర్ ముమ్వల పోలారావు,వార్డు సీనియర్ నాయకులు,జగన్నాథ రెడ్డి. కోడూరి సత్యనారాయణ,రాజకుమారి, నవీన్,వెంకి,గ్రామ సభ్యులు, కార్యకర్తలు,బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## టిటిడి మాజీ చైర్మన్ దంపతులకు వివాహ ఆహ్వాన పత్రికను అందచేసిన అవంతి దంపతులు



**భీమునిపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమారుడు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరవ్వాలని సోమవారం టిటిడి మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి దంపతులకు ఆయన గృహంలో వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరి, మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, శ్రావణ్ కుమార్. సుబ్బారెడ్డి దంపతులు నందీష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణాపురం ప్రభుత్వ కాలనీలో అక్రమాలు అరికట్టండి





**పద్మనాభం, జూలై 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని కృష్ణాపురం పంచాయతీ జగనన్న కాలనీ సర్వే నంబర్ 60/1 లో దారిద్ర రేఖ దిగువనున్న కుటుంబాలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల లే అవుట్ లలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కృష్ణాపురం గ్రామ మహిళ కంటుబోతు సత్యవతి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు.సర్వే నెంబర్ 60 /1 లో నకిలీ పత్రాలు సృష్టించి స్థానిక నాయకుల అండదండలతో వేరొక పంచాయతీకి చెందిన వ్యక్తి అక్రమ కట్టడం నిర్మించాడు.అయితే గతంలో ఈ అక్రమ కట్టడం నిర్మాణం స్థలాన్ని రెవెన్యూ అధికారులు కృష్ణాపురం గ్రామానికి చెందిన సురాల దుర్గాభవాని పేరున పట్టా నెంబర్ 54 కేటాయిస్తూ మంజూరు చేశారు.ఈ పట్టాను ఏదో ఒక పంచాయతీ వ్యక్తి కొనుగోలు చేసి,ఆ స్థానంలో కాకుండా ఇప్పుడు పట్టా నెంబర్ 276 లో అధికారులు అండదండలతో అక్రమ నిర్మాణం చేశారు.ఈ సంఘటనపై ఈ ఏడాది ఏప్రిల్ 21 న స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు కి కంటుబోతు సత్యవతి ఫిర్యాదు చేయగా విచారణలో ఉందని రెవెన్యూ అధికారులు చెప్పడమే తప్ప అక్రమ కట్టడాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె జిల్లా కలెక్టర్ కి స్పందనలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కృష్ణాపురం జగనన్న కాలనీలో అక్రమ కట్టడాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కంటుబోతు సత్యవతి జిల్లా కలెక్టర్ ను కోరారు.

## బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ఘటనలో యువకుడు మృతి





**ఆనందపురం, జూలై 28, మేజర్ న్యూస్:** ఆనందపురం మండలంలోని గిడిజాల సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. వివరాల లోకి వెళితే పెందుర్తి మండలం వేపగుంటలోని ముత్యమాంబ కాలనీకి చెందిన మామిడి ప్రదీప్ కుమార్ అలియాస్ పండు (25) మోటార్ సైకిల్‌పై పద్మనాభం నుండి నేలకుండిల వైపు వస్తుండగా, గిడిజాల వద్ద అతని వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొంది.

ఈ ఘటనలో ప్రదీప్ కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మరణించాడు. ప్రదీప్ మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో కాంట్రాక్ట్ బేసిస్‌పై మెకానిక్‌గా పనిచేస్తున్నాడు సమాచారం అందుకున్న ఆనందపురం సీఐ వాసునాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐ శివ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు తండ్రి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మాజీ మంత్రి అవంతి కుమారుని పెండ్లి పిలుపు



**పద్మనాభం, జులై 28, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి మాజీ భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు కుమారుడు నందీస్ పెండ్లి పిలుపు కార్యక్రమంలో భాగంగా పద్మనాభ మండలంలోని ప్రతి పంచాయతీలో ఉన్న నాయకులకు అభిమానులకు మొత్తం శెట్టి మహేష్ పెండ్లి పిలుపు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ముత్తం శెట్టి మహేష్ తో పాటు స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మండలంలోని స్థానిక నేతలు మరియు అభిమానులు ముత్తం శెట్టి మహేష్ ని కలుసుకొని అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి వారి గ్రామానికి వారి ఇంటికి వెళ్లి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరుగుతూ ఉన్నదని అన్నారు.

## 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం

### భీమిలి ఎమ్మెల్యే గంటా



**పద్మనాభం, జులై 28, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 25 లక్షల మంది విద్యార్థులకు అదనంగా తల్లికి వందనం పథకం అందించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఇంటికి ఒక్కరు చొప్పున వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికి అమ్మ ఒడి ఇవ్వగా.. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వాలనే సత్సంకల్పంతో 67 లక్షల మందికి అందించడం జరిగిందని ఆయన వివరించారు. పద్మనాభం మండలం తునివలస గ్రామంలో సోమవారం ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కంటే ధనిక రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ రూ.700 నుంచి రూ.2 వేల పెన్షన్ మాత్రమే ఇస్తుండగా.. పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.4 వేల నుంచి రూ.15 వేల చొప్పున చొప్పున పెన్షన్లు అందిస్తుండడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఆగస్టు 15 నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 2014 - 19 లో ఎమ్మెల్యేగా.. మంత్రిగా.. రూ. 4,700 కోట్లతో భీమిలిలో చేసిన అభివృద్ధి మళ్లీ కావాలని కోరుకుని ప్రజలు 93 వేల భారీ మెజారిటీ ఇచ్చారని.. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఏడాదిలో 80 శాతం హామీలను నెరవేర్చిన ధైర్యంతో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఇంటింటికి వెళ్లగలుగుతున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు ఇళ్ల స్థలాల కోసం 7 ఎకరాలను సేకరించామని, రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని తెలిపారు. గ్రామంలో రూ.15 లక్షలతో ప్రతిపాదించిన రోడ్డు, డ్రెయిన్ కు ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన చేశారు. అనంతరం వృద్ధులకు 5 కేజీల చొప్పున ఉచిత బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం విజయకుమార్, తహశీల్దార్ కె ఆనంద్ కుమార్, తునివలస సర్పంచ్ ఆర్.ఎస్.ఎ.ఎన్. మూర్తి, మండల టీడీపీ మండల అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, మొకర అప్పలనాయుడు (అన్నమయ్య), పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, కంటుభుక్త వెంకటలక్ష్మి, ఎం.నందీశ్వరరావు, మహేష్, కంటుబోతు ఎర్రి నాయుడు కురుమిన లీలావతి, నందిని, కాళ్ళ సత్యనారాయణ, పావని, ఆవాల గంగరాజు, గాడు వెంకటప్పడు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, పాండ్రంగి అప్పలరాజు, శ్రీకాంత్ రాజు, గాడు తాతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నూరుపాలెం తీడ... తోటకూర పాలెం రహదారికి మహర్దశ

### :కొణతాల రామకృష్ణ కృషితో 5.3 కి.మీ. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 28, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలు గల కసింకోట మండలం పరిధిలోని కన్నూరుపాలెం..నుండి తీడ..నుండి తోటకూర పాలెం వరకు సుమారు 5.3 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషి ఫలితంగా నిధులు మంజూరయ్యాయి. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో భాగంగా ఈ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 60% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు సమకూర్చనున్నాయి. మొత్తం మూడు కోట్ల 82 లక్షల రూపాయలు నిర్మాణానికి, అదనంగా 22 లక్షల 83 వేల రూపాయలు నిర్వహణ నిమిత్తం మంజూరయ్యాయి. కసింకోట మండలంలోని కుటమీ నాయకులు, స్థానిక ప్రజలు ఈ గ్రామాలకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించమని కొణతాల రామకృష్ణ ని అభ్యర్థించారు. వారి విజ్ఞప్తి మేరకు, కన్నూరుపాలెం. తీడ.. తోటకూర పాలెం వరకు వరకు ఈ 5.3 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి కొణతాల రామకృష్ణ నిధులు మంజూరు చేయించారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు. గత నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో కోటి రూపాయల నిధులతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైన విషయం తెలిసిందే. ప్రస్తుతం మంజూరైన ఈ నిధులతో మిగిలిన రహదారి పనులు పూర్తి చేయబడతాయని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## అక్రమాలకు పాల్పడుతున్న రాంకీ సంస్థనుఫార్మాసిటీ డెవలపర్‌గా తొలగించాలి

### కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సిపిఎం నేతలు

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 28, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మాసిటీలోని డెవలపర్‌గా ఉన్న రాంకీ యాజమాన్యం కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రోజెక్టు (సిడబ్ల్యుఎంపీ) లో ఫార్మా ఘన వ్యర్థపదార్థాలను నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధం అంటూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. రాంకీకి ఉన్న ల్యాండ్ ఫిల్ నిండిపోతే సిడబ్ల్యుఎంపీ లోనే అక్రమంగా వేలాది టన్నులు వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచడం వలన సమీపంలో ఉన్న గ్రామాలు పరవాడ, తానాం గ్రామాలు మరింత కాలుష్యాన్ని గురవుతున్నాయినీ. దీనికి తోడు రాంకీ యాజమాన్యం ఇప్పటికే సమీపంలో ఉన్న చెరువులు ఊర చెరువు, పెద్ద చెరువు, సన్యాసి చెరువు, మొల్లోడుగెడ్డల్లోకి వ్యర్థ రసానికి జలాలను విడుదల చేస్తుంది. ఈ అక్రమాలపై, కాలుష్య నియత్రణపై నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిచడంతో ఇప్పటికే నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు కూడా వేయడం జరిగింది. ఇది విచారణలో ఉంటుండగానే రాంకీ యాజమాన్యం భరితెగించి తన ఇష్టానుసారంగా ఫార్మాసీటీని, పరిసర గ్రామాల ప్రజల జీవితాలతో ఆటలాడుతోంది. దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యంత ప్రమాదకరమైన ఘన వ్యర్థాలను ల్యాండ్ ఫీల్డ్ లో మాత్రమే నిలవంచవలసింది పోయి గతంలో ల్యాండ్ ఫీల్డ్ కోసం కేటాయించిన స్థలం ల్యాండ్ ఫీల్డ్ పనికిరాదని ప్రభుత్వం నుండి అనుమతులు నిరాకరిస్తే అదే స్థలంలో ఈ కాలంలో రాంకీ యాజమాన్యం అక్రమంగా ఘన వ్యర్థాలను నిల్వ ఉంచే ప్రక్రియ చేపట్టడం దుర్మార్గమని అన్నారు. కాలుష్యనియత్రణ మండలి అధికారులు రాంకీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా, రాంకీ యాజమాన్యం పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదన్నారు. రాంకీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు లేఖలో కోరారు . ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థులు



**పాయకరావుపేట, జూలై 28, మేజర్‌న్యూస్:** వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్,కరీంనగర్, తెలంగాణా లో ఈ నెల 25వ తేదీ నుండి 27 వరకు జరిగిన సి.బి.ఎస్.ఈ క్లస్టర్ - VII కబడ్డీ పోటీల నందు అండర్ -14 మరియు అండర్ -19 విభాగాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ స్థానం లో నిలిచి బంగారు పతకాలు సాధించారు.ఒక్కొక్క జట్టు 10000/- నగదు బహుమతిని పొందడమే కాకుండా సెప్టెంబర్ 13 తేదీ నుండి 16 వరకు నారాయణ వరల్డ్ స్కూల్ జముహార్ బీహార్ నందు జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సి.బి.ఎస్.ఈ క్లస్టర్ - VII కబడ్డీ పోటీల నందు అండర్ -19 విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ప్రధమ స్థానంలో నిలుస్తున్నారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్.వి.వి.ఎస మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ఎమ్.అపర్ణ,కోచ్ లక్ష్మణ్,చినరాజు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## జాతీయస్థాయి బోసి బాల్ గేమ్ పోటీలలో రాష్ట్రానికి మూడు మెడల్స్



**రావికమతం, జులై 28, మేజర్‌న్యూస్:** స్పెషల్ ఒలంపిక్ భారత్ జాతీయస్థాయిలో నిర్వహించిన బోసి బాల్ గేమ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన దివ్యాంగ విద్యార్థులు మూడు పతకాలు ను సాధించారు. ఈనెల 24 నుంచి 28 వరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రం బిలాస్పూర్ లో 24 రాష్ట్రాలు కు చెందిన దివ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. మన రాష్ట్ర సమగ్ర శిక్ష ఆదేశాలతో ఆరుగురు క్రీడాకారులు ఈ పోటీలకు ఎంపికయ్యారు. రావికమతం మండలం మేడివాడ ప్రత్యేక ఉపాధ్యాయుడు బొడ్డు మహాలక్ష్మి నాయుడును కోచ్ గా నియమించి క్రీడాకారులు తీసుకెళ్లే బాధ్యత కూడ అప్పగించారు. మూడు రోజులపాటు విజయవాడలో మన రాష్ట్రం నుంచి ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు మహాలక్ష్మి నాయుడు తర్ఫీదు ఇచ్చి పోటీలకు తీసుకెళ్లారు. దీనిలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన తన్మయ శ్రీదేవి గోల్డ్ మెడల్ సాధించగా, గుంటూరుకు చెందిన చరణ్ తేజ కాకినాడకు చెందిన పోలరాజు లు ఇరువురు సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు, విజయనగరం జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థి తొషిని కాంస్య పథకం దక్కించుకున్నారు. వీరికి స్పెషల్ ఒలంపిక్ భారత్ నిర్వాహకులు రాజశేఖర్ అవార్డులు తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరితోపాటు రావికమతం మండలానికి చెందిన నక్కరాజు బాల సరస్వతి నాలుగో స్థానం లో నిలవడంతో ప్రత్యేక ప్రశంసా పత్రం అందజేశారు. ఈ పోటీలలో క్రీడాకారులు మెరుగైన ఆట తీరు ప్రదర్శించినందుకు కోచ్ బొడ్డు మహాలక్ష్మి నాయుడుకు కూడా నిర్వాహకులు ప్రశంసా పత్రం అందజేశారు.

## రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావును కలిసి ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, జులై 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం ఎస్ ఎమ్ ఈ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావును విశాఖపట్నంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి నియోజవర్గ సమస్యలపై వివరించారు. స్థానిక ఏపీ ఎస్సీ జడ్ లో మరిన్ని పరిశ్రమలు స్థాపించి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికంగా నష్టపోయిన యువ పరిశ్రమ యాత్రలను ఆదుకోవాలని ఆయన కోరారు.

## చిక్కాల రామరావును శాలువాతో సత్కరించిన జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు సుజాత



**పాయకరావుపేట, జులై 28, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చిక్కాల రామారావును జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కోచార సుందర లత,సింహాచలం దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ జనపరెడ్డి శేషారత్నం,అడపా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్



**అచ్చుతాపురం, జులై 28, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం నుండి ఎలమంచిలి రూట్ లో వెళ్తున్న సరుకులు తరలించే టాటా మ్యాజిక్ లో ప్రయాణికులు చూసి సిఐ నమ్మి గణేష్ ఆశ్చర్యపోయారు వెంటనే వాహనాన్ని ఆపి 27 మంది ప్రయాణికులను దించి వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు పూడిమడక సముద్ర స్నానం ముగించుకొని పంచదారల స్నానానికి వెళ్తున్నామని ప్రయాణికులు తెలిపారు వాహనదారులు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

## యనమల రామకృష్ణను కలిసిన దేవవరపు రాజబాబు.



**పాయకరావుపేట, జూలై 28, మేజర్‌న్యూస్:** మాజీ ఆర్థికమంత్రి వర్యులు యనమల రామకృష్ణను దేవవరపు రాజబాబు మర్యాదపూర్వకంగా కలిసి పాల్తేరు గ్రామానికి పుష్కర కాలువ ద్వారా నీరు అందించాలని వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ చైర్మన్ గా ఇటీవలే నియమితులైన దేవవరపు రాజబాబుకు యనమల రామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలి

### - తహసీల్దార్‌కు ఏఐటీయూసీ వినతి



**దేవరాపల్లి, జులై 28, మేజర్‌న్యూస్:** జీవో నెంబర్ 1217 రద్దు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర రావు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 46 వేల క్లైమూలను పరిష్కరించి నిధులు మంజూరు చేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాల సౌకర్యాలు అందించాలి. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిత్యం కల్పించాలన్నారు. లేబర్ కార్యాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని, కొత్త గుర్తింపు కార్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘాలతో వెంటనే మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తెలుసుకోవాలని, 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు లెక్కల లక్ష్మి, తాపీ మేస్త్రి సంఘం నాయకులు కర్రీ శ్రీనివాసరావు, సుందర్ రావు, పిల్ల చిన్నప్పరావు, జాన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బాబు మోసాలను ప్రజలకు చెప్పండి

- మండలంలో మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన
- ప్రజా సేవముసుగులో ఎమ్మెల్యే
- అవినీతి అక్రమాలు
- బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ
- కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిలుపు





**కొత్తూరు, జులై 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం లో నివగాం, కుద్దిగాం , పొనుటూరు, మాతల, గ్రామాల్లో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సుడిగాలి పర్యటన జరిపారు. ఈ పర్యటన లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.తెలుగుదేశం పార్టీకి ఆదరణ ఉన్న గ్రామాల్లో రెడ్డి శాంతికి ఘన స్వాగతం లభించింది.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకానికి సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి మోసం చేసి అధికారంలోనికి వచ్చిన కూటమి భాగస్వామ్య ముఖ్యమంత్రి చంద్రబాబు కు బుద్ధి చెప్పాలని ఆమె ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఎంత మంది పిల్లలు ఉన్న తల్లికివందనం ఇస్తామని హామీఇచ్చి పథకం అమలు చేసేటప్పటికి కొత్త నిభందనలు తీసుకువచ్చి నానా కోర్రీలు వేసి లబ్ధిదారులు సంఖ్య గణనీయంగా తగ్గిపోయారని ఆమె అన్నారు. పాతపట్నం లో ఆరాచక పాలన సాగుతోందని ఆమె ఆరోపించారు. నియోజకవర్గం లో జరుగుతున్న అక్రమాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్త , నాయకులు పైన ఉందని అన్నారు. సూపర్ సిక్స్ హామీతో ప్రజలు మోసపోయి విసిగిపోయార ని అన్నారు.కూటమి అధికారం లోనికి వచ్చి ఏడాది పూర్తయినా ప్రజలకిచ్చినవ ఒక్క హామీ కూడ చిత్త శుద్ధి తో అమలు చేయాలని లక్ష్యం కన్పించడం లేదన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటే పర్యటన లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి విశేష ఆదరణ లభించడం గమనార్హం. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షు లు చింతాడ సూర్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గండి వలస ఆనందరావు యంపిపి సవర సావిత్రి, జడ్పిటిసి సభ్యురాలు కామక భాగ్యవతి ,టంకాల రమణారావు, గిరి,ఆగతముడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి



**ఆమదాలవలస, జూలై 28, మేజర్‌న్యూస్:** దూసి - పొందూరు రైల్వే స్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు జిఆర్పి ఎస్ఐ ఎం.మధుసూదనరావు సోమవారం తెలియజేశారు. మృతుని వయస్సు 65 ఏళ్లు ఉండి, షర్టు, లుంగీ ధరించి ఉన్నారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 9493474582 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**ఆమదాలవలస, జూలై 28, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర అభివృద్ధి, నేతలను ప్రోత్సహించి వారికి సముచిత స్థానం కల్పించడం టిడిపితోనే సాధ్యమని టీడీపీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజును గవర్నర్ పదవికి ఎంపిక చేయటం నిదర్శనం అన్నారు. నీతి నిజాయితీలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలు దారా దత్తం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధతతో విశేష సేవలు అందించిన అతనికి గవర్నర్ పదవి దక్కేలా చేయడం ఉత్తరాంధ్ర ప్రజలపై సీఎం నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానం మరువలేనిదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అనునిత్యం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుకు టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. డిసిసిబి జిల్లా అధ్యక్షులు శివ్వాల సూర్యనారాయణ, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ అనెపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, టిడిపి ఆమదాలవలస మండల అధ్యక్షులు నూక రాజు, పట్టణ అధ్యక్షులు సంపద రావు మురళీ, బూర్జ మండల అధ్యక్షులు వావిలాపల్లి రాంజీ, పొందూరు మండల అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు అంబల్ల రాంబాబు, టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోర గోవిందరావు తదితరులు ఈ ప్రకటన విడుదల చేశారు.

## వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు



**శ్రీకాకుళం, జులై 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఛైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా గారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు , సోమవారం స్థానిక బీసీ వెల్ఫేర్ హాస్టల్, ఎస్సీ హాస్టల్ మరియు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ధైర్యాన్ని నూరిపోసేందుకు, సమర్థులుగా ఎదగాలనే ఆశయంతో, వారిని బాగా చదవాలని, స్నేహ పూర్వకంగా ఉండాలని ప్రోత్సహించారు. పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. తనిఖీ సమయంలో హాస్టల్స్ లోని మౌలిక సదుపాయాలు, భద్రత, పరిశుభ్రత తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, అడ్వకేట్ మరియు సంఘసేవకులు కె. ఇందిరా ప్రసాద్, ఆయా వసతి గృహాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు నగరంపల్లి హైస్కూల్ విద్యార్థులు




**పలాస, జూలై 28, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన సౌత్ జోన్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలంలోని,నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి బి.కుమారస్వామి లాంగ్ జంప్ లో ప్రధమ స్థానం సాధించడమే కాకుండా 4.43 మీటర్ల జంప్ తో కొత్త జిల్లా రికార్డు నెలకొల్పాడు.అలాగే 60 మీటర్ల రన్నింగ్ లో ద్వితీయ స్థానం సాధించాడు.ఇంకా తొమ్మిదో తరగతి విద్యార్థి బి.ఉదయ్ జావెలిన్ త్రో లో ద్వితీయ స్థానం సాధించాడు.వీరిరువురు ఆగష్టు -9 నుంచి బాపట్ల లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి శిక్షకులుగా వ్యాయామ ఉపాధ్యాయులు పి.గజేంద్ర రావు,జె. నారాయణ రావు వ్యవహరించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కుమార స్వామి,ఉదయ్ లను ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు, ఉపాధ్యాయ సిబ్బంది కే.రమణ,టి.యర్రన్న, పి.సోమేశ్వరరావు,కొయ్యల శ్రీనివాసరావు, ఎల్.శ్రీదేవి,జి.నిర్మల,జి.యామిని,సీ.హెచ్. ఉమారావు,వై.కాళిదాసు,హెచ్.కృష్ణా రావు, ఎం.అప్పల రామయ్య,ఎన్.గౌరీ నాయుడు, బి.చంద్రశేఖర్,జి.విశ్వనాథం,డి వి.ఆర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ ఫిజిక్స్ విభాగాధిపతిగా డా. బెందాలం శ్రీధర్




**శ్రీకాకుళం, జులై 28, మేజర్‌న్యూస్:** శివాని ఇంజినీరింగ్ క్యాంపస్‌లో గల రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) ఎచ్చెర్లలో ఫిజిక్స్ విభాగానికి నూతన విభాగాధిపతిగా డా. బెందాలం శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ డా. బాలాజీ, పరిపాలనా అధికారి ముని రామకృష్ణ, డీన్ డా. శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, క్యాంపస్ 2 ఇన్‌ఛార్జ్ సాగర్, అధ్యాపకులు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఫిజిక్స్ విద్యలో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించేందుకు డా. శ్రీధర్ అనుభవం దోహదపడుతుందని, విద్యారంగ అభివృద్ధికి ఆయన సేవలు చాలా ఉపయోగపడతాయని వారంతా ఆకాంక్షించారు.

# పీజీఆర్ఎస్‌కు 20 ఫిర్యాదులు



**నర్సీపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని న్యాయబద్ధంగా డాక్యుమెంట్స్ కలిగివున్న వ్యక్తులకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోలను లను ఆర్డిఓ వి వి రమణ ఆదేశించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుకు జవాబు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. నర్సీపట్నం ఎమ్మార్వో ఎల్ రామారావు తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కార వేదికకు 20 ఫిర్యాదులు వచ్చాయని . వీటిలో పెన్షన్లు మంజూరు చేయాలని. పురపాలక సంఘం పరిధిలో గచ్చపు వీధిలో కాలువలను ఆక్రమించారని వాటిని తొలగించాలని ఫిర్యాదులు ఇచ్చారు. భూ సమస్యలు సరిహద్దు తగాదాలు. భూ సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. గొడవలతో ఉన్న భూములు పరిష్కారం కాని సమస్యలు తరచుగా వస్తున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అందించే వినతులను సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు భూ సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు . కాగా సోమవారం నాటి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో భూ సమస్యలు. సరిహద్దు తగాదాలు ఉన్నాయి. భూమి రి సర్వేలో ఒకరి భూమి ఒకరికి నమోదయిందని ఫిర్యాదులు వచ్చాయి. కుటుంబ గొడవలు. సంక్షేమ పథకాల కోసం ఫిర్యాదులు స్వల్పంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్ రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల పిల్లలకు సీట్లు భర్తీకై కౌన్సెలింగ్




**కశింకోట, జూలై 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ వినియోగదారుల పిల్లల కొరకు రాజీవ్ గాంధీ ఆర్. ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో కేటాయించిన 50 శాతం అడ్మిషన్లు పూరించడానికి ప్రత్యేక కౌన్సెలింగ్ ను నేడు అనగా మంగళవారం 29న నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ బి ఉమాశంకర్ సోమవారం తెలిపారు. కౌన్సిలింగ్కు అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నీ కౌన్సిలింగ్ అధికారిగా నియమించారని చెప్పారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పాలీసెట్ 2025లో ర్యాంకులు పొంది కళాశాలలో అడ్మిషన్ కొరకు ఆసక్తి ఉన్న విద్యార్థులు మంగళవారం ఉదయం 9 గంటలకు, వారి సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలని తెలియచేశారు. లక్ష రూపాయలులోపు ఆదాయం కలిగినబిసి, బిసి విద్యార్థులకు, రెండు లక్షల రూపాయల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకం అమలు అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఆదాయ ధ్రువీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డును తీసుకు రావలెను అని ప్రిన్సిపల్ డాక్టర్ బి ఉమా శంకర్ తెలియ చేశారు.ర్యాంకు లేని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తించదు అని,వార్షిక ఫీజులు వారే చెల్లించాల్సి వుంటుంది అని తెలియ చేశారు.

# ఫిర్యాదు వస్తే తక్షణమే పరిష్కరించాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 118 ఫిర్యాదులు

## పరిష్కరంకు చర్యలు తీసుకోండి

## సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)



ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారంహాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 118 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.?

**తక్షణ ఆదేశాలు..**ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 98 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# సాహసరాలుకు సాదర స్వాగతం



**అరకులోయ, జూలై 28, మేజర్‌న్యూస్:** సైకిల్ విహార యాత్ర చేపట్టిన సాహసరాలు వెన్నెలకు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సాదరంగా స్వాగతించారు.44 రోజులపాటు ఎంతో ఓపిక, పట్టుదలతో సైకిల్ యాత్ర చేపట్టి అరకులోయకు చేరుకున్న వెన్నెలకు నేచర్ నెస్ట్ నిర్వాహకులు,అరకులోయ ఆదివాసీల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు.మోహన్,జనసేన పార్టీ నాయకుడు శెట్టి.చిరంజీవి, ఆదివారం స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.అంతేకాకుండా ఒక గొప్ప విజయం సాధించి అలసటతో ఉన్న సాహసరాలుకు వారంతా కలిసి ఇక్కడ ఆశ్రయం కల్పించారు.వెన్నెల అను పేరు గల ఆమె హైదరాబాదు నుంచి అరకులోయకు సైకిల్ యాత్ర చేపట్టింది.గత నెల 4వ తేదీన హైదరాబాదు నుంచి సైకిల్ పై బయలుదేరిన వెన్నెల అరకులోయకు ఈనెల 27వ తేదీ ఆదివారం చేరుకుంది.44 రోజులపాటు పగలు,రాత్రనక పెడల్ తొక్కుతూ తాను నిర్దేశించిన గమ్యాన్ని చేరి ఆనందం వ్యక్తపరిచింది.ఎండ, వాన,చలిని సైతం లెక్కచేయకుండా ముందుకు సాగింది.ఈ సైకిల్ విహార యాత్రలో రోడ్డుపైనే ఎన్నో అనుభవాలు, అపరిచితులు అందించిన సహాయ, సహకారాలు,ప్రకృతి అందాలు ఆమెకు తోడుగా నిలిచాయి. ఈ సందర్భంగా సాహసరాలు వెన్నెల మాట్లాడుతూ ఈ సైకిల్ యాత్రలో తాను పొందిన అనుభూతిని మాటల్లో చెప్పలేనన్నారు.ఈ ప్రాంతం ప్రజల ఆదరణ, ప్రకృతి అందాలు తనకు మర్చిపోలేని జ్ఞాపకాలను అందించాయని ఆమె చెప్పారు.తాను చేపట్టిన ఈ సైకిల్ యాత్ర అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన వెన్నెల భవిష్యత్తులో మరిన్ని సాహసవంతమైన కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచన ఉందన్నారు.

# వాహనదారులు సురక్షితంగా వాహనాలను నడపాలి.

## - హెల్మెట్ లు ధరించాలి

## - వాహనాలకు రికార్డులు తప్పనిసరి

## - ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

## - సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు



**చింతపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ లో విస్తారం గా వర్షాలు పడుతుండడం వలన వాహనదారులు, తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వాహనాలను సురక్షితం గా నడపాలని చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్, చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ల ఆదేశాల మేరకు సోమవారం ఆయన చింతపల్లిలో పాత్రికేయుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలం లో ఏజెన్సీలో చోటు చేసుకున్న వివిధ సంఘటనల నేపథ్యంలో వాహనదారులు, నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, అదే క్రమంలో వాహన దారులకు సంబంధిం చి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఏజెన్సీలో విస్తారంగా వర్షాలు పడుతుండడంతో వాహన ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నందు న, వాహన దారులు పలు జాగ్రత్తలు తీసుకొని, తమ వాహనాలను సురక్షితంగా నడపాలని, లేని పక్షంలో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదని సూచించారు. అదే క్రమంలో వాహనదారులు ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండా లన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, విధిగా హెల్మెంట్ ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణం చేయరాదని పత్రికా ముఖంగా ఆయన పిలుపునిచ్చారు. వాహనాల యజమానులు, వాహనాలకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు ఈ విషయాలను గమనించాలని ఆయన సూచించారు..అదే విధంగా మన్య ప్రాంతంలో జాతీయ రహదారుల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అన్ని రకాల వాహనాలు రాకపోకలు సాగించడంలో వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.. మైనర్లకు వాహనాలను ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. .వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టు బడితే, వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, తల్లి దండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారు లు తప్పనిసరిగా పై నిబంధ నలు పాటించాలని ఈ సంద ర్భంగా ఆయన సూచించారు.

### డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా:

ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా డ్రోన్ కెమెరాలతో నిఘాను పెంచుతున్నట్లు సి ఐ వినోద్ బాబు వివరించారు. చింతపల్లి ఏజెన్సీ లో ముఖ్యమైన కూడలి తో పాటు పలు అనుమానిత ప్రాంతాల పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. అదే క్రమంలో ఆయా ప్రాంతాల పై ప్రత్యేకం గా దృష్టి సాధించడ మే కాకుండా, భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మోటార్ వాహనాల నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే చట్ట ప్రకారం చర్య లు తీసుకోవడం జరుగు తుందని, అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ వలన యువత ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు పుత్ర శోకం కలిగిస్తున్నారని, అదే క్రమంలో కొంతమంది యువత గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇటువంటి వాటిని నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘాను పెంచుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకట రమణ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో వేగంగా సాగుతున్న

# రహదారి, డ్రైనేజ్ పనుల

### నాణ్యతపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి



**శ్రీకాకుళం, జూలై 28, మేజర్‌న్యూస్:** సమీకృత కలెక్టరేట్ నిర్మాణానికి సంబంధించిన పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ముఖ్యంగా రహదారి, డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణంలో గణనీయ పురోగతి నమోదైంది. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వయంగా నిర్మాణ స్థలానికి వెళ్లి పనులను పరిశీలించారు. కలెక్టరేట్ కార్యాలయ పరిధిలో నిర్మిస్తున్న రహదారి ఆకృతి, డ్రైనేజ్ మార్గాలు, వాటి అనుసంధానాన్ని గుత్తేదారు ప్రతినిధి కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, పార్కింగ్, భద్రతా గదులు, రక్షణ గోడ వంటి ఇతర పనులపై కూడ ప్రతినిధులనుంచి వివరాలు కోరారు. నాణ్యతపై ఎక్కడా రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.

## త్వరలో సంక్షేమ వసతి గృహాలు తనిఖీ..

### - విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించండి - వసతి గృహ విద్యార్థులను మీ పిల్లలుగా భావించండి - వార్డెన్లు, సంక్షేమ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే బగ్గ



**నరసన్నపేట, జూలై 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గస్థాయి నియోజకవర్గస్థాయి వసతి గృహ సలహా సంఘం సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును వసతి గృహ సంక్షేమ అధికారులకు అప్పగించి, క్రమశిక్షణ సరైన విద్యను అందించాలని వసతి గృహాల్లో చేరుస్తున్నారని, తల్లిదండ్రులకు భరోసా కల్పించవలసిన బాధ్యత వార్డెన్లపైన ఉందని అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ, వారి విద్యాభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థుల భవిష్యత్తుకు వారధిలై నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వసతి గృహాలను త్వరలోనే తనిఖీలు నిర్వహిస్తామన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో వసతి గృహాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రుల సారధ్యంలో వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించబడుతున్నాయని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గంలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# బాలల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ప్రారంభం



**శ్రీకాకుళం, జూలై 28, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యమని, పైసా ఖర్చు లేకుండా పూర్తి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత తెలిపారు. ఆర్బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇప్పిలి వెంకట్ పర్యవేక్షణలో జిల్లావ్యాప్తంగా 3,06,516 మంది విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద అంగన్‌వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. చిన్నారుల్లో జబ్బుల లక్షణాలను తొందరగా గుర్తించి తగిన చికిత్స అందించడం, తీవ్రమైన సమస్యలున్న వారిని మెరుగైన సదుపాయాలున్న ప్రభుత్వ దవాఖానలకు తరలించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని ఆమె చెప్పారు. పరిశీలనలో భాగంగా విద్యార్థుల బరువు, ఎత్తు, దృష్టి, వినికిడి, మానసిక ఆరోగ్యం, దంతం, చర్మ సంబంధ సమస్యలు, రక్తహీనత వంటి అంశాలపై పరీక్షలు జరుగనున్నాయి. ఇప్పటి వరకు వైద్య సిబ్బందికి శిక్షణ పూర్తయ్యిందని, ప్రస్తుతం విద్యార్థుల వివరాలను నమోదు చేయడం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ నెల 15నుంచి జిల్లాలో ఆరోగ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ద్వారా చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు గుర్తించి సమయానికి పరిష్కరించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అధికారులు వెల్లడించారు.

## రైతులకు భూ సమస్యలు తలెత్తకుండా రీ సర్వే చేపట్టాలి



**కోటబొమ్మాళి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు ద్వారా రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకూడదని ఎడిషనల్ డ్కెరెక్టర్, సర్వే మరియు సెటల్‌మెంట్ అధికారి రోణంకి గోవిందరావు కోరారు. సోమవారం మండలంలోని ఇటీవల సర్వే అయిన నారాయణవలస గ్రామ సభలో అయన పాల్గొని మాట్లాడారు. దీనిలో భాగంగా పలువురు రైతులు పలు సమస్యలను అయన దృష్టికి తీసుకువచ్చారు. తల్లిదండ్రుల పేరుతో ఉన్న పాస్‌పుస్తకాలు కుమారులకు రాలేదని, భూముల్లో సర్వే నెంబర్లు తక్కువ భూమిని చూపిస్తుందని వారు తెలిపారు. ఇలాంటి సమస్యలులేవి పునరావృత్తం కాకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ గ్రామ సభలో టెక్కలి ఆర్‌డీవో ఎన్.క్రిష్ణమూర్తి, స్థానిక తహసీల్దార్. ఆర్.అప్పలరాజు, ఆర్‌ఐ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేట లయన్స్ క్లబ్‌కు పెద్దల ప్రశంసలు



**నరసన్నపేట, జూలై 28 మేజర్‌న్యూస్:** నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ సేవలకు లైన్ పెద్దలు ప్రశాంశించారు. నరసన్నపేట లో ఆదివారం రాత్రి క్రొత్త కార్యవర్గ ప్రమాన స్వీకారోత్సవ సభలో వీరు ప్రసంగించారు. విభిన్న సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, ఒకేసారి 20 మంది నూతన సభ్యులు ను చేర్పించటం క్లబ్ చరిత్రలో రికార్డని అన్నారు. నూతన అధ్యక్షులు గా తంగుడు రత్నకుమార్, కార్యదర్శిగా, పొట్నూరు రమేష్, కోశాధికారిగా, కాసిన రమేష్, లు ప్రమాన స్వీకారం చేశారు. ఈ సందర్బంగా, లయన్ పెద్దలు, డి వి ఎస్ వర్మ, కె సుబ్బారావు, ఏ. శ్రీనివాసరావు, డాక్టర్ కృష్ణమోహన్, వి ఎమ్ రావు లు ప్రసింగించారు. గత కార్యవర్గం అధ్యక్షులు రమణ సాహు, కె సాయిరాం, పి రమేష్ లు నూతన కార్యావర్గానికి భాధ్యతలు అప్పగించారు. ఈ సందర్బంగా లయన్స్ నేతల సూచన మేరకు నరసన్నపేట లో మహిళా క్లబ్ ను ప్రారంభించామని సూచించాగా క్లబ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో సీనియర్ లయన్స్ ప్రతినిధులు ఊన్న సోమేశ్వరరావు, డాక్టర్ గోలివి మోహన్, సదాశివుని క్రిష్ణ, కె. ఎల్ ఎన్ మూర్తి, ఊన్న రంగనాథ్, వి. నాగరాజు, వి వి ఎస్ ఎన్ మూర్తి, ఎస్ ఎస్ ఎస్ శర్మ, బి బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ జట్టుకు మోడల్ పాఠశాల విద్యార్థులు..



**నరసన్నపేట, జూలై 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఎంపిక మీట్ లో తమ సత్తా చాటారు. ఆదివారం శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో అండర్ 18 విభాగంలో బాలికలు డి. భాను సెకండ్ ఎం ఇ సి 200 మీటర్స్ ఫస్ట్ ప్లేస్ , డిస్కస్ త్రో ఫస్ట్ ప్లేస్, లాంగ్ జంపు సెకండ్ ప్లేస్, జి మౌనిక ఫస్ట్ ఇయర్ బైపీసీ-షార్ట్ పుట్ త్రో సెకండ్ ప్లేస్,పి వసంత థర్డ్ ప్లేస్,డి వినీత్ కుమార్ - 400 మీటర్స్ థర్డ్ ప్లేస్ నిలిచారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులందరికీ మోడల్ పాఠశాల ఆవరణములో అభినంద సభ నిర్వహించి ప్రిన్సిపల్ పైడి ప్రవీణ అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ ఎం నీలం ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథెలిటిక్స్ ఆగస్టు 9 10 11 తేదీల్లో బాపట్ల సౌత్ జోన్ మీట్ నిర్వహించడం జరుగుతుందని పీడీ తెలియజేశారు.

## వారోత్సవాల నేపథ్యంలో నోటీసులు జారీ

### సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు



**చింతపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు జరుగనున్న మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ప్రజా ప్రతి నిధు లకు, ఇతర నాయకులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, చింత పల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,వారోత్సవాలు ముగిసే వరకు ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఆ నోటీసులలో పేర్కొన్నట్లు సీఐ వివరించారు.

## రేపు అరకులోయలో మెగా జాబ్ మేళా

**అరకులోయ, జూలై 28, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి డాక్టర్ పి.రోహిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ బుధవారం 10 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ,నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, కేర్ ఫర్ యులతో పాటు ఇతర కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఈ మేరకు ఇంటర్మీడియట్, డిప్లమో,డిగ్రీ,బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు మేళాలో పాల్గొనేందుకు అర్హులని ఆమె చెప్పారు. మెగా జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, పాన్ కార్డు ఆధార్ కార్డు,పాస్ ఫోటోలతో హాజరు కావాలని ఆమె వివరించారు. ఈ మేళాలో ఎంపికైన నిరుద్యోగ అభ్యర్థులకు నెలకు పదివేల రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు ఇస్తారన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారిణి డాక్టర్ పి.రోహిణి కోరారు.

## ఎమ్మెల్యే గోవిందరావు తప్పు చేశారని నిరూపించగలరా?

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి సలాన సవాల్



**మెలియాపుట్టి, జూలై 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కొసమాల పీఏసీఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు సవాల్ విసిరారు. సోమవారం వసుంధరలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మామిడి గోవిందరావు గెలిచిన అతి తక్కువ కాలంలో సుమారు 700 కోట్ల రూపాయలతో పాతపట్నం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన వ్యక్తి ఎమ్మెల్యే ఎంజిఆర్ అని, ఆయనపై లేనిపోని నిరాధార ఆరోపణ చేయడం సరికాదని అన్నారు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు నడపాలంటే ఎమ్మెల్యే ఎంజీఆర్ కు ముడుపులు చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించడం అవాస్తవమని అది నిజమని నిరూపించ గలరా అని సలాన సవాల్ విసిరారు. అసలు పాతపట్నం నియోజకవర్గానికి రెడ్డి శాంతికి సంబంధం ఏమిటని? ఆమెకి నియోజక వర్గం కోసం ఏం తెలుసని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాటలు గిరిజనులు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి బైరసింగి దినకర్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రవ్వల గణపతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, ఊర్లన వసంత్, పడాల శ్రీనివాసరావు, కృష్ణారావు మాస్టర్ , ఎంపిటిసి ప్రతినిధి కదంబల పైడిరాజు, డాక్టర్ ఖగేశ్వరరావు, ఎల్లమ్మ నాయుడు, కృష్ణ, బాబురావు, జగబంధ మజ్జి, మాజీ సర్పంచ్ వెంకటరావు, మాడుగుల రమణయ్య, సంతోష్ పాడి, సలాన వెంకట్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కాగువాడలో పేకాట రాయుళ్లు అరెస్ట్...



**పాతపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం కాగువాడ లో గల మురళి ఫంక్షన్ హాల్ లో పాతపట్నం గ్రామానికి చెందిన ఎనిమిది మంది పేకాట ఆడుతుండగా పాతపట్నం సిఐ వి రామారావు తన సిబ్బందితో01బీ 00గంట సమయంలో పేకాట రాయుళ్లను పట్టుకుని వారి వద్ద నుండి1,12,030/- రూపాయలు,6 మోటార్ సైకిలు, 8 సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనదని సి.ఐ వి.రామారావు మీడియాకు తెలియజేశారు.

# పాతపట్నం మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన




**పాతపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** 162 మందికి ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా జాబ్ మేళాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మహేంద్ర డిగ్రీ కళాశాల ఆవరణంలో ఈ జాబ్ మేళాను నిర్వహించింది.

ప్రభుత్వం యువత చెంతకు కంపెనీలను తీసుకువస్తోంది :

ఈ మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ, నిరుద్యోగ యువతను కంపెనీల చుట్టూ తిరిగే పరిస్థితి నుంచి బయటపెడుతూ, ప్రభుత్వమే కంపెనీలను వారి దగ్గరకు తీసుకువస్తోందని అన్నారు. యువత ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యం నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమేనని ఆయన స్పష్టం చేశారు.

12 కంపెనీల్లో 162 మందికి ఉద్యోగాలు

ఈ జాబ్ మేళాలో మొత్తం 12 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం హాజరైన 365 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, వారిలో 162 మంది యువతీ యువకులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇది నియోజకవర్గ యువతకు ఎంతగానో మేలు చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజగోపాల ఆచార్యులు మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు యువతకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రశంసించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగం దూరమైనా సరే అవకాశం వచ్చినప్పుడు పట్టుదలతో అందుకోవాలి. ముందుగా ఉద్యోగంలో చేరి ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పైల బాబ్జీ, శైలాడ సతీష్, కళాశాల కరెస్పాండెంట్ ఎస్. మధుబాబు, రామ దుర్గాప్రసాద్, జోగారావు, ఆలయ కమిటీ చైర్మన్ తూలుగు తిరుపతిరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### చింతపల్లి ఎస్.ఐ. ఎం వెంకటరమణ




**చింతపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఎవరు సంచరిస్తున్నా తక్షణమే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ. ఎం. వెంకటరమణ అన్నారు. జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్, చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు సోమవారం గ్రామస్థులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన వివిధ భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు.. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యం లో గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరించే అవకాశాలు ఉన్నాయని, అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.. గ్రామస్తుల సహకారం వల్లే శాంతి భద్రతలు మెరుగవు తాయన్నారు. ఏజెన్సీ లో విస్తారం గా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాల ని హెచ్చరించారు. రహదారు లపై వాహనాలను వేగ నియంత్రణతో వాహనాలను నడపాలన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్ లు ధరించాలని సూచించారు. ఈ సమావేశం లో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భవాని



**చింతపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులతో పాటు క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భవాని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాజంగి గ్రామం లోని కే జి బి వి పాఠశాలలో సోమవారం వైద్య శిబిరం నిర్వ హించారు. ఆ వైద్య శిబిరానికి హాజరైన ఆమె వివిధ రుగ్మతలతో బాధపడుతున్న విద్యార్థులకు, శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో పాటు దగ్గు , జ్వరం ఆకలి మందగించటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నట్ల యితే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. అదే క్రమంలో ప్రస్తు తం అడపా దడపా కురుస్తున్న వర్షాల కారణంగా మన్య ప్రాంతంలో త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశాలున్నందున ప్రతి ఒక్కరూ కాచి, చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వేడివేడి పదార్థాలను మాత్రమే భుజించాలన్నారు. ఈ వైద్య శిబిరం లో దగ్గు, జలుబు, జ్వరం తదితర రుగ్మతలతో పాటు క్షయ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ ఈ ఓ. స్వామి, టీ బీ యూనిట్ సూప ర్వైజర్ సి. హెచ్., ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ పడాల్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే తొలగించేలా ముందుకు వెళుతున్నామని ఇది మంచి ప్రభుత్వం అనిపించేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఎంజీఆర్ హామీ ఇచ్చారు. పాతపట్నం మేజర్ పంచాయతీ ఇందిరమ్మ కొలని లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఒక సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రమరాదం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్ట్ మాధవరావుకు సన్మానం



**మెలియాపుట్టి, జూలై 28, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గేదెల మాధవరావు మోటూరు హనుమంతరావు, (ఎం.హెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు.మోటూరు హనుమంతురావు స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు 2025 సంవత్సరానికి లభించింది.ఆయన రాసిన కథనాలకు ప్రజాశక్తి సాహిత్య సంస్థ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆయన గిరిజనుల సమస్యలను కథనాలుకు గాను ఈ అవార్డు వరించింది. ఆగస్టు 1వ తేదీ న గుంటూరులోని రెవెన్యూ భవనంలో జరిగే సభలో ఈ పురస్కారం ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు అందజేస్తారు. మెలియాపుట్టి మండలముకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రకటించడంతో సోమవారం జగన్నాధపురం లో మాధవరావు స్వగృహంలో మెలియాపుట్టి మండల జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అభినందన లు తెలిపిన వారిలో అప్పానాగిరెడ్డి,ఎ. మురళి, శ్రీరామ్ చాణక్య , మాదుగుల వర ప్రసాదరావు తామాడ ,భాస్కరరావు డోల క్రాంతి రామారావు, సోనాపురం జగదీష్ ఉన్నారు.

## ఇసుక అక్రమ త్రావ్వకాలను నిలిపి వేయండి

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి డిమాండ్



**కొత్తూరు, జూలై 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప ఇసుక ర్యాంపు లి అక్రమ త్రవ్వకాలు నిలిపేయాలని మాజీ ఎమ్మెల్యే , మరియు వైసీపీ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సభ్యురాలు రెడ్డి శాంతి డిమాండ్ చేశారు. ఆమె తన పార్టీ అనుచరులతో వంశధార లో ఇసుక త్రవ్వుతున్న ప్రాంతాన్ని , స్టాక్ పాయింట్ పరిశీలించారు. బలద రెవిన్యూ పరిధిలో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు ఉండగా వసప గ్రామం వద్ద వంశధార నదిలో యంత్రాలతో త్రవ్వి ఒడిశా కు అక్రమంగా రవాణా చేస్తున్నారని అన్నారు.ప్రమాదకరంగా ఉన్న రహదారి గుండా నడచి వెళ్లి ఇసుక త్రవ్వకాలు చేస్తున్న ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. నదికి అడ్డంగా రోడ్డు వేసి, రైతుల భూములు గుండా రవాణా చేస్తున్నారని అన్నారు. రైతులు తం పంట భూములకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆరోపించారు. బలద రెవిన్యూ పరిధిలో అనుమతులు ఉండగా వసప లో త్రవ్వకాలు ఏమిటని ఆమె ప్రశ్నించారు. అక్రమంగా ప్రకృతి వనరులు దోచుకొంటున్నారని ఆమె ఆరోపించారు. తక్షణమే వసప వద్ద త్రవ్వకాలు నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు.వంశధార త్రవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. అక్రమమని ప్రశ్నించిన రైతులను బెదిరిస్తున్నారని ఆమె అన్నారు. ఆమె వెంట యంపిపి సవర సావిత్రి, జడ్పిటిసి కామక భాగ్యవతి , మండల పార్టీ అధ్యక్షుడు గండి వలస ఆనందరావు , కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ,సర్పంచ్ లు సాదుబాబు,బాలకృష్ణ ,ధర్మారావు ,వి లక్ష్మీనారాయణ,రమేష్ , నగేష్ , సీపాన అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ఈవో నీ అడిగి తెలుసుకున్న బిజెపి అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు



**పాతపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** ఈ రోజు హిరమండలం మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు సందర్శించారు. స్థానిక సమస్యలపై పంచాయితీ ఈఓ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారి నీటి సమస్యపై అడిగి తెలుసుకున్నారు హిరమండలంలో గత 10 ఏళ్లుగా తాగునీటి సమస్య ఉంది వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించ వలసిందిగ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేళ్ల ఢిల్లేశ్వరరావు బీజేపీ జిల్లా కార్యదర్శి పనుకు సూర్యనారాయణ, బీజేపీ నాయకులు పరిసల్ల తిరుపతిరావు, మేళ్ళోటి రామ్ శర్మ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి నాయుడు గారి ఫౌండేషన్ వితరణ...



**జలుమూరు, జూలై 28, మేజర్‌న్యూస్:** గ్రామ సేవ-రామ సేవ నినాదంతో సమాజ సేవ నిమిత్తం నాయుడు గారి ఫౌండేషన్ ద్వారా శ్రీముఖలింగం గ్రామంలో దివ్యాంగుడైన టీ కొట్టు శ్రీను కు ఎయిర్ కూలర్ ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వివరాలను నాయుడుగారి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు యునైటెడ్ నేషన్స్ ఎగినెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రకృతి పరిరక్షణ బాధ్యత అందరిదీ

### ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ

### - తలగాపు ఝాన్సీ మెమోరియల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



**కోటబొమ్మాళి, జూలై 28, మేజర్‌న్యూస్:** ప్రకృతి పరిరక్షణ ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసరం ఉందని, ప్రకృతి పరిరక్షణను, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని బోయిన శారద గోవిందరాజులు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐ. పుష్పలత పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సోమవారం కోటబొమ్మాళి లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో తలగాపు మెమోరియల్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు జి. అన్నపూర్ణ మాట్లాడుతూ, ప్రకృతిని వాడటమే కాకుండా దాని అభివృద్ధి, పరిరక్షణపై దృష్టి పెట్టాలని కోరారు. మన దేశం అందించే సుస్థిరమైన జీవన విధానమే మానవాళి భవిష్యత్తుకు మార్గమని స్పష్టం చేశారు. గత 300-350 ఏళ్లుగా ఈ జీవన విధానానికి దూరం కావడమే పర్యావరణ సమస్యలకు కారణమని తెలిపారు. ప్రకృతి పరిరక్షణకు సంబంధించి మనుషులుగా మనం తీసుకోవలసిన బాధ్యతలను మన పూర్వీకులు ముందే గ్రహించాలని చెబుతూ ప్రకృతి పరిరక్షణకు వాడు పడవలసిన, బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం మనుషులుగా మనందరి పైన ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విజేతలైన ఎస్ భవాని, జాహ్నవి, ఆర్ రమ్య, ఎం శోభ, నర్సిపురం రిషిత లకు బహుమతులను తలగాపు ఝాన్సీ మెమోరియల్ నిర్వాహకులు తలగాపు వెంకటరమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సునీత, ఎన్. ఉషారాణి, ఆల్ ఇండియా రేడియో గాయకులు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు కూన భాస్కర్, ఎం మౌనిక, ఆర్ మేరీ, ఎం ఈశ్వరమ్మ, ఎం త్రివేణి, రోటరాక్ట్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ సకల భక్తుల త్రినాథ్, ప్రముఖ సామాజిక సంఘ సేవకులు నౌ గాపు నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**మెలియాపుట్టి, జూలై 28, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని ఇల్లాయిపురం గ్రామంలో టీబీ వ్యాధి పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు పాతపట్నం టీబీ యూనిట్ సూపర్వైజర్ పొట్నూరు చిరంజీవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ... టీబీ వ్యాధిపై అవగాహన కల్పించి, వ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు వివరించారు.ప్రభుత్వ ఉచితంగా టెస్టులు, మందులు, పోషకాహారం కొరకు టీబీ ట్రీట్మెంట్ సమయంలో ఆరు నెలలు 6000 రూపాయలు అందిస్తారని తెలిపారు. పోషకాహార లోపం వల్ల టీబీ పేషెంట్లు అవుతున్నారన్నారు. టీబీ పేషెంట్లు సరిగా మందులు వాడకపోతే ఆ పేషెంట్ ఎం.డీ.ఆర్ టీబీగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎల్ ఎస్ ఝాన్సీ రాణి, సి హెచ్ ఓ సంతోష్ కుమార్, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికీ స్పష్టంగా చదవడం రాయడం రావాలి..



**నరసన్నపేట, జూలై 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు అంపలాం ప్రాథమిక పాఠశాలను, పేడాడ దాలినాయుడు గొట్టిపల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల బోధన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం రాయడం స్పష్టంగా రావాలని, దానికి తగ్గ విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. మెరుగైన విద్యా బోధనకు ఉపాధ్యాయుల కృషి చేయాలని, విద్యార్థుల విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నాణ్యత కొరవడకుండా విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు, వంట నిర్వాహకులు ఉన్నారు.

## 24 గంటలు ఆసుపత్రికి ఇదేమి దుస్థితి.!

### రోగులకు సుస్తీ చేస్తే చూచే దెవరు .!

### ఈ ఆసుపత్రికి ఏమైంది.! స్టాఫ్ నర్సులు లేరు.! డాక్టర్ రారు.!

- అరకొర సిబ్బందితో అందీ అందని వైద్యం
- ఇదీ మెరకముడిదాం పి హెచ్ సి దుస్థితి .!




**మెరకముడిదాం, జులై 28, మేజర్‌న్యూస్:** వైద్యో నారాయణ హరి అంటారు. అంటే వైద్యం చేసే డాక్టరు దేవుడితో సమాన మైతే, ఆ ఆసుపత్రులును దేవాలయాలుగా కొలుస్తారు. అలాంటి ఆసుపత్రికి నేడు సరిపడా వైద్య సిబ్బంది లేక అరకొర సిబ్బంది తో, అందీ అందని వైద్యం తో పేషంట్లు" మేం రాము బాబోయ్ ఈ సర్కారు దవాఖానకు" అంటూ మెరకముడిదాం ప్రభుత్య ఆసుపత్రికి మొహం చాటేస్తున్నారు. కాసులు ఖర్చయిన ప్రైవేటు వైద్యానికి వెళ్ళిపోతున్న సంఘటనలు చోటు చేసుకోవడం కనిపించింది. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మెరకముడిదాం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేదవాడికి వైద్యం అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. పేరుకి 24 గంటల ఆసుపత్రే గాని సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవలు అందడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇద్దరు వైద్యులు ఉండాల్సిన ఈ వైద్యశాలలో ఒకే ఒక వైద్యుడు ఉండగా. మరొక వైద్యురాలు మేటర్నిటీ లీవ్ పై వెళ్ళినట్లు సమాచారం. దీంతో మహిళలు కు అందాల్సిన కొన్ని రకాలు వైద్యం అందని ద్రాక్షగా మిగిలిందనే విమర్శలు వస్తున్నాయి. వైద్యం కోసం రోగులు వెళితే వైద్యులు లేని ఆసుపత్రిగా దర్శనమిస్తోంది. 24ఐ7 ఆసుపత్రిలో సుమారు 15 మంది వరకూ స్టాప్ ఉండాల్సి ఉండగా, అందులో సగం మంది స్టాప్ కూడా లేరనే ఆరోపణలు వస్తున్నాయి. పొద్దున్న లేస్తే, సాయంత్రం వరకూ అనేక సర్వేలు అంటూ ఒకపక్క, మరోపక్క, వైద్య సేవలు చేయాల్సి ఉంది. ఇవన్నీ చేయాల్సిన సిబ్బంది లేక పోతే ఎలా అని రోగులు ప్రశ్నిస్తున్నారు. మెరకముడిదాం పీహెచ్సీలో సగం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. తెలిసిన సమాచారం మేరకు "ముగ్గురు స్టాఫ్ నర్స్ లు ఒక అటెండర్ ఒక ఆఫీస్ సబార్డినేట్ ఉండాలి . ఈ పోస్టులన్నీ కాళీగానే ఉన్నట్లు తెలుస్తుంది. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతామన్న ప్రభుత్వము కనీసం ఆసుపత్రికి అవసరమయ్యే స్టాప్ ను కూడా నియమించలేని దుస్థితిలో ఉందని విమర్శలు వస్తున్నాయి.

# ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌ను " ఆంధ్ర బిర్లాగా " పిలిచేవారు

- రాష్ట్ర ప్రభుత్వం ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ పేరు మీద ఎంఎస్ఎంఈ అవార్డులు ఇవ్వాలి
- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కు ఆయన జీవితం ఆదర్శం కావాలి
- ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ 104వ జయంతి సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్



**విశాఖపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ పేరు మీద ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం జులై 28న ఎంఎస్ఎంఈ అవార్డులు ఇవ్వాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. సోమవారం ఉదయం ఎం.వి.వి.విప్రెసిడెన్సీ, పాత వెంకోజీపాలెం విశాఖపట్నం లో ఆయన 104వ జయంతి సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రము రావడానికి నాలుగు రోజులు ముందు (11-08-1947) తణుకులో ఆంధ్ర షుగర్స్ ని స్థాపించారు. అప్పట్లో జనసంచారం లేని ఆ ప్రాంతాన్ని పరిశ్రమ స్థాపనకు ఎన్నుకోవడం ఒక సాహసం. మొదట్లో రోజుకి 600 టన్నులు క్రషింగ్ సామర్థ్యంతో స్థాపించిన కర్మాగారం అంచెలంచెలుగా ఎదిగి 6000 టన్నులకు చేరేలా కృషి చేశారు. 350 మంది ప్రారంభించిన ఆంధ్ర షుగర్స్ నేడు వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ అభివృద్ధి పథంలో మరింత సాగుతుంది. 1984 లో తణుకులోనే రాకెట్ ఇంధనం ప్లాంట్ ని అప్పటి ఉప రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ చేతుల మీదుగా ప్రారంభింప చేసి పారిశ్రామిక ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లారు. 24 ఏళ్ళు వయసులోనే ఆంధ్రా షుగర్స్ స్థాపించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కు ఆయన జీవితం ఆదర్శం కావాలని, ఆయన స్ఫూర్తితో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడుగా 1955 నుంచి 1967 దాకా ఆయన సేవలు అందించారని, అలాగే మా తండ్రి గారైన స్వర్గీయ బి.వి.రామారావు ఎప్పుడూ ఆయన్ని తన గురువుగా భావించే వారిని మరియు ఆయన ను " ఆంధ్ర బిర్లాగా " పిలిచేవారని, ఈ సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకురాలు పాలూరి శేషమాంబ, డాక్టర్ పప్పూర్ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో అక్రమ మద్యం సూత్రధారులు ఎవరు

### ఎమ్మెల్యే ఆదేశించిన పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు

**పరవాడ, జూలై 28, మేజర్‌న్యూస్:** స్థానికంగా అక్రమ మద్యం వ్యాపారం, నకిలీ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నకిలీ మద్యం తయారీదారుల విషయమై ఎక్సైంజ్ అధికారులు ప్రకటన చేయాలని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశించిన నేటికీ ఎక్సైజ్ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అప రవాడలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులతో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నా సరే ఎక్సైజ్ పోలీస్ అధికారులు సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో అక్రమ మద్యం వ్యాపారం మండలంలో విరివిగా కొనసాగుతోంది. నకిలీ మద్యం తయారు చేస్తున్నారని వ్యక్తులను అదుపులో తీసుకున్నారని తీసుకున్న ఎక్సేంజ్, పోలీస్ అధికారులు సూత్రధారులను తప్పించారని ప్రజలు అంటున్న మరో వేపు ఎమ్మెల్యే పంచకర్ల కూడా బహిరంగంగా నకిలీ మద్యం తయారీకి సహకరించిన సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమమద్యం తయారీదారులకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీటి విషయంలో ఎక్సైంజ్ అధికారులు తగిన విధంగా వ్యవహరించాలని వారికి ఆదేశాలతో పాటు బహిరంగంగా పత్రికా సమావేశంలో కూడా చెప్పారు. అయినప్పటికిని సంబంధిత ఎక్సైంజ్ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ అక్రమ మద్యం వ్యాపారానికి సహాయ సహకారాలు అందించడంతో పరవాడ మండలంలో 24 గంటలు మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నిబంధనల మేరకు మద్యం షాపులు తెరిచి అమ్మకాలు సాగిస్తూ ఉంటే పక్కనే బెల్ట్ షాపులో 24 గంటలు మద్యం అమ్మకాలను చేపడుతున్నారు. ఇటీవల పరవాడ డిఎస్పి, సిఐలు మద్యం వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అక్రమ మద్యం వ్యాపారాలు చేయరాదని ప్రభుత్వా నిబంధనల మేరకే నడుచుకోవాలని చెప్పినప్పటికీని వారి మాటలు కూడా పెడచేవిని పెట్టి మండలమంతా బెల్ట్ షాపులతో నింపేస్తున్నారు. పరవాడ మండలంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలతో విచ్చలవిడిగా సాగుతున్న పట్టించుకునే పరిస్థితి ఇక్కడ లేకపోవడం విచిత్రం. పరవాడలో అక్రమ మద్యం, నకిలీ మద్యం తయారీదారులపై ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో పరవాడ మండలంలో ప్రభుత్వ షాపుల కంటే బెల్టు షాపులే మద్యం షాపుల మాదిరిగా తయారయ్యే అవకాశం ఉంది. బెల్ట్ షాపుల్లో ప్రభుత్వ మద్యం అమ్ముతున్నారా నకిలీ మద్యం అమ్ముతున్నారా అనే విషయాలు తెలియకపోవడంతో వాటిని తాగుతున్న మందుబాబులు అనారోగ్యానికి గురవుతున్నారు . ఇప్పటికైనా ఎక్సేంజ్ అధికారులు పరవాడ మండలంలో మద్యం అమ్మకాలపై పూర్తిస్థాయి నియంత్రణ చేపట్టి అక్రమ అమ్మకాల జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో శక్తి టీం ఏర్పాటు: డిఎస్పీ భావ్యా రెడ్డి





**బొబ్బిలి, జూలై 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రతి తరగతికి ఐదుగురు చొప్పున విద్యార్థినిలను ఎంపిక చేసి, వారితో ఒక శక్తీ టీం ఏర్పాటు చేసి,ఆ తరగతిలో ఏదైనా సమస్య ఉంటే పిఈటి ద్వారా బొబ్బిలి పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం,తద్వారా మహిళలకు మరియు విద్యార్థినిలకు రక్షణ ఇవ్వడం గురించి అన్ని,ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల/కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు హెచ్ఎంలకు అవగాహన కల్పించడం జరిగింది. శక్తి యాప్ వినియోగం గురించి అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని బొబ్బిలి డిఎస్పి జి భవ్య రెడ్డి నిర్వహించగా,ఇందులో బొబ్బిలి ఎంఈఓ-2 జి వాసు,ఎస్సై రమేష్,లీగల్ సిబ్బంది మరియు శక్తీ టీ పాల్గొన్నారు.

# నిసార్ జీఎస్ ఎల్వీ - 16 ప్రయోగం విజయవంతం అవుతుంది

## విశ్వకర్మ లక్కోజు శివరామ



**విశాఖపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** భారత-ఆంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా భాగస్వామ్యంతో "రూపొందిన "నిసార్ " జీఎస్ ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ప్రయోగం విజయవంతం అవుతుందని ప్రముఖ వాస్తు జోతిష్య పండితులు విశ్వకర్మ లక్కోజు శివరామ తెలిపారు. గతంలో ఇస్రో, నాసా చేసిన అనేక ప్రయోగాలు విజయవంతం కావడం, విజయవంతం కాకపోవడం, శాంకేతిక సమస్యలు తలెత్తే అంశాలను జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ముందుగానే లక్కోజు శివరామ పసిగట్టి చెప్పిన విషయాలు చెప్పినట్టే జరిగాయి. ఈ నేపథ్యంలో ఇస్రో, నాసా బాగస్వామ్యంతో రూపొందించిన "నిసార్ " జీఎస్ ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్‌ను ఈనెల 30వ తేదీ సాయంత్రం 5;40 గంటలకు ప్రయోగించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ వాస్తు జోతిష్య పండితులు విశ్వకర్మ లక్కోజు శివరామ మాట్లాడుతూ జ్యోతిష్యశాస్త్రంలో నవగ్రహాల సంచారం పరిశీలన చేయగా పరిశోధన విజయవంతంగా కొనసాగు తుందని చెప్పారు. అయితే శాస్త్ర వేత్తలకు చిన్న చిన్న ఆకస్మిక సమస్యలు ఉండవచ్చునని తెలిపారు.

# అంగన్వాడీ పోస్టులో అవినీతి

## : కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు




**అచ్చుతాపురం, జూలై 28, మేజర్‌న్యూస్:** తిమ్మరాజుపేట అంగన్వాడీ కేంద్రంలో అవినీతి జరిగిందంటూ బాధితురాలు సునీతకు మద్దతుగా గ్రామస్తులు ఈ రోజు అనకాపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ పోస్టు నియామకాల్లో అర్హురాలైన మంత్రిసునీతను వదిలేసి, రాజకీయ వత్తిడి మరియు లంచాల ఆధారంగా అనర్హురాలైన భారతిని నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిమ్మరాజుపేట అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు రేవిడి కృష్ణ మాట్లాడుతూ –"ఈ పోస్టు నియామకానికి ఎస్సీ కేటగిరీకి చెందిన అభ్యర్థి స్థానికత సర్టిఫికేట్‌తో పాటు ఇతర ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సిన నిబంధనలు ఉన్నా, నియమిత అభ్యర్థి భారతికి స్థానికత సర్టిఫికేట్ లేదని, ఇంటర్వ్యూకు హాజరయ్యే సమయానికీ సమర్పించలేదని స్పష్టంగా చెప్పగలము. అయినా రాజకీయ ఒత్తిడితో కొందరు అధికారులు లంచాల సహకారంతో నియమించిన ఘటన తీవ్ర అవినీతికి నిదర్శనం," అని విమర్శించారు.రేవిడి కృష్ణ డిమాండ్ చేస్తూ అన్నారు "భారతి నియామకాన్ని వెంటనే రద్దు చేసి, అర్హురాలైన మంత్రిసునీతను నియమించాలి. నియామక ప్రక్రియపై కలెక్టర్ స్వయంగా విచారణ చేసి బాధ్యతవహించే అధికారులపై చర్యలు తీసుకోవాలి."బాధితురాలు సునీత మాట్లాడుతూ "నాకు న్యాయం కావాలని కలెక్టరుకు వినతిపత్రం అందజేశాను. నిజమైన అర్హురాలిగా నన్ను నియమించాల్సిందిగా కోరుతున్నాను," అని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో విదసం నేతలు డా. బూసి వెంకటరావు, జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, బూల భాస్కరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఫ్రెష్ బస్ ఎలక్ట్రిక్ బస్సులలో స్లీపర్ సదుపాయాన్ని

## విశాఖపట్నం-విజయవాడ & గుంటూరు రూట్‌లో సేవలను ప్రవేశపెట్టింది



**విశాఖపట్నం, జూలై 28, మేజర్‌న్యూస్:** గత మాసం జూన్ లో ఫ్రెష్ బస్ వారు విశాఖపట్నం -విజయవాడ-గుంటూరు మధ్యన సీటింగ్ సౌకర్యంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశ పెట్టారు. ప్రయాణికుల సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని ఈరోజు ఫ్రెష్ బస్ వారు ఎలక్ట్రిక్ వాహానాలను స్లీపర్ సదుపాయంతో ఆవిష్కరించారు. ఫ్రెష్ బస్ సుదీర్ఘ ప్రయాణాలకు కాస్త విరామమంగా మిడ్ పాయింట్ ఏర్పాటుచేస్తుంది. విశాఖపట్నం - విజయవాడ-గుంటూరు ఫ్రెష్ బస్ నకు రాజమండ్రి వద్ద మిడ్ పాయింట్ ఏర్పాటుచేసి అక్కడ ప్రయాణికులకు రుచికరమైన తాజా ఆహారం మరియు శుభ్రమైన వాష్ రూమ్ సదుపాయం కలిగిస్తున్నది. ఈ ఇంటర్ సిటీ ఫ్రెష్ బస్ ఆవిష్కరణ ప్రయాణికుల ఆలోచనలకు అనుగుణంగా వారికి నిరంతర సేవలు అందించుటను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం - విజయవాడ-గుంటూరు మధ్యన ఎలక్ట్రిక్ స్లీపర్ బస్సును ప్రవేశపెట్టటం తమకు చాల సంతోషంగా ఉంది అన్నారు ఫ్రెష్ బస్ వ్యవస్థాపకులు మరియు శ్రీ సుధాకర్ చిర్రా. ఈ కీలకమైన మార్గంలో సుదూర ప్రయాణాలు మరింత సౌకర్యంగా ప్రయాణికులు కొనసాగించుటకు ఈ స్లీపర్ సదుపాయం కలిగించుట ద్వారా ఫ్రెస్ బస్ మరో ముందడుగు వేసింది అన్నారు. ఈ ఫ్రెష్ బస్ స్లీపర్ ప్రయాణం అత్యంత పరిశుభ్రతను కలిగి ఉంటుందని, మార్గ మధ్యలో రాజమండ్రిలో ఆగినపుడు ప్రయాణికులకు తాజా వేడి భోజనం రుచి చూడటమే కాక కాస్త విశ్రాంతి కూడ తీసుకోవచ్చునని ఆయన చెప్పారు. ఇది ఒక ప్రయాణంలా కాక చక్కని విహార యాత్ర అనుభూతి కలిగిస్తుంది అన్నారు.ఫ్రెష్ బస్ ప్రయాణాలను ప్రయాణికుల అభిరుచి మరియు సంతృప్తిని దృష్టిలో ఉంచుకుని సుస్థిరంగా మరియు సదుపాయకరంగా నిర్వహించడమే తమ లక్ష్యమని శ్రీ సుధాకర్ చిర్రా ఈ సందర్భంగా వివరించారు. ఫ్రెష్ బస్ టికెట్ డిజిటల్ బుకింగ్ దగ్గర నుంచి బస్సు చిట్ట చివరి గమ్యస్థానం వరకు ప్రయాణంలోని ప్రతి అంశము ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేసామని, ప్రయాణికులు ఈ సౌకర్యాలను ఆనందంగా ఆస్వాదిస్తారని ఆయన అన్నారు.

# రక్తహీనతపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## ఎంపిటిసి దేవదాస్




**డుంబ్రిగుడ, జూలై 28, మేజర్‌న్యూస్:** రక్తహీనతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సాగర పంచాయతీ ఎంపిటిసి దేవదాస్ అన్నారు. నేచర్ యూనిసెఫ్ ఆధ్వర్యంలో సాగర పంచాయతీ లో సికిల్ సెల్ ఎనీమియా రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతపై గిరిజనులకు ఎటువంటి అవగాహన లేకపోవడం వలన అనేకమంది రక్తహీనతతో మృతి చెందుతున్నారని చెప్పారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నేచర్ యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ గిరిజనులకు అవగాహన పరిచేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. రక్తహీనతపై అవగాహన ద్వారా తెలుసుకున్న ప్రతి ఒక్కరు కూడా ప్రతి గ్రామంలో తెలిసే విధంగా సమాచారం అందించేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు కూడా స్థానికంగా పండించిన వివిధ పోషక ఆహార విలువైన పదార్థాలు, ఆహార పంటలను వినియోగించాలని చెప్పారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కడు శ్రద్ధ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం జైపూర్ జంక్షన్ బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రక్తహీనతపై బాలికలకు వివరించి ఆరోగ్యం పట్ల వ్యక్తిగత పరిశుభ్రత పై కళాజాత రూపంలో నేచర్ బృందం అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో సాగర సర్పంచ్ తౌడమ్మ, నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు హద్దు, సునీల్, హరి, పద్మ శైలజ, కళాజాత బృందం సభ్యులు, కృష్ణ బాబు, సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్కలి డిఎస్పిను కలిసిన బిజెపి నాయకులు



**టెక్కలి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఇటీవల టెక్కలి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.లక్ష్మణరావు ను సోమవారం మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి దుస్సాలువతో సత్కరించి పుష్పాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ టెక్కలి సబ్ డివిజన్ పరిధిలోని ప్రజా ఫిర్యాదులు పరిష్కారం, మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, శాంతిని భద్రత పరిరక్షణ, గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరి నరేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.


# తొలి సూరుపల్లి శ్రీ రామకృష్ణ సేవా సమితి నూతన కార్యవర్గ ఎన్నిక



**టెక్కలి, జూలై 28, మేజర్‌న్యూస్:** మండలం తొలుసూరుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామకృష్ణ సేవా సమితి నూతన అధ్యక్షులు గా నూక కనకారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గునా వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శిగా సిగిలిపల్లి పురుషోత్తం ఠాగూర్, సహాయ కార్యదర్శి గా మంచాల ధనుంజయ, కోశాధికారిగా నక్కుల జగ్గారావు, సహాయ కోశాధికారి రటి ప్రకాష్ రావు వీరితోపాటు పదిమంది కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంచితనానికి నిలువెత్తు నిదర్శనం అశోక్ గజపతిరాజు

## గోవా గవర్నర్‌గా నియమితులు కావడం హర్షణీయం



**చింతపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** మంచితనానికి నిలువెత్తు నిదర్శనం పూసపాటి అశోక్ గజపతి రాజు అని తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ లో ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సామాన్య జీవితంలోనే గాక రాజకీయాలలోనూ రారాజు గా ఉన్న వ్యక్తి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. విలువ లతో కూడిన రాజకీయాన్ని చేసి అనేక పదవులు అధిరోహించి, ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి అశోక గజపతిరాజు అన్నారు. అటువంటి మంచితనానికి నిలువెత్తు సాక్ష్యంగా ఉన్న ఆయనను గోవా గవర్నర్ గా నియమించడం హర్షణీయం అన్నారు. తెదేపా అధినేతగా ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన పార్టీలో ఉన్న అనేక మందిని ఉన్నత పదవులలో నియమించడంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు..

# అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లును వెంటనే పూర్తి చేయాలి





**దేవరాపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** మండలంలోని వాలాబు వీరభద్రపేట గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లును వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేస్తు సోమవారం దేవరాపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న పిజిఆర్ లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ కాంపోనెంట్, పల్లె పండగ నిధులతో చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. రోడ్లును వెంటనే పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. వాలాబు పంచాయతీలో పూలగరువు, రామాన్నపాలెం, బుచ్చంపాలెం, బోడ్డగుమ్మి, కోనాం, కోడాపల్లి, బొర్రచింత, తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా 12 కోట్లు రూపాయలతో రోడ్లు మంజూరు చేసి పనులు చేశారని తెలిపారు. దీంతో పాటు చింతలపూడి పంచాయతీ శివారు వీరభద్రపేట గ్రామానికి 84 లక్షలతో బిటి రోడ్డు మంజూరు చేసి ఎర్త్ వర్క్ పనులు చేశారని అన్నారు. కాంట్రాక్టర్లుకు సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో అసంపూర్తిగా రోడ్లు నిలిచి పోయాయన్నారు. నేరెళ్ళపూడి, బోడిగరువు మదన గరువు గ్రామాలకు 1.90 కోట్లుతో ఎన్నికల ముందు ట్రైబల్ డవలఫ్ మెంట్ నిధులతో రోడ్డు పనులు చేసి ఎర్త్ వర్క్ చేసి వదలి పెట్టారని తెలిపారు. ఈ రోడ్లు అన్ని అసంపూర్తిగా నిలిచి పోవడం వలన ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వెంకన్న వినతి పత్రంలో పేర్కొన్నారు.

## నేడు ఖరీఫ్‌కు రైవాడ నీరు విడుదల



**దేవరాపల్లి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని ఆయకట్టు భూములకు రైవాడ జలాశయం నుంచి మంగళవారం సాగునీరు విడుదల చేస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ తెలిపారు. రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు అధ్యక్షతన రైతులకు సాగునీరు విడుదల కార్యక్రమం (జలహారతి) చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం నియోజవర్గ శాసనసభ్యులు కె.ఎస్.ఎస్.ఎన్ రాజు , అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , మాడుగుల నియోజవర్గ అబ్జర్వర్ ఏసుదాస్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రైవాడ ప్రాజెక్ట్ పరిధిలోని చోడవరం, దేవరాపల్లి, కె.కోటపాడు మండల చైర్మన్ , వైస్ చైర్మన్ ,డైరెక్టర్స్, దేవరాపల్లి మండల, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు, మండల కమిటీ సభ్యులు హాజరుకావాలని పెద్దాడ వెంకటరమణ కోరారు.

## ఉచిత ఫైలేరియా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఆకస్మిక తనిఖీ



**సబ్బవరం, జూలై 28, మేజర్‌న్యూస్:** సబ్బవరం ఏరియా పశు వైద్య శాల పరిధిలోని గొల్లలపాలెం గ్రామంలో జరుగుతున్న ఉచిత ఫైలేరియా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విశాఖపట్నం డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా. ఎం.చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేసి టీకా కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. సబ్బవరం పశువైద్య శాల పరిధిలోని పశు వైద్యాధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ఏరియా పశు వైద్యశాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు మరియు పశు వైద్యాధి కారులు డా. స్వర్ణ లత, డా. అరుణ, డా. సంధ్య, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు./- రూపాయలు,6 మోటార్ సైకిలు, 8 సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనదని సి.ఐ వి.రామారావు మీడియాకు తెలియజేశారు.

## సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలని తహసీల్దార్‌కు వినతి



**మునగపాక, జూలై 28, మేజర్‌న్యూస్:** జీవో నెంబర్ 1217 రద్దు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ మునగ పాక అధ్యక్షులు బలి రెడ్డి సూరి అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపు మేరుకు స్థానిక తహసీల్దార్ పి సత్యనారాయణ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోన లక్ష్మణ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 46 వేల క్లైములను పరిష్కరించి నిధులుమంజూరచేయాలన్నారు.గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాలసౌకర్యాలుఅందించాలి.సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిత్యం కల్పించాలి. లేబర్ కార్యాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని కొత్త గుర్తింపు కార్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలని. భవన నిర్మాణ కార్మిక సంఘాలతో వెంటనే మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తెలుసుకోవాలని 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి డిమాండ్ చేశారు కార్యక్రమం బలిరెడ్డి సూరప్పారావు ,నాగేష్, సీతారాం, గణేష్, ఈశ్వరరావు, నాయుడు, రమణమ్మ, లక్ష్మి, చిన్నమ్మలు,పాల్గొన్నారు.

## అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్కి వినత పత్రం



**అచ్యుతాపురం, జూలై 28, మేజర్‌న్యూస్:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కోణం పాలెం దాబాలో 13 ఏళ్ల బాలిక మీద అత్యాచారం జరిగిన సంఘటనపై సోమవారం అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ సిఐ గణేష్కి వినతి పత్రం అందజేశారు. సమగ్రమైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అచ్యుతాపురంలో బ్రాండ్ ఎక్స్ లో వేలాది మంది మహిళలు ఉపాధి కోసం బతుకుతూ ఉన్నారు ఆ సందర్భాల్లో ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు పోలీసు వారి స్పందించాలని దాబాలో హెూటల్లో ఎక్కడెక్కడ ఉన్నాయి వాళ్ల మీద దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని మహిళా సంఘంగా ఈరోజు అచ్యుతాపురం సిఐ నమ్మి గణేష్కి వినత పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మి, నారాయణమ్మ పాల్గొన్నారు.

## నేడు మునగపాక మండల వైసీపీ సమావేశం

**మునగపాక, జూలై 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బైపాస్ రోడ్ లో ఉన్న రాహుల్ గాంధీ కల్యాణ మండపం నందు మంగళవారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి వైసిపి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు ఆడారి అచ్చం నాయుడు తెలిపారు, ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు, ఈ సమావేశానికి మండలంలో గల సర్పంచులు,ఎంపీటీసీలు, వైసిపి అనుబంధ విభాగ అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని తెలిపారు.

## రోడ్డు నిర్వాసితుల పాదయాత్ర ప్రారంభం




**అచ్యుతాపురం, జూలై 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నుండి అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో ఇల్లు భూములు షాపులు కోల్పోతున్న రోడ్ నిర్వాసితులకు టి డి ఆర్ వాండ్లు వద్దని 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని ఈరోజు హరిపాలెం హైస్కూల్ నుంచి పాదయాత్ర అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగుతుంది ఈ పాదయాత్రకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు ప్రారంభించి మాట్లాడారు అనంతరం స్థానిక మహిళలు నిర్వాసితులు హారతి బొట్టు పెట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కో జడ్పిటిసి నర్సల కుమార్ ,నిర్వాసిత సంఘం కన్వీనర్ ఆర్ రాము కో కన్వీనర్ కె రామ సదాశివరావు మునగ పాక నాయకులు ఎస్ బ్రహ్మాజీ, ఎస్ కన్నునాయుడు, బుద్ధ రంగారావు, బొడ్డెడ రామ్ కుమార్, కొండ్రపు సోమనాయుడు, కె బాబురావు, దేవా, బొడ్డేడ సూర్య కృష్ణ, కదారి అప్పారావు నిర్వాసితులు పాల్గొన్నారు.

# వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందించండి

- ప్రస్తుతం ఉన్న నీటి సామర్థ్యం కంటే మరో 200 క్యూసెక్ లు పెంచాలి
- కాలువల్లో నీరు సజావుగా పారుదలకు తాత్కాలిక సిబ్బందిని నియమించాలి
- శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించాలి
- ఇరిగేషన్ అధికారులకు ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం



**కోటబొమ్మాళి, జూలై 28, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఇరిగేషన్ అధికారుతో అత్యవసరంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంశధార ఎడమ కాలువ పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి సరఫరాను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని సూచించారు. శివారు ప్రాంతాలకు సాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా పలాస, మేఘవరం, టెక్కలి, నందిగాం మండలాల పరిధిలో ఉన్న శివారు ఆయ కట్టుకు నీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవలన్నారు. ప్రస్తుతం గొట్టాబ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా అందిస్తున్న 1600 క్యూసేక్‌ల నీరుకు అదనంగా మరో 200 పెంచాలని సూచించారు. ఎడమ కాలువా ఆయకట్టులో పరివాహక ప్రాంతాల్లో ఉన్న మండలాలకు నినహాయించి ముందుగా దిగువ ఆయ కట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం నారు మళ్లు సిద్దంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నాటులు నాటు వేసేందుకు వీలుగా నీరు అందించాలని చెప్పారు. ఆ దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. మరో వైపు కాలువాలు గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీటిని సజావుగా వేల్లేందుకు పర్యవేక్షించేందుకు తాత్కలిక సిబ్బందిని నియమించుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుంగా సాగునీరు అందించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవల రవీంద్ర,ఈ ఇరిగేషన్ అధికారులు స్వర్ణకుమార్, బి.శేఖర్, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించిన మంత్రి వర్యులు.



## వ్యవసాయానికి 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్

- సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూలై 28, మేజర్‌న్యూస్:** ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి, పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ తల్లి తండ్రుల దినోత్సవం



**పలాస, జూలై 28, మేజర్‌న్యూస్:** జాతీయ తల్లి తండ్రుల దినోత్సవాన్ని సోమవారం పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో ఘనంగా నిర్వహించారు.ప్రీ ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రులుకు విద్యార్థులచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా వేదం ఇంఛార్చ్ శ్రీయుతులు ఎమ్.వి.ఎస్.మూర్తి చేతుల మీదుగా జరుగగా కార్యక్రమంలో సాధనా శిబిరం జిల్లా ఇంఛార్జి జామి శ్రీనివాస్,ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ తాళాసు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి,తాళాసు సూర్యప్రకాశ్,మద్ది కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం చిన్నారులచే సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

# వసప ఇసుక ర్యాంపు వల్ల ప్రభుత్వానికి చెడ్డ వస్తే సహించేది లేదు

**ఇసుక ర్యాంపు వలన ఇబ్బందులు పడుతున్నట్లు**
**జిల్లా అధ్యక్షుడు కలమటకు రైతులు పిర్యాదు**



**కొత్తూరు, జులై 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప ఇసుక ర్యాంపు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ హెచ్చరించారు. ఇసుక ర్యాంపు వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, తమ అంగీకారం లేకుండా పొలాల్లో ఉన్న చెట్లు నరకివేసి రోడ్డు వేశారని కనీసం పొలాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నట్లు వసప రైతులు జిల్లా అధ్యక్షులు కలమటకు పిర్యాదు చేశారు.తాము ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని వసప రైతులు తమ గోడు వెళ్ళదీసుకొన్నారు.రైతుల పిర్యాదు మేరకు తహసీల్దార్ తో ఫోన్ లో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ర్యాంపు నిర్వహించుకోవాలని కలమట అన్నారు. రైతుల భూముల్లో రోడ్డు ఎలా వేస్తారని కలమట ప్రశ్నించారు. వసప గ్రామానికి చెందిన రెండువందల ఎకరాల వేస్తీర్ణంలో ఎలా సాగు చేస్తారని , కనీసం ఎరువుల బస్తా తీసుకొని వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కలమట ఫోన్ లో తహసీల్దార్ తో మాట్లాడుతూ ర్యాంపు కు ఎక్కడ ఏవూరుదని ప్రశ్నించగా బలద దగ్గర త్రవ్వకాలకు అనుమతి ఇచ్చారని చెప్పగా, అక్కడ నుండి తీసుకొని వెళ్లామని చెప్పాలని వసప నుండి వద్దని, ఇందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని కలమట అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ర్యాంపు నిర్వహణ చేపడితే సాహించేది లేదని రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను కలమట హెచ్చరించారు.